# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జనవరి - 2019

సంపుటి-45 సంచిక : 01



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| ఆదర్శ సంపాదకుడు మైనేని | - 05 |
| సావిత్రిబాయిపూలే | - 07 |
| విద్యను విముక్తి చేయండి | - 09 |
| ఆదాయపు పన్ను | - 11 |
| పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ | - 13 |
| పిల్లల తగువులు - పెద్దల తీర్పులు | - 15 |
| ఎన్నికల సంస్కరణలు | - 17 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 19 |
| జెఎసి ధర్నాలు | - 20 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| సదస్సులు - సమావేశాలు | - 26 |
| ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ ఆవిష్కరణలు | - 31 |
| డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలు | - 33 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 36 |
| సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలు | - 38 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail :ikyopadhyaya1975@gmail.com


# ఐక్యఉపాధ్యాయ ప్రస్థానం

ఐక్య ఉపాధ్యాయ 44 సంవత్సరాలు ముగించుకుని 45వ సంవత్సరం లోకి అడుగుపెట్టింది. 1975 జనవరిలో ప్రారంభించిన పత్రిక యుటియఫ్ అధికార వాణిగా వెలువడుతోంది. విద్యావిషయక మాస పత్రికగా, ఉద్యమ పత్రికగా రాసిలోను వాసిలోను అగ్రస్థానంలో నిలిచింది.

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను, సామాజిక అంశాలను ప్రస్తావించడంలో, ఐక్యఉపాధ్యాయది ఒక ప్రత్యేక ఒరవడి. పత్రిక స్థాపించిన నాటినుండి అనేక ఆటుపోట్లను తట్టుకొని తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. అత్యవసర పరిస్థితిలో కూడా వెన్ను వంచలేదు. అవకాశవాద విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టింది. అవినీతిపై రాజీలేని పోరాటం సాగిస్తోంది.

సంఘ ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహ సూత్రాలుగా మలుచుకొని ఉద్యమశక్తిగా పయనిస్తోంది. పాఠకులకు ఉపయుక్తమైన, చైతన్యం కలిగించే శీర్షికలను తెచ్చేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే వుంది. ఈ క్రమంలోనే జాతీయ అంతర్జాతీయ అంశాలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు అనేకం పాఠకుల చెంతకు తీసుకువచ్చింది. అవగాహన కొరకు ప్రశ్నోత్తరాలు, నియమ నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చైతన్యపరిచేందుకు మహిళా శీర్షికలు, విద్యా విషయక వ్యాసాలు నిరంతరం తీసుకొచ్చే ప్రయత్నం కొనసాగుతోంది.

నేటి పాలకులు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, మతోన్మాదశక్తులకు అండగా నిలవటం, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించడం తదితర చర్యలవలన కలిగే దుష్పరిణామాలను పాఠకులముందుకు తీసుకొచ్చి చైతన్యం కలిగించే క్రమంలో పత్రిక సూత్రబద్ధ వైఖరిని ప్రదర్శిస్తోంది.

పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి, పెట్రో ధరల పెంపు, స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలలో జోక్యం, ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడవటం, కార్పొరేట్ శక్తులతో అంటకాగడం వంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు పాలకులు తీసుకున్నప్పుడు వాటిని నిర్మోహమాటంగా పాఠకులముందుకు తీసుకువచ్చే ప్రయత్నం పత్రిక ద్వారా చేయడం జరిగింది.

ఉపాధ్యాయులలో మన పత్రిక పట్ల మంచి ఆదరణవుంది. అయితే మరింత మంది ఉపాధ్యాయుల చెంతకు పత్రికను తీసుకెళ్ళవలసిన బాధ్యత కార్యకర్తలుగా మనందరిమీద వుంది.

ప్రధాన సంపాదకుడిగా 15 సంవత్సరాలు సేవలందించిన మైనేని స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరంవుంది. పత్రికను అత్యున్నత స్థాయిలో నిలబెట్టటా నికి ఆయన చేసిన కృషి మరువలేనిది. కార్యకర్తలందరు పత్రిక నాణ్యత, సర్క్యులేషన్ పెంపుదలకు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి.

జనవరి నుండి జనరల్ క్యాంపెయిన్ జరుగుతోంది. కార్యకర్తలందరు ఇది ముఖ్యమైన కర్తవ్యంగా భావించి పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి కర్తవ్యోన్ముఖులు కావాలి.

# జాతీయం అంతర్జాతీయం

### కేరళలో 620 కి.మీ.ల పొడవున 'వనితా మాథిల్'

కొత్త సంవత్సరం తొలిరోజున కేరళలో 30 లక్షల మంది మహిళలు తమ సమానత్వ హక్కులను కాపాడుకొనేందుకు కదలివచ్చారు. రాష్ట్ర రాజధాని నుంచి ఉత్తర జిల్లా కాసరగఢ్ వరకూ 620 కిలోమీటర్ల పొడవునా మహిళా హారాన్ని నిర్మించారు. 14 జిల్లాలోని జాతీయ రహదారులు వెంబడి ఈ 'వనితా మాథిల్' ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా మహిళలు ఈ మానవహారంలో భాగస్వాములయ్యారు. బలవంతపు సంప్రదాయాల నుంచి రాష్ట్రాన్ని కాపాడతామంటూ మానవహారంలో పాల్గొన్న అందరూ ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించగా, సుమారు అర గంటపాటు సాగింది. కులమతాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అలాగే మహిళలకు సంఘీభావంగా దాని వెనక పురుషుల మానవహారం నిర్మించారు. ఇందులో ప్రముఖ పురుష రచయితలు, కళాకారులు పాల్గొన్నారు. రహదారులన్నీ సందడిగా మారాయి. మహిళలు తమ నినాదాలతో ప్రాంతాలను హోరెత్తించారు. లింగ వివక్ష అంతం కావాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ సినీనటులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఇందులో పాల్గొన్నారు. తిరునంతపురంలో ఈ కార్యక్రమం సందర్భంగా స్వామి అగ్నివేష్ మహిళలకు మద్దతు పలికారు.

లక్షలాది మందితో మహిళాకుడ్యాన్ని నిర్మించడం ఒక చారిత్రాత్మక దినమని అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ పేర్కొన్నారు. మహిళాకుడ్యం సందర్భంగా ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సమావేశంలో బృందాకరత్ ప్రసంగించారు. కొంతమంది రాష్ట్రాన్ని చీకటి శకంలోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నారు.. కానీ ఈ రాష్ట్ర మహిళలు దాన్ని అడ్డుకుని తీరుతారని ఆమె చెప్పారు.

### మళ్లీ డిటెన్షన్! బిల్లు పాస్ చేసిన ఉభయ సభలు!

5, 8 తరగతుల్లో పెట్టే పరీక్షల ద్వారా విద్యార్థులను నిలుపుదల చేసే డిటెన్షన్ విధానాన్ని ఉభయ సభలు చట్టబద్ధం చేశాయి. అయితే అమలు విషయం రాష్ట్రాల ఇష్టాయిష్టాలకు వదిలేసినట్లు తెలిపాయి. 8వ తరగతి వరకు ఏ రకమైన నిలుపుదల ఉండకూడదని నిర్దేశించిన విద్యాహక్కు చట్టానికి ఇది విరుద్ధం. మళ్లీ ప్రాథమిక విద్య వ్యవస్థ పాస్ – ఫెయిల్ సిస్టంలోకి నెట్టేయబడింది.

పాఠశాలలో పిల్లలు పొందిన అనుభవజ్ఞానాన్ని పరీక్షలతో కొలిచి పాసు ఫెయిల్ గా తేల్చే అశాస్త్రీయ పద్ధతి ఇక అమలుకానుంది. ఇది పిల్లలను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది. ఫెయిల్ అయిన విద్యార్థుల ను బడికి దూరం చేయనుంది. తమ పిల్లల ఉత్తీర్ణత కొరకు తల్లిదండ్రులు ట్యూషన్లు గట్రా అంటూ పరిగెత్తేస్థితి ఏర్పడింది. బడిలో నాణ్యమైన విద్యను అందించే పరిస్థితులను ఏర్పరచకుండా (ఢిల్లీ స్కూల్స్ లాగా) పిల్లలనే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దురదృష్ట కరం. చదువు లక్ష్యం నేర్చుకోవడం కాకుండా మూల్యాంకనంగా మార్చేసిన ధోరణి ఇది. సరిపోయినంత టీచర్లు లేకుండా లక్షకు పైగా ఏకోపాధ్యాయ స్కూల్స్ గా ఉన్న నేపథ్యంలో ఈ డిటెన్షన్ ప్రభుత్వ విద్యా వ్యవస్థకు పెద్ద నష్టం తీసుకొస్తుంది. అందులో చదివే పిల్లలు కూడా బడికి దూరం అయ్యే స్థితి ఉంది.



**సిహెచ్.శ్రీహరి**
రాష్ట్ర కార్యదర్శి

ఒక పిల్లవాడు ఫెయిల్ కావడం వ్యక్తిగతమైనదా? సామాజిక బాధ్యత లేదా? సామాజిక బాధ్యత ఉంటే బడి పరిస్థితులు మెరుగు పరచాలి కదా! అలా చేయకుండా పిల్లలను తప్పు పడుతూ ఫెయిల్ చేయడం ఏమిటి? రాజ్యం తన కనీస బాధ్యత నెరవేర్చకుండా కర్కశంగా,అమానవీయంగా పిల్లల్ని బలిపశువుల్ని చేస్తోంది. ఇరవై ఐదు రాష్ట్రాల డిమాండ్ మేరకు ఈ బిల్లు తెచ్చినట్లు కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేవ్‌కర్ ప్రకటించారు. వామపక్షాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి.

### నాణ్యమైన విద్య అందించిన రాష్టాలు సమగ్రాభివృద్ధి ముందు వరుసలోకి...

యునెస్కో సమగ్రాభివృద్ధి లక్ష్యాల అమలులో హిమాచల్ ప్రదేశ్, కేరళ,తమిళనాడు ముందు వరుసలో ఉన్నట్లు నీతి అయోగ్ తెలిపింది. 16 సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో, 13 లక్ష్యాలు ఎలా సాధించ బడ్డాయో నీతి అయోగ్ అధ్యయనం చేసింది. లక్ష్యం వంద పాయింట్లుగా పరిగణిస్తే భారత సగటు స్కోరు 57 గా వచ్చింది. రాష్ట్రాలకు 42 నుండి 69 వరకు పాయింట్లు వచ్చాయి. అందులో కేరళ హిమాచల్ ప్రదేశ్‌లో అధికంగా 69 పాయింట్లతో మొదటి స్థానాల్లో ఉన్నాయి.

పేదరిక నిర్మూలన, ఆకలి నివారణ,ఆరోగ్యకర వాతావరణం, నాణ్యమైన విద్య,స్త్రీ పురుష సమానత్వం, ఆర్థిక ప్రగతి, అసమానతల నిర్మూలన తదితర సమగ్రాభివృద్ధి లక్ష్యాలపై ఈ అధ్యయనం జరిగింది.

కేరళకు ఆరోగ్యం,ఆకలి నిర్మూలన, స్త్రీ పురుష సమానత్వం, నాణ్యమైన విద్య తదితర అంశాల ద్వారా అత్యున్నత ర్యాంకు వచ్చింది. హిమాచల్ ప్రదేశ్ కు రక్షిత మంచి నీరు, మురికి కాల్వల నిర్వహణ, అసమానతల తగ్గింపు, నాణ్యమైన విద్యల ఆధారంగా ఉన్నత ర్యాంకు రాగా, పేదరిక నిర్మూలన, పరిశుభ్రత, శక్తి వనరుల లభ్యతలలో 66 పాయింట్లు సాధించి తమిళనాడు తర్వాతి స్థానంలో ఉంది. అయితే దాదాపుగా అన్ని రాష్ట్రాలు స్త్రీ పురుష సమానత్వం విషయంలో అధమ స్థానంలో ఉన్నాయి. ఒక్క కేరళ రాష్ట్రం ఇందుకు మినహాయింపు.ఆకలి నిర్మూలన సాధనలో కూడా అన్ని రాష్ట్రాలు సాధించాల్సింది సగంపైనే ఉంది.

చదువు పట్ల శ్రద్ధ చూపిన రాష్ట్రాలే అభివృద్ధిలో ముందు ఉండటం గమనించదగ్గ విషయం.

# ఆదర్శ సంపాదకుడు - మైనేని



**కె.కేశవరెడ్డి**

ఐక్యఉపాధ్యాయ పూర్వ ప్రధాన సంపాదకులు

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రసక్తి వచ్చిన వెంటనే స్ఫురించే వ్యక్తి మైనేని వెంకటరత్నంగారు. ఆయన పత్రిక మొట్టమొదటి సంపాదకులు. పత్రికకు 15 సం॥లు ప్రధాన సంపాదకుని బాధ్యతలు నిర్వహించి ఐక్యఉపాధ్యాయ సంఘానికి, పత్రికకు చిరస్మరణీయమైన సేవలందించాడు.

మైనేని పనిచేసిన అన్నిచోట్ల విద్యార్థుల, వారి తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొన్న మంచి ఉపాధ్యాయులు. ఆయన స్నేహశీలి, పండితుడు, కవి, సాహితీవేత్త, అభ్యుదయవాది, నిరంతర అధ్యయన శీలి, ఉద్యమ పత్రిక అయిన ఐక్యఉపాధ్యాయకు సాహిత్య సౌరభాలు సమకూర్చినవాడు. ఆయన తన అధ్యయనం సాహిత్యాభిలాష విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడానికి మాత్రమే పరిమితం చేయక విస్తృతంగా విద్యారంగం యొక్క సమాజం యొక్క అభ్యుదయానికి ఉపయోగపడాలనే ప్రగాఢమైన ఆకాంక్షగలవాడు. మరీ ముఖ్యంగా యుటియఫ్ ఆదర్శమైన సామాజిక స్పృహ పెంచేందుకు జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు.



మైనేని వెంకటరత్నం

మైనేని అసంఖ్యాకంగా కవితలు, కథలు, స్కెచ్‌లు, వ్యంగ్య రచనలు, విమర్శనా వ్యాసాలు రాసాడు. అవి చాలా పత్రికలలో వచ్చాయి. మైనేని రచనలలోని సాహిత్య విలువల్ని ఎత్తిచూపి ఆయనకు గొప్ప రచయితగా చూపడం ఈ వ్యాసం ఉద్దేశం కాదు. ఆయన రచయితల బృందాన్ని తయారు చేయాలని ఆకాంక్షించి, ఆ దిశలో సాధించిన సత్ఫలితాల్ని గురించి చెప్పడం నా ఈ చిన్న వ్యాసం ఉద్దేశం. మైనేని వివిధ క్యాంపెయిన్ల సందర్భంగా పాఠశాలలకు, సభలకు, సమావేశాలకు వెళ్లేవాడు. ఔత్సాహిక రచయితలను గుర్తించేవాడు. వారి రచనల్ని తనకు పంపించవలసిందిగా కోరేవాడు. ఎవరికైనా తొలి రచనలు చిన్నపిల్లల తప్పటడుగుల లాంటివని, నిరంతర ప్రయత్నాలద్వారా పరిశీలనాత్మక అధ్యయనం ద్వారా మెరుగుపరుచుకోవచ్చునని చెప్పి ఈ ఔత్సాహిక రచయితలలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేవాడు. రచనలు అందగానే అందినట్లు ఉత్తరాలు రాసేవాడు. మెరుగులు దిద్ది ప్రచురించేవాడు. పత్రిక వెలువడకముందే ఉత్తరాల ద్వారా తెలియజేసేవాడు. రచయిత తన మొదటి రచనని పత్రికలో అచ్చులో చూచిపొందే ఆనందానుభూతి మాటల కందనిది. ఒకటి రెండు రచనలు ప్రచురించబడిన తరువాత అలాంటి ఔత్సాహిక రచయితలు, రచనకవసరమైన ముడి సరుకుని సేకరించేందుకు, సరియైన వ్యక్తీకరణ కవసరమైన టెక్నిక్‌ని అభివృద్ధి పరచుకొనేందుకు అధ్యయనంచేసి అనతికాలంలోనే మైనేనిని ఆశ్చర్య చతుణ్ణి చేసిన వారు చాలామంది వున్నారని ఆనందంగా చెప్పేవాడు మైనేని. వారికి తరచుగా ఉత్తరాలు రాస్తూ వ్యక్తిగత సంబంధాలు కొనసాగించేవాడు.

మైనేనితో నాకు గల సాహిత్యపరమైన, వ్యక్తిగతమైన సంబంధాన్ని గురించి ప్రస్తావించాలి. ఐక్యఉపాధ్యాయ ప్రారంభించిన కొద్ది నెలలకు ప్రచురణార్థం నేను రెండు వ్యాసాలు (1) విద్యారంగం – సమాజానికతీతంగా వుంటుందా? (2) తెలుగు పాఠ్యాంశాలు ఒక పరిశీలన వ్యాసాలు పంపించాను. ఫలానారోజు గుంటూరు వచ్చి కలవవలసిందిగా కోరుతూ ఉత్తరం రాసాడు మైనేని. వెళ్ళి కలిశాను. ఇద్దరం విజయవాడ వెళ్లాం. 'టీచర్స్ ఆఫ్ ది వరల్డ్' ఇంటర్నేషనల్ మేగజైన్‌లో కొన్ని సంచికలు తెచ్చి యిచ్చారు. చదివి విదేశీ విద్యపై వ్యాసాలు రాయవలసిందిగా కోరాడు. పత్రికలో విదేశీ విద్యా విధానం శీర్షికను ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలపైగా నా అనువాద వ్యాసాలు ప్రచురించాడు. ఈ కాలంలో గోర్కీ సాహిత్యం నన్ను విశేషంగా ఆకర్షించింది. అది చదివి పొందిన అనుభూతిని నాకు మాత్రమే పరిమితం చేసుకోలేకపోయాను. గోర్కీ రచనలలోని నగరం, గోర్కీ కథలు అనువదించాను. వివిధ పత్రికలలో వచ్చాయి. అవి రెండు పుస్తకాలుగా మైనేని చొరవతో 'ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు' ప్రచురించింది. ప్రూఫ్ రీడింగ్‌తో సహా అన్ని బాధ్యతలు మైనేని చేపట్టారు. ఉద్యమపరంగా ఇతర బాధ్యతలు అప్పజెపితే రచనా వ్యాసంగానికి అడ్డురానంతవరకు మాత్రమే చేపట్టమని మైనేని తరచుగా చెబుతుండేవాడు. నేను రచయితగా ఇంకా ఎదగాలని మైనేని ఆకాంక్ష. ప్రజాశక్తి ప్రచురణ సంస్థ ప్రోత్సాహంతో భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర, ఆధునిక భారతదేశం, భారత స్వతంత్ర పోరాటం, స్వతంత్రం తరువాత భారతదేశం, మానవుడు సంపద సమాజంలాంటి పలు ప్రసిద్ధ గ్రంథాలను అనువాదం చేశాను. భారతదేశ విద్యా చరిత్ర – స్వతంత్ర రచన చేశాను. ఇవన్నీ పలుమార్లు పునర్ముద్రణలు పొందాయి. వేలాది పాఠకుల

చేతికందాయి. నా 78 యేళ్ల జీవితంలో నాలుగు దశాబ్దాలుగా సాగిన నా సాహిత్య జీవితానికి ఆలంబనగా నిలిచి, నన్ను రచయితగా పెంచిపోషించిన ఐక్యఉపాధ్యాయకి, ప్రజాశక్తి ప్రచురణ సంస్థకి సర్వదా కృతజ్ఞుణ్ణి.


మైనేని పాల్గొన్న చిట్టచివరి సమావేశం నెల్లూరులో జరిగిన జన విజ్ఞాన వేదిక పత్రిక ప్రారంభ సన్నాహక సమావేశం. దానికి ఇద్దరం కలిసే వెళ్లాం. సాయంత్రం తిరుగు ప్రయాణానికి రైల్వే స్టేషన్‌కి వెళ్లాం. రైలు తెనాలిమీదుగా విజయవాడ వెళు తుంది గనుక నేరుగా పోయే బస్‌లో గుంటూరు పొమ్మన్నాడు. మరుసటి రోజు సాయంత్రానికి "మైనేని ఇకలేరని' పిడుగులాంటి వార్త వచ్చింది. వారం రోజుల వరకు మైనేని ఇకలేరనే వార్తని జీర్ణించుకోలేక పోయాను.

మైనేని గతించిన తరువాత నేను అధ్యయనం రచనా వ్యాసంగం సాగిస్తున్నప్పుడు, ఆయన ప్రక్కన కూర్చుని వెన్నుదట్టి ప్రోత్సహిస్తున్న అనుభూతికి గురవుతుంటాను. ఔత్సాహిక రచయితల కవితలకు కథలకు మెరుగులుదిద్ది మైనేని ఐక్యఉపాధ్యాయ ప్రచురించేవాడని యింతకు ముందు చెప్పాను. అలాంటి రచయితలు తరువాత కాలంలో అధ్యయనం పెంచి రచనా ప్రక్రియల మెలకువలు గ్రహించి మంచి రచనలు చేశారు. వారి రచనలు కవితా సంకల నాలుగా కథా సంకలనాలుగా ముద్రణ పొందాయి. ప్రతిభా వంతులైన రచయితలుగా గుర్తింపు పొందారు. వారు తమను మైనేని రచయితలుగా తీర్చిదిద్దారని అభిమానిస్తారు, గౌరవిస్తారు.

మైనేని రచయితలను తయారుచేసిన వ్యక్తిమాత్రమే కాదు ఆయన ఒక ఇన్స్టిట్యూట్. ☯

## టిఎస్‌యుటియఫ్ తృతీయ రాష్ట్ర మహాసభలు

టిఎస్‌యుటియఫ్ తృతీయ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో 2018 డిసెంబర్ 30,31, జనవరి 1 (2019) తేదీలలో ఘనంగా జరిగాయి. మొదటి రోజు బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ, విద్యావేత్త చుక్కారామయ్య, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ విద్యారంగ పరిస్థితులపై ఉపన్యసించారు. 31వ తేదీ ప్రతినిధుల సభ జరిగింది. ప్రతినిధుల సభకు ఏపియుటియఫ్ తరపున రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర కార్యదర్శి పి.వి.నర సింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వి.కనకదుర్గ హాజరయ్యారు. ప్రతినిధులనుద్దేశించి ఏపియుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తరువాత 4 సం॥ల కాలంలో 19వేలకు సభ్యత్వం నుండి 36వేలకు పెరగడం అభినందనీయమన్నారు. టిఎస్‌యుటియఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయలలో కీలక భూమిక పోషించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఉమ్మడి ఉద్యమ వారసత్వ పోరాట పటిమను కొనసాగించడమే ఉద్యమ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. టిఎస్‌యుటిక్ష్మీఫ్ కొత్తతరం యువకులు అనేకమంది బాధ్యతల లోకి రావడం సంతోషదాయకమని వారంతా యుటియఫ్ స్థాపించిన నాయకులు చేసిన త్యాగాల స్ఫూర్తిగా అంకితభావంతో పనిచేసి సంఘం పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో యుటియఫ్ వాయిస్ వినిపించే విధంగా 2019 మార్చిలో జరిగే ఎన్నికలలో ఖమ్మం నియోజకవర్గం నుండి ఉమ్మడి ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు ఏ.నర్సిరెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.




# 2019 డైరీ సిద్ధం

**2019 యుటియఫ్ డైరీ ఆకర్షణీ మైన డిజైన్, మన్నికైన బైండింగ్, నాణ్య మైన పేపర్, విలువైన సమాచారంతో సిద్ధమైంది. డైరీతో పాటు అధ్యాపక దర్శిని (2018లో వెలువడిన జీఓల పుస్తకం) రంగులవాల్ క్యాలెండర్ ఉచితం. అదనంగా కావలసి వస్తే వాల్ క్యాలెండర్ రూ.20/-లు, స్టిక్కర్ రూ.3.50/-లు.**

**కావలసిన వారు యుటియఫ్ జిల్లా శాఖలు, బాధ్యులకు చెల్లించి మీ కాపీని పొందగలరు.**

**డైరీ సెట్ రూ. 180/-**

# బాలికావిద్య చైతన్యపతాక "సావిత్రిబాయి పూలే"



**సా**మాజిక విప్లవకారిణి, మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా సామాజిక విప్లవకారిణిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదంచుకున్న మహోన్నత మహిళ, రచయిత సంఘసంస్కర్త సావిత్రీబాయిపూలే. మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికి తెలుసు. కాని తనొక మహిళా ఉద్యమ గొంతుక, బాలికా విద్య చైతన్య పతాక అన్న సంగతి కొందరికే తెలుసు. మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న రైతుదంపతులైన ఖండోజి నవ్‌సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు జన్మించిన ఈ మహిళ గురజాడ చెప్పినట్లు ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుందన్న మాటల్ని నిజం చేసింది. చరిత్రనే తిరగరాసింది. బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగుతున్న ఆ కాలంలో సంఘసంస్కరణ ఉద్యమానికి బాటలు వేసింది. ఆనాటి దురాచారాల్లో భాగంగా తొమ్మిదేళ్ళ వయస్సులోనే పన్నెండేళ్ళ మహాత్మ జ్యోతిరావును వివాహమాడింది సావిత్రిబాయి. భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకుని, తన మాదిరి మహిళలందరూ చదువుకుంటే సమాజం వేగవంతమవుతుందని, దురాచారాల్ని, మూఢ నమ్మకాల్ని అసమానతల్ని రూపుమాపవచ్చని భావించి 1848 మే 12న బహుజనుల కోసం **పూనేలోని బుధవార్‌పేట్‌లో మొదటపాఠశాల**ను ప్రారంభించింది. దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా చరిత్రలో స్థానం సంపాదించుకున్నది. ఛాందసవాదులు ఆమెపై దాడులు చేసినా భయపడలేదు. నాలుగేళ్ళలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచిత విద్యను ఆందించింది. అశ్పృశ్యులకోసం మంచినీటి బావిని త్రవ్వించింది. అశ్పృశ్యుల విద్య కోసం **అహిల్యాశ్రమ్** అనే పాఠశాలను ప్రారంభించింది. 1849లో పూలే దంపతులను సంఘబహిష్కరణ చేశారు. వారు భయపడలేదు. రెట్టించిన ఉత్సాహంతో తమ సామాజిక కార్యక్రమాలు ఆపలేదు. 1852లో మహిళా సేవా మండల్‌ను స్థాపించి మానవ హక్కులు సామాజిక సమస్యల గూర్చి చర్చించి, జెండర్ అసమానతలపై మహిళలను చైతన్య పరిచారు. స్త్రీ జాతికి వెలుగు దివ్వెగా నిలచిన సావిత్రీబాయి స్త్రీజాతికే కాక యావత్తు దేశానికే గర్వకారణం అనవచ్చు. కులవ్యతిరేక ఉద్యమాల్లో, స్త్రీ హక్కుల పోరాటంలోనూ సావిత్రీబాయి ఎనలేని పోరాటం చేశారు. సమాజ సేవ ఒక పక్క, ఉపాధ్యాయినిగా మరో పక్క పనిచేస్తూనే తనకలానికి పదను పెట్టి కవిత్వాన్ని రాశారు. 1854లో **కావ్యపూలే** కవితా సంపుటిని తీసుకొచ్చారు. 1860లో వితతంతువులకు శిరోముండనం చేయవద్దని క్షురకులను చైతన్య పరిచి వారితో ఉద్యమం చేయించి విజయం సాధించారు. 1868లో అంటరానితనం వ్యతిరేకంగా పోరాడారు. 1873లో **సత్యశోధక సమాజాన్ని** స్థాపించి ఆ సంస్థ ద్వారా బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలనకోసం, సతీసహగమనం రూపుమాపడం కోసం వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు. 1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒకయువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో వివాహం జరిపించారు. బ్రాహ్మణ విధవరాలి కుమారుడిని దత్తతకు తీసుకొని యశ్వంత్‌గా నామకరణం చేసి వారి ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పెంచారు. సామాజిక విప్లవోద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొని స్త్రీ విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహావ్యక్తి సావిత్రిబాయిపూలే. అధునిక భారతదేశంలోని మొదటితరం కవయిత్రులన్న విషయం చాలా మందికి తెలియదు. శ్రమించి పని చెయ్యండి, శ్రద్ధగా అధ్యయనం చేయండి, మంచి మార్గంలో నడవండి అన్నది సావిత్రీబాయిపూలే నినాదం. 1870, 1896 సంవత్సరాలలో మహారాష్ట్ర ప్రాంతాన్ని కరవు కబళిస్తే సుమారు 2వేల మందికి అన్నదానంచేశారు. వారు నిర్వహించే పాఠశాలల్లో **మధ్యాహ్న భోజనం** పెట్టారు. 1890 నవంబర్ 28న భర్త మరణించడంతో తన భర్త చితికి తనే నిప్పంటించి సంప్రదాయాలకు చెల్లుచీటివేశారు. భర్త మరణానంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే 1891లో **పావన కాశీసుబోధ్ రత్నాకర్** అనే మరో కావ్యాన్ని రాశారు. **జ్యోతిబా భాషణే** అనే నాల్గుసంపుటాలకు సంపాదకత్వం వ్యవహరించారు. **సావిత్రీబాయి భాషణే వాగనీ** అనే గ్రంథం సావిత్రీబాయి ఉపన్యా


**కెంగార మోహన్**
**సంపాదకవర్గ సభ్యులు**
**సాహిత్య ప్రస్థానం**

సాలతో, పాటలతో గ్రంథం విడుదలైంది. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధిరావడంతో తన కుమారుడితో కలసి చికిత్సకు నడుంబిగించారు. ఈ క్రమంలోనే 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో సావిత్రి బాయి మరణించారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రీబాయి స్మృత్యర్థం **తపాల స్టాంపు**ను విడుదల చేసింది. ఇటీవల పూనే విశ్వవిద్యాలయానికి సావిత్రీబాయి విశ్వవిద్యాలయంగా పేరు మార్చారు.

ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని మహిళల్ని సమాయత్త పరిచి, వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారిని సంఘసంస్కరణ ఉద్యమాల్లో పాల్గొనేలా సావిత్రిబాయి కృషి చేశారు. మనుషుల్ని, సమాజాన్ని వ్యవస్థను మార్చడం మామూలు విషయంగా భావించలేము. ఈ నాటికి మహిళలుగా పోరాడుతూనే ఉన్నారు. ఇంకా పోరాడాల్సి ఉందని ప్రస్తుత పరిస్థితుల్ని చూస్తే అర్థమౌతుంది. సావిత్రిబాయి పూలే అందించిన ఉద్యమస్ఫూర్తి, రగిలించిన చైతన్యం ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలి. అసమానతల సమాజం అంతమయ్యే వరకూ పోరాడాలి. మహిళా మార్గదర్శి, జాతి స్థితిగతుల్నే మార్చిన మహోన్నత రచయిత్రి సావిత్రిబాయి కలలు కన్న సమాజం ఆదర్శవంతమైన సమాజం. ఏ మహిళా సమస్యలు ఎదుర్కొన కూడదని, ఏ మహిళ సంఘంలో గౌరవం కోల్పోకూడదని నిరంతరం తపించారు. మూఢాచారాలు, దురాచారాలు సంఘంలో అంతర్భాగమైన కాలంలో ఒక అలలా, ఉప్పెనలా ఎగసి పడి సామాజిక రుగ్మతల అంతమే పంతంగా కలంతో గళంతో పోరాటం చేసిన రచయిత్రి సావిత్రిబాయిపూలే. ఆమె ఆశయాలు ఇంకా మిగిలిపోయాయి. అవి నెరవేర్చేందుకు ప్రతి మహిళ కృషి చేయాలి. ఈ రోజు మన దేశంలో మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే కారణం ఆ మహానుభావురాలే. అంతటి మహోన్నతురాలిని స్త్రీ జాతి చైతన్య పతాక అనడం సముచితం అనిపిస్తుంది.

**విద్యార్థివై కదలిరా...**

ఆత్మగౌరవంతో
కఠినదీక్షతో
జ్ఞాన సంపదలు సేకరించుకో
విద్యలేనిదే జీవితం వృధా
అజ్ఞానులమంతా పశువులమే కదా
సోమరిగా గడపవద్దు
విద్యకొరకు కదులు ముందు
బాధితులూ బహిష్కృతుల కడగండ్లను రూపుమాపు
సువర్ణావకాశమొకటి నీ ముందున్నది తెలుసుకో
కులవ్యవస్థ సంకెళ్ళను తెంచి విద్య నందుకో
బ్రాహ్మణీయ శాసనాలను ధిక్కరించు వెంటనే.

(సావిత్రీబాయి పూలే విద్య ఆవశ్యకత గూర్చి రాసిన కవిత..)

## సావిత్రిబాయి పూలే 187వ జయంతి

-ఆరెకటికె నాగేశ్వరరావు, గోనెగండ్ల, కర్నూలు

వందనాలమ్మా! వందనాలమ్మా! ఓ సావిత్రిబాయి, సావిత్రిబాయి
వందనాలమ్మా! వందనాలమ్మా! ఓ పంతులమ్మా! ఓ పంతులమ్మా!
నువ్వు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరొందినావు
నువ్వు మహారాష్ట్ర రాష్ట్రంలోని, సతారా జిల్లాలో జనియించినావు
1831లో జనియించిన ఓ ధీర వనితా! ఓ ధీర వనితా!
॥వందనాలమ్మా॥

నిన్ను జాతిలో పుట్టిన, జాతిరత్నమా! జాతి రత్నమా!
నువ్వు ఆదర్శ పురుషుడు, జ్యోతిరావు పూలేను, పరిణయమాడి
ఆదర్శ దంపతులుగా, పేరొందితిరమ్మా!
భర్త దగ్గరే, చదువు నేర్చుకొని, పంతులమ్మవే ఐతివి!
పూణే నగరంలోన, మొట్టమొదటి, దళిత బాలికల, పాఠశాలను నెలకొల్పితివి
అగ్రవర్ణాల నుండి ఎన్నెన్నెన్నో అవమానాలు, ఎదురైనా
మడమతిప్పని, ధీశాలిగా, నీవు విద్యాబోధనే చేసినావు
భర్త సహకారంతో, నువు సమాజానికి ఎన్నో సేవలందించినావు
వందనాలమ్మా! వందనాలమ్మా! ఓ సావిత్రిబాయి, సావిత్రిబాయి
స్త్రీలల్లో, చైతన్యాన్నే ఆశించి, మహిళా సంఘాలే స్థాపించినావు
అగ్రవర్ణాల, ఆధిపత్యాన్నే నిరశించినావు
కుల వ్యవస్థ, కుళ్ళును, నిరశించినావు
సంతానమే, వద్దనుకొని, సం సేవకే, జీవితం త్యాగం చేశావు
వందనాలమ్మా, వందనాలమ్మా! ఓ పంతులమ్మా! ఓ పంతులమ్మా!
బ్రాహ్మణ వితంతురాలి, పుత్రుణ్ణి దత్తత తీసుకున్న ఓ త్యాగశీలీ! ఓ త్యాగశీలి!
1897లో పూణే నగరములోన, ప్లేగు వ్యాధి అస్తులకు, సేవలందించి
చివరకు ఆ వ్యాధే నిను కబళించెగదమ్మా!
వందనాలమ్మా! వందనాలమ్మా! ఓ సావిత్రిబాయి, సావిత్రిబాయి
ఓ త్యాగశీలి వందనాలు, ఓ సహనశీలి వందనాలు
ఓ అమరజీవి, వందనాలు – తలచుకుంటాము విజ్ఞాపకాలు


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |

# మార్కెట్ బందిఖానా నుండి విద్యను విముక్తి చేయండి



వి. శ్రీనివాసరావు
ప్రజాశక్తి మాజీ సంపాదకులు

చదువు నేడు అంగట్లో ఖరీదైన సరుకుగా మారింది. డబ్బున్న వాళ్లు సులభంగా ఎన్ని డిగ్రీలైనా సంపాదించుకోవచ్చు. పేదవాళ్లకు వీధి బడే గతి. బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ చదువుకు ఈ గతి పట్టి ఉండదు. అత్యంత అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో కూడా ప్రాథమిక దశలో నైబర్ హుడ్ స్కూల్స్ అందరికీ ఒకే రకమైన అవకాశాన్ని కల్పిస్తుంది. 12వ తరగతి తరువాత అక్కడ ఉన్నత విద్య గగన కుసుమం అవుతుంది. కానీ భారత దేశంలో సున్నా తరగతి నుండే (నర్సరీ లేదా కిండర్ గార్డెన్) డబ్బులు కూడబెట్టుకుంటేనే గానీ కనీస స్థాయి కలిగిన స్కూల్‌లో ప్రవేశార్హత లభించదు. కొత్తగా పెళ్ళి చేసుకున్నవారు సంపాదనలో స్కూల్ అడ్మిషన్‌కు అవసరమైన డబ్బును పొదుపు చేసుకున్న తరువాతే బిడ్డల్ని కనడానికి ప్లాన్ చేసుకుంటున్నారంటే చదువు సామాన్యులకు ఎంత దూరమవుతుందో అర్థమవుతుంది.

దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో ప్రాథమిక విద్య అడ్మిషన్లలో వస్తున్న పోటీని ఉపయోగించుకుని ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తుంటాయి. ఎంత ఫీజు అయినా కట్టడానికి సిద్ధపడ్డ వారికి సైతం అనుకున్న స్కూల్‌లో సీటు లభించడం కష్టమవుతుంది. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్., ఉన్నత స్థాయి రాజకీయ నాయకులు, వ్యాపార ప్రముఖులకు కేంద్రమైన న్యూఢిల్లీలో పరిస్థితి ఇలా ఉంటే మిగతా నగరాల్లో పరిస్థితిని ఊహించవచ్చు. ఆఖరికి జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలకు కూడా ఈ జాఢ్యం విస్తరించింది. చదువులో తమ పిల్లలు ఎక్కడ వెనుకబడిపోతారో అన్న ఆందోళనలో గ్రామీణ దిగువ మధ్య తరగతి వారు సైతం దగ్గరలోని పట్టణాలలో వేల రూపాయల ఫీజులు కట్టి చేర్పిస్తున్నారు. దీనికి రానూపోనూ బస్సు ఖర్చులు అదనం. ఇంత పెట్టుబడి పెట్టి చదివిన చదువులో నాణ్యత ఏమైనా ఉందంటే అదీ కనిపించదు. ఈ తరహా స్కూళ్ళల్లో పిల్లలు అతి త్వరగా మార్కెట్ లేదా కార్పొరేట్ సంస్కృతికి అలవాటు పడిపోతున్నారు. దుర్ఖర్చుల వ్యయం పెరిగిపోతుంది. పిన్న వయసులోనే డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలవుతున్నారు. సామాజిక స్పృహను కోల్పోయి ప్రపంచమంతా తమకోసమే ఉన్నట్లుగా భావిస్తుంటారు. మన రాష్ట్రంలో చదువుల మార్కెట్ గుత్తాధిపత్యం దశకు చేరుకుంది. నారాయణ, శ్రీచైతన్య వంటి సంస్థలు సున్నా తరగతి నుండి ఎం.బి.ఎ., మెడిసిన్ వరకు రాజ్యమేలుతున్నాయి. తరగతి గదిలో మర బొమ్మలుగా పిల్లలను తయారు చేస్తున్నాయి. ఈ సంస్థలలో ఉన్నత ర్యాంకులు సంపాదించిన వారెవరూ ఇంతవరకూ మంచి శాస్త్రవేత్తలో, ఇంజనీర్లో, డాక్టర్లో అయినట్లు దాఖలాల్లేవు. ప్రైవేటీకరణకు పెద్ద పీట వేస్తూ ప్రపంచ ఛాంపియన్‌ని అనిపించుకుంటున్న చంద్రబాబు నాయుడు చదివింది ప్రభుత్వ విద్యాలయాల్లో. ఆయనతో పాటు అనేకమంది ఆయనను అత్యంత ప్రతిభాశీలిగా భావిస్తుంటారు. ఆయన కుమారుడు లోకేష్ బాబు అమెరికా ప్రైవేటు ఉన్నత విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిం చాడు. చంద్రబాబుకు ఉన్న తెలివి ఇతనికి లేదని ఆ పార్టీ వారే బహిరంగంగా చెబుతుంటారు. అయినా మెరిట్‌తో నిమిత్తం లేకుండా వారసత్వంగా లోకేష్‌ను, లోకేష్ తరువాత దేవాన్ష్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి రోడ్ మ్యాప్ తయారు చేసుకున్నారు. గత 25 ఏళ్ళలో విద్యా రంగంలో మనం సాధించిన ప్రగతి ఇదీ.

విద్యారంగం ఈ దుస్థితికి ఎందుకు నెట్టబడింది? సరళీకరణ ఆర్థిక విధానాల తరువాత కాంగ్రెస్, బిజెపిల పాలనలో వ్యవసాయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. పెట్టుబడులు ఎక్కువై గిట్టుబాటు ధర రాక ప్రభుత్వ సహాయమూ లేక బక్కచిక్కిన రైతన్నలు దిక్కులేని చావు చస్తున్నారు. తమకొచ్చిన ఈ కష్టం తమ పిల్లలకు రాకూడదని వారు భావిస్తున్నారు. అందుకే ఎంత కష్టమైనా, నష్టమైనా తిండి తినీ తినక ఇల్లు గడిచీ గడవకున్నా అప్పు చేసైనా, ఆస్తులు అమ్మైనా పిల్లలను చదివిస్తే ఈ కష్టాల నుండి బయట పడవచ్చని వారు ఆశిస్తున్నారు. కనీసం 2010 వరకు ఇందులో కొంతన్నా వాస్తవం ఉండేది. కొంతలో కొంత మందికి ఉద్యోగాలొచ్చినా మిగతా వారికి ఊరట లభించేది. తమకూ రేపు కాకపోతే ఎల్లుండైనా అవకాశమొస్తుందని ఎదురు చూస్తుండేవారు. కానీ 2010 తరువాత క్రమంగా భారతీయ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో పడడంతో ఉద్యోగావకాశాలు మృగ్యమయ్యాయి. జిడిపి పెరుగుదల గురించి పాలకులు ఎంత గొప్పగా మొత్తుకున్నా తరిగిపోతున్న ఉపాధే కనిపిస్తుంది. దీనితో గ్రామీణ ప్రజల ఆశలు ఆవిరయిపోతున్నాయి. ఇటు ఉద్యోగం రాక, అటు వ్యవసాయం చేసుకోలేక మధ్యలో ఎటూ కాకుండా పోతున్నది యువతరం. దారి కనబడక నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నది. ప్రత్యామ్నాయం కోసం చీకట్లో తడుములాడుకుంటున్నది. ఇలాంటి తరానికి దారి చూపే నూతన రాజకీయ ప్రత్యామ్నాయం నేడు కావాలి.

ఈ పరిస్థితి మన రాష్ట్రంలోనే కాదు. దేశవ్యాప్తంగా ఆవహించింది. ముఖ్యంగా మోడీ అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణతోపాటు విద్యా వ్యవస్థ రంగు కూడా మారుతోంది. జాతీయ విద్య స్థానంలో కాషాయ విద్య చోటు చేసుకుంటున్నది. చరిత్రను తిరగరాసి ఛాందసత్వం వైపు, మూఢవిశ్వాసాలవైపు నడిపిస్తున్నారు. ఒకవైపు సాంప్రదాయ విద్య అంటూనే మరోవైపు గేట్లు తెరచి విదేశీ పెట్టుబడులను, విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానిస్తున్నారు. మతోన్మాదాన్ని కార్పొరేట్ సంస్కృతితో జోడిస్తున్నారు. భారతదేశాన్ని ఇదో భూతంలా ఆవరిస్తోంది. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వ వ్యయాన్ని కట్టడి చేస్తున్నారు. 14 ఏళ్ళ వరకు సార్వజనీన నిర్బంధ విద్యను అమలు చేయడానికి అనుగుణంగా ఎనిమిదో తరగతి వరకు నిరాటంకంగా కొనసాగడానికి ఈ చట్టం అవకాశం కల్పించింది. దీని వల్ల చదువును ప్రోత్సహించడమే కాక డ్రాపవుట్స్‌ను కూడా తగ్గించింది. కానీ నేడు బిజెపి ప్రభుత్వం ఈ అవకాశాన్ని తొలగించి ఐదవ తరగతి నుండే డిటెన్షన్ విధానాన్ని పునరుద్ధరించింది. ఇది విద్యా హక్కు చట్ట స్ఫూర్తికి విరుద్ధం. ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఉపాధ్యాయులను సైతం నియమించకుండా ఉన్న వారికే అదనపు భారాలు పెట్టి నడిపిస్తున్నారు. తగినంత సంఖ్య లేదనే పేరుతో ఉన్న స్కూళ్లను మూసివేస్తున్నారు. ప్రభుత్వ విద్య నాణ్యతను దెబ్బతీసి ప్రైవేటు విద్యను ప్రోత్సహించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. ప్రోత్సాహం లేకున్నా ఈ స్థితిలో కూడా తమకున్న అవకాశాలమేరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ముఖ్యంగా అభ్యుదయ ఉపాధ్యాయ సంఘాల ప్రోత్సాహంతో విద్యా ప్రమాణాలను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడి ప్రభుత్వ స్కూళ్ళు ర్యాంకులు సాధించడానికి కారణం ఇదే. అయినా తమ నేరత్వాన్ని దాచి పెట్టుకుని ఉపాధ్యాయులను దోషులుగా చూపించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఈ కుట్రలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సంయుక్తంగా తిప్పి కొట్టాలి.

హక్కులన్నింటినీ కేంద్రీకరించి తమ గుప్పిట్లో పెట్టుకుని బాధ్యతలను, వ్యయాలను రాష్ట్రాలపై రుద్దుతున్నారు. వామపక్ష పాలనలో ఉన్న రాష్ట్రాల్లో మినహా మిగతా ప్రాంతీయ పార్టీలు కూడా ఇదే బాటలో పయనిస్తూ చేతులు దులిపేసుకున్నాయి. ఉన్నత విద్యాలయాలను తమ నియంత్రణలో పెట్టుకోవడానికి మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌లుగా ఊరూ, పేరూ లేని డమ్మీలను తీసుకొచ్చి నియమిస్తున్నారు. ప్రశ్నించే తత్వాన్ని, హేతుబద్ధతను నేర్పించే విశ్వవిద్యాలయాలను దేనికీ పనికి రాని మమ్మీలను తయారు చేసే కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రపంచంలోనే సామాజిక శాస్త్రాల పరిశోధనలో అగ్ర భాగాన ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ దేశద్రోహులుగా ముద్ర వేసి వారి చదువులకు ఆటంకం కల్పించి అకడమిక్ కెరీర్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నది. ఆఖరికి యూనివర్సిటీనే అంతం చేయాలన్న దుష్టపథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నాయి. అనేక మంది ప్రముఖ ఇంజనీర్లను సృష్టించిన ఐఐటిలను గుప్పిట్లో పెట్టుకుని మేధావిత్వాన్ని కాలరాస్తున్నారు. మరోవైపు రిలయన్స్ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అన్ని వనరులు కల్పిస్తున్నారు. అసలు ప్రారంభమే కాని రిలయన్స్ ఫౌండేషన్ విద్యాసంస్థను అత్యంత ఉన్నత ప్రమాణాలు గల సంస్థగా ప్రకటించేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలకు నిధులివ్వకుండా స్వయం పోషణ పేరుతో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి ని దెబ్బ తీసి నేరుగా కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా నడిపే ప్రయత్నం చేస్తున్నారు. గట్టి ప్రతిఘటన రావడం వల్ల తాత్కాలికంగా పార్లమెంటులో ఈ బిల్లును పెట్టకుండా వాయిదా వేసుకున్నారు. ఇంజనీరింగ్, మెడికల్ విద్యను కూడా ఇలాగే అణగదొక్కి తమ నియంత్రణలో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సామాజిక భద్రతను దెబ్బతీసే నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నాయి. ఉపాధ్యాయుల హక్కుగా ఉండే పాత పెన్షన్ స్కీమును రద్దు చేయడం దుర్మార్గం. దీనిపై ఇప్పటికే చాలా ఆందోళనలు నడుస్తున్నాయి. ఉపాధ్యాయుల సామాజిక భద్రతను ఎత్తివేయడమంటే విద్యా ప్రమాణాలకు కోత పెట్టడమే. ఉపాధ్యాయులకు ఉన్న సామాజిక బాధ్యతను గుర్తించ నిరాకరించడమే. విద్యా హక్కు కోసం సాగే ఆందోళనలో నూతన పెన్షన్‌కు వ్యతిరేకంగా సాగే ఉద్యమాలు కూడా ఒక భాగం. ఈ ఉద్యమానికి సకల జనులూ సహకరించాలి.

ప్రైవేటీకరణ వల్ల సామాజిక న్యాయం దెబ్బ తింటోంది. దళిత, ఆదివాసీ, బలహీన వర్గాలు, మహిళలు తమ హక్కుల్ని కోల్పోతున్నారు. చదువులో వెనుకబడుతున్నారు. స్కాలర్‌షిప్పులు సకాలంలో అందక పరీక్షలకు ముందు టెన్షన్‌కు గురవుతున్నారు. విద్య ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ, విద్యార్థి, మేధావుల సంఘాలు ఉద్యమిస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఐక్య వేదికగా ఏర్పడి (జాయింట్ ఫోరం ఫర్ మూవ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్) పెద్ద యెత్తున ఆందోళన సాగిస్తున్నాయి. ఫిబ్రవరి 19వ తేదీన ఢిల్లీలో పెద్ద ర్యాలీ నిర్వహించబోతున్నారు. దీన్ని జయప్రదం చేయడం ద్వారా రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.

# ఉద్యోగుల ఆదాయపు పన్ను - 2018-19

ఆదాయపు పన్ను చట్టం-1961 సెక్షన్ 192 ప్రకారం ప్రతి ఉద్యోగి తన వేతన ఆదాయం, ఇతర ఆదాయాలు కలిపి మొత్తం ఆదాయంపై ప్రతి సంవత్సరం నిబంధనలమేరకు పన్ను చెల్లించాలి. 2018-19 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి (01.04.2018 నుండి 31.03.2019 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవలసిన ఆదాయపుపన్ను లెక్కింపునకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన సర్క్యులర్ నం.1/ 2019లోని ముఖ్యాంశాలను పరిశీలిద్దాం.

I. **వేతనాదాయంగా పరిగణించే అంశాలు:**

1. మూలవేతనము, డి.ఎ., హెచ్.ఆర్.ఎ., సి.సి.ఎ, ప్రోత్సాహిక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్. 2 వేతనబకాయిలు, వేతన అడ్వాన్స్, 3. పెన్షన్, 4.సరెండర్ లీవు, 5.బోనస్, 6.నూతన పెన్షన్ పథకంలో ప్రభుత్వ వాటా. 7. 15 వేలు మించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్



**TSLN మల్లేశ్వర రావు**
**ఐక్యఉపాధ్యాయ**
**ప్రధానసంపాదకులు**

II. **వేతనాదాయంగా పరిగణించబడని అంశములు:**

1. గ్రాట్యూటీ, 2.కమ్యూటెడ్ పెన్షన్, 3.యల్.టి.సి., 4.పి.యఫ్ నుండి చెల్లింపులు, 5.టూర్/ ట్రాన్స్‌ఫర్ టి.ఎ., డి.ఎ., 6. రిటైరైన తదుపరి సంపాదిత, అర్ధజీతపు సెలవు నగదు, 7 కన్వేయన్స్ అలవెన్సు, 8. 15 వేలలోపు మెడికల్ రీయింబర్స్‌మెంట్, 9. ఎడ్యుకేషన్ అలవెన్స్.

III. **మినహాయింపు/ తగ్గింపు లభించే అంశాలు:**

**1.హెచ్.ఆర్.ఎ.:** సెక్షన్ 10 (13ఎ):1. వాస్తవంగా పొందిన హెచ్.ఆర్.ఎ.(బి) వేతనంలో 10 శాతం కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె అనగా చెల్లించిన అద్దె - (మూలవేతనం + డిఎ) × 10% (సి) వేతనంలో 40 శాతం (మెట్రో నగరాలైతే 50%) ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**గమనిక:** 1. స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్ఆర్ఎ మినహాయింపు వర్తించదు. 2. వాస్తవంగా చెల్లించిన ఇంటి అద్దె సంవత్సరానికి లక్ష రూపాయలకు మించితే రశీదులో ఇంటి యజమాని పాన్ నెంబరు తప్పనిసరిగా పేర్కొనాలి. పాన్ నెంబర్ లేనిచో యజమాని ఇంటిచిరునామా పూర్తిగా వ్రాయాలి.

**స్టాండర్డ్ డిడక్షన్** 16(ia)**:** రూ.40,000/-లు స్టాండర్డ్ డిడెక్షన్ ఈ సం॥ నుండి పునరుద్ధరించబడింది.

**2. వృత్తి పన్ను:** (సెక్షన్ 16(iii)) : ఉద్యోగి ఆ సంవత్సరంలో పన్నుగా చెల్లించిన మొత్తం ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**3. ఎ) గృహ నిర్మాణ అప్పు: (సెక్షన్ 24బి):** గృహ నిర్మాణమునకు అప్పు తీసుకొని స్వంతంగా నివాసమున్నచో మరమ్మత్తుల కొరకు చెల్లించిన వడ్డీ రూ.30,000/-లు వరకు మినహాయింపు కలదు. 01.04.1999కి ముందు లోను తీసుకొనివుంటే వడ్డీ రూ.30,000/-ల వరకు 01.04.1999 తర్వాతలోను తీసుకొని, లోను తీసుకున్న మూడు సంవత్సరముల లోపు గృహ నిర్మాణం/ కొనుగోలు చేసి వుంటే 2,00,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చును.

**బి) సెక్షన్ 80ఇఇ:** క్రింది షరతులతో 24'బి'కి అదనంగా మరొక రూ. 50,000/-లు. ఇంటి నిర్మాణ అప్పుపై వడ్డీని రాయితీగా పొందవచ్చు. (1) ఇంటి నిర్మాణం అప్పు 2016-17లో మంజూరు చేసి వుండాలి. (2) అప్పు 35 లక్షలలోపు ఉండాలి. (3) ఇంటి విలువ 50 లక్షలలోపు ఉండాలి. (4) ఉద్యోగి పేరుతో మరో గృహం ఉండ రాదు.

**4. సెక్షన్ 80 సి క్రింద తగ్గింపులు:** 1. ఎల్ఐసి, జిఐఎస్,పిఎఫ్, ఎస్ఎస్‌పి, యూలిప్స్, అనుమతించిన మ్యాచువల్ ఫండ్ యూనిట్స్ పెన్షన్ ఫండ్, పిపియఫ్, పిఎల్ఐ కు చెల్లించిన ప్రీమియం/చందా. 2. గృహ నిర్మాణమునకు తీసుకున్న అప్పు తీర్చుటకు చెల్లించిన అసలు. 3. ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు, 4.పోస్టాఫీసు లేదా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సంవత్సరాల ఫిక్సడ్ చేసిన టర్మ్‌డిపాజిట్లు, 5. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం 2004. 6. సుకన్య సంవృద్ధి అక్కౌంట్.

**5. సెక్షన్ 80 సిసిసి:** ఎల్ఐసి / కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన్.

**6. సెక్షన్ 80 సిసిడి (1) :** నూతన పెన్షన్ స్కీమ్‌కి (కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్) వేతనంలో చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్.

**గమనిక:** పైన తెలిపిన 4,5,6లకు చెందిన 80 సి, 80 సిసిసి, 80 సిసిడి(1) సెక్షన్‌ల క్రింద కలిపి మొత్తం 1.5 లక్ష గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

**80 సిసిడి (1బి) :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి చెల్లించిన మొత్తం గరిష్టంగా మరొక రూ.50,000/-లను అదనంగా మినహాయింపు పొందవచ్చు. ఇది సేవింగ్స్ మాత్రం రూ.1,50,000/-లకు అదనం. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు చెల్లించిన మొత్తం 80 సిసిడి(1) & (1బి) లలో విభజించి చూపుకోవచ్చు.

**7. సెక్షన్ 80 సిసిజి:** వార్షిక ఆదాయం 12 లక్షలలోపు ఉన్న వారు రాజీవ్ గాంధీ ఈక్విటీ స్కీమ్ క్రింద గరిష్టంగా రూ.50,000/ - వరకు పొదుపు చేసి గరిష్టంగా రూ.25,000/- వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు.

**8. విరాళములు: (సెక్షన్ 80జి):** ముఖ్యమంత్రి/ ప్రధానమంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100% కు, అనుమతించిన మత/ స్వచ్ఛంద సంస్థలకు / రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలలో 50 శాతం వరకు ఆదాయం నుండి మినహాయింపు లభిస్తుంది.

**9. వైద్యఖర్చులు: (సెక్షన్ 80 డిడిబి) :** ఉద్యోగి స్వంత/ఆధారితుల తీవ్ర రోగాల చికిత్సకై చేసిన వాస్తవ ఖర్చులో రూ. 40,000/-ల వరకు (60 సం॥ దాటిన వారికి 1,00,000/-లు మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10(ఐ) పారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పి.జి., డిగ్రీ కలిగిన న్యూరాలజిస్టు, ఆంకాలజిస్టు, హెమటోల జిస్ట్, యూరాలజిస్టు, ఇమ్యూనోలో జిస్టు, నెఫ్రాలజిస్టు లేదా స్పెషలిస్టు డాక్టర్ ధృవపత్రము జతచేయాలి.

**గమనిక:** పైన తెలిపిన 8వ అంశములలో 80 జి సెక్షన్‌లో 50% మినహాయింపు వర్తించే విరాళముల మినహాయింపు, 9వ అంశములో (సెక్షన్ 8డిడిబి) మినహాయింపులు డిడిఓలు చేయరాదని ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ సర్కులర్ ఇవ్వటం జరిగింది. జులై నెలలో ఐటి డిపార్ట్‌మెంట్‌కు దాఖలు చేసే రిటర్న్‌లో పై అంశములను చూపి మినహాయింపు కోరితే దాని తాలూకు చెల్లించి పన్ను రీఫండ్ చేయబడుతుంది.

**10. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం :** (సెక్షన్ 80డి)

- ఉద్యోగి భార్య / భర్త పిల్లలకై చెల్లించిన ప్రీమియం రూ. 25,000/-వరకు. వీరిలో కనీసం ఒకరు సీనియర్ సిటిజన్ అయితే రూ. 50,000/-ల వరకు పన్ను మినహాయింపు కలదు.
- తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం రూ. 25,000/-ల వరకు వీరిలో కనీసం ఒకరు సీనియర్ సిటిజన్ అయితే రూ. 50,000/-వరకు పన్ను మినహాయింపు కలదు.

**11. వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు:** (సెక్షన్ 80 యు) వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40 % వైకల్యం గల వారికి రూ. 75వేలు, 80% కన్న ఎక్కువ వైకల్యము కలవారికి రూ. 1,25,000/-లు వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**12. వికలాంగులైన ఆధారితుల ఖర్చు:** (సెక్షన్ 80 డిడి): మానసిక/ శారీరక/ వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ పోషణకై చేసిన ఖర్చులను రూ. 75,000/- ల వరకు మినహాయింపు లభిస్తుంది. తీవ్ర వైకల్యమైతే, 1,25,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**13. విద్యారుణం:** (సెక్షన్-80ఇ) ఉద్యోగి, భార్య/భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 7 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటి వరకు మినహాయింపు వర్తిస్తుంది.

IV. **పన్ను రేట్లు:** పైన తెలిపిన III అంశములోని 1 నుండి 13 అంశము వరకు మినహాయింపులన్నిటిని మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించిన దగిన ఆదాయం) నకు కింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| వ సం | పన్ను విధించదగిన ఆదాయం | పన్ను (60 సం॥ల లోపు స్త్రీ పురుషులందరికీ |
|---|---|---|
| 1. | 2.5 లక్షల వరకు | లేదు |
| 2. | 2.5లక్షల నుండి 5లక్షల వరకు | 2.5 లక్షలు దాటిన ఆదాయం పైన 5% |
| 3. | 5లక్షల నుండి 10లక్షల వరకు | 12,500 + 5 లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 4. | 10 లక్షల పైన | 1,12,500+10 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**పన్ను రిబేటు:** పన్ను విధించదగిన ఆదాయం 3.5 లక్షలలోపు ఉన్నట్ల యితే పై పట్టిక ప్రకారం లెక్కించిన పన్నులో గరిష్టంగా 2.5 వేల వరకు రిబేటు ఇస్తారు (సెక్షన్ 87ఎ)

**హెల్త్ & విద్యాసెస్సు:** రిబేటు పోను మిగిలిన పన్ను పై 4% హెల్త్ & విద్యాసెస్సు విధించబడుతుంది.

**గమనిక:** 60 సం॥ వయస్సు దాటిన వారికి 3 లక్షల వరకు 80 సం॥ వయస్సు దాటిన వారికి 5 లక్షల వరకు పన్నులేదు.

V. **పన్ను చెల్లించవలసిన విధానం:** డ్రాయింగ్ అధికారుల రాబోవు సం॥ కాలానికి ముందుగానే చెల్లించవలసిన పన్నును అంచనా వేసి, ప్రతినెలా జీతపు బిల్లులో మినహాయించాలి. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఆ క్వార్టర్‌కు చెల్లించిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో ఫారం 24Q సమర్పించాలి. మార్చి, ఏప్రిల్, మే మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జులై 31లోపు జూన్, జూలై, ఆగష్టు మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును అక్టోబరు 31లోపు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ నెలల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జనవరి 31లోపు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసముల జీతపు బిల్లులో మినహాయించిన పన్నును మే 15 లోపు 24Q ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇది పూర్తిగా డ్రాయింగ్ అధికారుల భాధ్యత. ఫారాలు పంపటానికి టిన్ ఫెసిలిటీ సెంటర్లను ఉపయోగించు కోవచ్చు.

5 లక్షల పైన ఆదాయం కలవారు జూలై 31లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్నుశాఖకు రిటర్ను సమర్పించాలి. 5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు కూడా రిఫండ్ రావాల్సిన పన్ను ఉన్నచో ఈ ఫారం సమర్పిస్తే అదనంగా చెల్లించిన పన్నురిఫండ్ చేస్తారు.

**ఫారం 10 ఇ :** గత సంవత్సరాలకు సంబంధించిన అరియర్స్ (డిఏ, పిఆర్‌సి వగైరా) ఈ సం॥ డ్రా చేసి ఉన్నచో ఆ సం॥కు సంబంధించిన మొత్తమును ఆయా సంవత్సరాలలో చూపిస్తూ ఫారం 10ఇ సమర్పించి పన్ను మినహాయింపు పొందవచ్చు.

## COMPUTATION OF INCOME TAX FOR THE FINANCIAL YEAR 2018-2019 (MODEL SHEET)

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Name of the Employee | : .............................. | | |
| 2. | Designation | : .............................. | | |
| 3. | Name of the Office Address | : .............................. | | |
| 4. | Salary Income | : | | |
| a) | Pay | : | Rs. | 5,25,000 |
| b) | DA | : | Rs. | 45,250 |
| c) | HRA | : | Rs. | 63,000 |
| d) | CCA | : | Rs. | - |
| e) | Spl.Pay/PP | : | Rs. | - |
| f) | Other allowances | : | Rs. | 480 |
| | Gross Total Income: | | Rs. | 6,33,730 |
| 5. | H.R.A. Exemption. (Least of the following) | | | |
| i) | HRA actually received | : 63,000 | Rs. | |
| ii) | Rent paid in excess of 10% of Salary | : 68,350 | Rs. | |
| iii) | 40% of Salary | : 2,28,100 | Rs. | |
| | Least of the Above 3: | | Rs. | 63,000 |
| 6. | Total Income(4-5) | : | Rs. | 5,70,730 |
| 7. | Deductions | : | | |
| a) | Standard Deduction | | Rs. | 40,000 |
| b) | P Tax (u/s 16) | : | Rs. | 2,400 |
| c) | Intrest Paid on Housing Loan (u/s 24-b) | : | Rs. | - |
| d) | Medical Reiumbersment if any | : | Rs. | - |
| | Total (A to d) | : | Rs. | 42,400 |
| 8. | Net Income (6-7) | : | Rs. | 5,28,330 |
| 9. | Deductions Under Chapter VI-A (Section 80C.80-CCC, 80CCD(i) Maximum 1.5 Lakhs) | | | |
| a) | GPF | : | Rs. | Nil |
| b) | A.P.G.L.I. | : | Rs. | 13,800 |
| c) | GIS | : | Rs. | 720 |
| d) | Housing Loan Prl. amount | : | Rs.. | - |
| e) | Tuition Fees | : | Rs. | 45,000 |
| f) | NSC | : | Rs. | - |
| g) | LIC | : | Rs. | 35,700 |
| h) | CPS 80CCD(1) | : | Rs. | 54,700 |
| | Total (80C,80CCC, 80CCD(i) | : 1,50,000 | Rs. | 1,50,000 |
| 10. | Total Income (8-9) | : | Rs. | 3,78,330 |
| | Deductions Under Chapter VI-A | | | |
| 1) | Medical Insurance(80-D): | | Rs. | - |
| 2) | Handicapped Dependent (80 DD): | | Rs. | - |
| 3) | Medical Treatment (80 DDB): | | Rs. | - |
| 4) | Int. Paid on Edn. Loan (80E): | | Rs. | 24,000 |
| 5) | Donations C.M. Relief Fund (80G): | | Rs. | 3,028 |
| 11. | CPS 80CCD(1B) | : | Rs. | 2,245 |
| 12. | Aggregate of deductible above(10 to 11): | | Rs. | 29,273 |
| 13. | Net Taxable Income(10-12): | | Rs. | 3,49,057 |
| | Rounded to | : | Rs. | 3,49,060 |
| 14. | Tax Payable on total Income : | | Rs. | 4,953 |
| 15. | Rebate(Sec. 87A) | : | Rs. | 2500 |
| 16. | Net Tax | : | Rs. | 2453 |
| 17. | Add. Surcharge | : | Rs. | - |
| 18. | Education Cess(4%) | : | Rs. | 98 |
| 19. | Tax Payable (14+15+16): | | Rs. | 2551 |
| 20. | Less: Already paid Tax: | | Rs. | - |
| 21. | Tax Payable/Refundable: | | Rs. | 2551 |

*Sign of the Employer* *Sing of the Employee*

# పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ సులభతరం

రిటైర్డ్ ఉద్యోగులు పింఛను పొందేందుకు ఖజానా కార్యాలయాల్లో జీవిత ధృవీకరణ పత్రా(లైఫ్ సర్టిఫికెట్)లను సమర్పించే ప్రక్రియ ఈ సంవత్సరం నుండి సులభతరం చేశారు. ఇంటి నుండి, మీ సేవా కేంద్రల నుండి, ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా ధృవీకరణ పత్రాలు సమర్పించే అవకాశం కల్పించారు. ఇందుకు గాను "జీవన్‌ప్రమాణ్" పోర్టల్ ప్రవేశ పెట్టారు.

జీవన ప్రమాణ్‌ను ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పింఛను దారులకు ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పింఛనుదారులకు 2019 జనవరి నుండి అమలు చేస్తున్నారు. మామూలుగా అయితే ట్రెజరీ కార్యాలయానికి వెళ్ళి ధృవీకరణ పత్రం అందించి, వేలిముద్రలు వేయాలి. పింఛను దారులు గంటల తరబడి ఖజానా కార్యాలయాలవద్ద వేచి వుండాల్సి వచ్చేది. ఎక్కడెక్కడో పిల్లలవద్ద నివాసముంటున్న వృద్ధులు ప్రతి సంవత్సరం ఖజానా కార్యాలయానికి వచ్చి లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి చాలా ఇబ్బంది పడేవారు.

**జీవన్ ప్రమాణ్‌ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే విధానం.**

2019 జనవరి 1 నుండి ఏప్రిల్ 30లోపు జీవన్‌ప్రమాణ్ పోర్టల్ ద్వారా ఎక్కడినుండి అయినా ఆన్‌లైన్‌లో పంపవచ్చు. మీసేవా కేంద్రాలు, నెట్ సెంటర్లలో అయితే రుసుము చెల్లించాల్సి వుంటుంది. వ్యక్తిగతంగా కూడా ఈ పోర్టల్‌ని డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకోవచ్చు. సబ్‌ట్రెజరీ, జిల్లా ట్రెజరీలో ఈ సౌకర్యం ఉపయోగించుకోవచ్చు.

జీవన్‌ప్రమాణ్ పోర్టల్‌లోకి ప్రవేశించి, ఆధార్ నెంబర్, సెల్ ఫోన్ నెంబర్ నమోదు చేస్తే ఫోన్‌కు పాస్‌వర్డ్ వస్తుంది. పాస్‌వర్డ్ నమోదు చేయగానే దరఖాస్తు కనపడుతుంది. దానిలోని వివరాలు పూర్తిచేసి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర వేస్తే సరిపోతుంది.

వేలిముద్రలు పడనివారు ఐరిస్ ద్వారా కూడా లెఫ్ సర్టిఫికెట్ పంపుకోవచ్చు. ఐరిస్ కూడా అందుబాటులో లేకపోతే నేరుగా ఖజానాధికారి వద్దకు వెళ్ళి లైఫ్ సర్టిఫికెట్ అందజేయవచ్చు లేదా పింఛను పొందుతున్న సబ్‌ట్రెజరీ కార్యాలయ పరిధిలోని గెజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన లైఫ్ సర్టిఫికెట్ ఖజానా కార్యాలయంలో ఇవ్వవచ్చు. పింఛనుదారులు అనారోగ్యంతో కదలలేని పరిస్థితులలో ఉంటే ఖజానా అధికారి నేరుగా పింఛను దారుని ఇంటికి వెళ్ళి పరిశీలించి ధృవీకరించుకోవాలి. విదేశాల్లో ఉండేవారు సంబంధిత పత్రాలను అక్కడ అటార్నీ / భారత అధికారిక ప్రతినిధుల ధృవీకరణతో పంపుకోవచ్చు. వారు స్వదేశానికి వచ్చినప్పుడు సంబంధిత ఖజానాధికారి వద్ద హాజరు కావలసి వుంటుంది.

పింఛనుదారులు క్రింది వివరాలు ఉంటేనే జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో లైఫ్ సర్టిఫికెట్ వస్తుంది.

1) పిపిఓ నంబరు (2) బ్యాంక్ అక్కౌంట్ నంబరు (3) ఆధార్ నంబరు (4) సెల్‌ఫోన్.

ఫించనుదారులు రెండు పెన్షన్లు పొందుచున్నచో రెండింటికి విడివిడిగా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి.

# చెన్నుపాటి ఆశయబాటలో నడవాలి




అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలనే పునాదిగా యుటియఫ్ ఆవిర్భవించిందనీ, వారి బాటలో కార్యకర్తలు నడవాలని యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. డిసెంబర్ 16వ తేదీన అన్నవరం దేవస్థానం ఎయిడెడ్ హైస్కూల్ నందు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన చెన్నుపాటి లక్ష్మయ్య స్మారక ప్రజా చైతన్య సదస్సు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సామాజిక చైతన్యాన్ని కలిగిఉండి, నాణ్యమైన విద్యను అందివ్వాలని కోరారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో సైనికుల్లా పనిచేయాలన్నారు.

ఎస్‌టిఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో మహిళా కార్యకర్తలు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్యకు నిజమైన వారసులు యుటియఫ్ అని అన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పర్వత రాజబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ శంఖవరం మండల శాఖకు అభినందనలు తెలియ జేశారు. రోటరీ క్లబ్ బాధ్యులు రవి, ఉమాదేవి, ఎంఇఓ ఎస్.వి. రమణ తదితరులు మాట్లాడారు. తొలుత పతాకావిష్కరణలలో భాగంగా ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.సత్యప్రసాద్ యుటియఫ్ పతాకాన్ని ఆర్.త్రిమూర్తులు ఆవిష్కరించారు. చెన్నుపాటి చిత్రపటానికి సీనియర్లు కె.సత్యప్రసాద్, ఆర్.త్రిమూర్తులు పుష్ప మాలతో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బొమ్మిడి సత్తిబాబు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, చక్రవర్తి, ఎం.వి.గౌరి, యు.వి.సత్యనారాయణ, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, వి.సోనీ, ఇ.శ్రీమణి, బి.ఆంజనే యులు, కె.వి.వి.నగేష్, పి.వి.నాగేశ్వరరావు, ఎస్.సంజీవనీ, కె.కృష్ణ ఎస్.జ్యోతిబసు, టి.జె.వాషింగ్టన్, శంఖవరం మండలశాఖ వివి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి ఆహ్వానం పలుకగా శంఖవరం మండలశాఖ ప్రధానకార్యదర్శి డి.నానిబాబు వందన సమర్పణ చేశారు.

**మామిడికుదురు :** మామిడికుదురు విద్యావనరుల కేంద్రంలో చెన్నుపాటి వర్ధంతి సభ ఎ.కొండయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా చెన్నుపాటి చిత్రపటానికి పి.సోమశంకరరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎ.కొండయ్య, ఆర్.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసు తదితరులు అమరవీరుల గేయాన్ని ఆలపించారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి త్యాగాలను పి.సోమశంకర రావు గుర్తుచేశారు.

కె.సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యమ నిర్మాణంలో చెన్నుపాటి ఆంక్షలు లెక్కచేయక రాష్ట్రస్థాయి ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని, ఆయన ఆశయాల బాటలో ఉద్యమాన్ని నడపటమే నిజమైన నివాళి అని చెన్నుపాటి త్యాగాలను కొనియాడారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసరావు చెన్నుపాటి త్యాగాలను గుర్తుచేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ అమరుల త్యాగాలు మనం అనుభవిస్తున్నామని, భవిష్యత్తు తరాలు కూడా చెన్నుపాటి త్యాగాలు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాల బాటలోనే వెంకటస్వామి యుటియఫ్ ఉద్యమాన్ని నిర్మించారని, అమరులు సాధించిపెట్టిన సదుపాయాలు నిలబెట్టుకోవటానికి ఉద్యమ స్ఫూర్తితో మెలగాలని అన్నారు.

ఈ సమావేశంలో సిహెచ్.కేశవరావు, అలినఫీ, సంజీవ్ కుమార్ లతోపాటు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కె.శ్రీనివాసు వందన సమర్పణ చేశారు.

**కాజులూరు :** తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ డిసెంబర్ 18న సత్తిబాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా చెన్నుపాటి చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు పూలమాలవేసి నివాళు లర్పించారు.

ప్రభాకరవర్మ మాట్లాడుతూ సంఘం పెట్టుకునే హక్కు సాధించిన వారు లక్ష్మయ్య అని, ఆయన జీవితం ఉపాధ్యాయ సేవకే అంకితం చేసినారని తెలిపారు.

ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవితానికి గౌరవం, ఉద్యోగ భద్రత, అనేక హక్కులు సాధించిపెట్టిన వారు చెన్నుపాటి అని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, డిఏ మెర్జిడ్ స్కేల్స్ సాధించి పెట్టారని తెలిపారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ ఆయన సాధించిన హక్కులు నిలబెట్టుకోవటమే మనం ఆయనకిచ్చే ఘన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు, నరేష్, ఎం.వి.రమణ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పిల్లల తగువులు పెద్దల తీర్పులు

**పిల్లలు తగువుల వల్ల ఏమైనా నేర్చుకొంటారా? ఆటలవల్ల నేర్చుకొన్నట్లే తగువుల వల్ల కూడా పిల్లలు చాలా నేర్చుకొంటారు. అందుకనే తగువులను తగువులాటలు, కొట్లాటలు అని ఆటలతో పోల్చారు.**

పదిమంది పిల్లలు ఒకచోట చేరితే చాలు నిరంతరం వాదులాడుకొంటూనో, తగువులాడుకొంటూనే ఉంటారు. కొన్నిసార్లు కొట్లాటలూ ఉంటాయి. పెద్దల మాదిరే పిల్లల మధ్య రాయబారాలు, రాజీలు ఉంటాయి. కొన్ని నిబంధనలు, ఒప్పందాలు ఉంటాయి. పిల్లల్లో కొందరు మధ్యవర్తులుగా మారిపోతారు. అంతర్గతంగా పిల్లల సమాజానికి కొన్ని ప్రత్యేక చట్టాలు ఉంటాయి. నియమాలు ఉంటాయి. ఇందులో మొదటి నియమం తమ తగువులు పెద్దల వరకు పోగూడదు. తమలో తావే పరిష్కారం చేసుకోవాలి. నియమం దాటిన వారిని పిల్లలు తమ సమాజం నుండి వెలివేస్తారు.



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

పిల్లలు హాయిగా ఆడుకోకుండా ఎందుకు తగువులాడుకొంటారు? కొట్లాడుకొంటారు? అని పెద్దలు పిల్లలపై విసుక్కుంటారు. కోప్పడతారు. కానీ వీటి ద్వారానే భవిష్యత్తుకు కావాలసిన అనేక సంగతులు బాల్యంలో నేర్చుకొంటారు. భావిజీవిత సమరానికి కావాల్సిన ఆయుధాలను, యుద్ధనీతులను సమకూర్చుకొంటారు.

తర్కించడం, వాదించడం, న్యాయాన్యాయాలు నిగ్గుతేల్చడం, న్యాయం ఉన్న పక్షాన్ని సమర్థించడం, తమ వైపు తప్పును ఒప్పుకోవడం, ఎదుటివారి తప్పును క్షమించడం, పక్షపాతం లేకుండా తీర్పు చెప్పడం, మధ్యవర్తిగా, న్యాయమూర్తిగా వ్యవహరించడం, ఓటమిని, అవమానాన్ని సహించడం, వ్యూహప్రతివ్యూహాలు పన్నడం, ఎదుటివాడు బలవంతుడైనప్పుడు ఎలా మెలగాలి? బలహీనుడితో ఎలా వ్యవహరించాలి? ఆ కొట్లాటలో తన స్థానం ఏమిటి? తన బలం ఎంత? బలహీనతలు ఏమిటి? స్నేహం, శత్రుత్వం, ఐకమత్యం-యుద్ధం, శాంతి వీటిలో దేని ప్రయోజనం ఎంత? నష్టమెంత? ఇలా భావి జీవితానికి కావలసిన కొన్ని స్వంత అనుభవాలను, పాఠాలను సిద్ధం చేసుకొంటారు. మార్పులకు ప్రధాన చోదకశక్తి సంఘర్షణలే! అవి రకరకాలుగా ఉండవచ్చు. మానసిక, భౌతిక సంఘర్షణలతో పాటు పాతకొత్తల సంఘర్షణలు ఉంటాయి.

తగువుల స్వభావం వయస్సునుబట్టి మారిపోతుంటుంది. 11 సం॥లలోపు పిల్లలు స్వేచ్ఛతో ఉంటారు. జట్టుతో కలిసి మమేకమై ఉండలేరు. మరీ చిన్న పిల్లల తగువులు తమ స్వంత వస్తువుల గురించి, ఎక్కువగా ఉంటాయి. దుందుడుకుగా ఉంటారు. 12 సం॥ల నుండి మార్పు కనబడుతుంది. తంటాలు చెప్పడం తగ్గిపోతుంది. ఆటల్లో, చదువుల్లో స్పర్థ మొదలవుతుంది. దాపరికం ఎక్కువవుతుంది. జట్టులో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతారు. హీరోయిజం చూపించడానికి, హీరోయిజాన్ని ఆరాధించడానికి ప్రయత్నిస్తారు. అభిరుచులు, ఇష్టాయిష్టాల గురించిన తగువులు ఎక్కువ అవుతాయి. నాయకుడిగా రూపొందడమో, సరైన నాయకుడికి అనుచరుడిగా మారిపోవడమో జరుగుతుంది. లేదా అన్నిటిని అందరిని పరిశీలించే పరిశీలకుడిగా మారిపోతాడు.

**ఈ తగువుల్లో పెద్దల పాత్ర ఎలా ఉండాలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. శృతిమించనంత వరకు పెద్దలు జోక్యం చేసుకోకూడదు. పెద్దల జోక్యంతో చాలా నష్టం జరుగుతుంది. తగువు యొక్క స్వభావం మారిపోవడమో, మరింత సంక్లిష్టంగా మారిపోవడమో జరుగుతుంది.**

కొన్నిసార్లు పిల్లల్లో రెండు జట్లు కలిసి న్యాయం చెప్పమని టీచర్ల దగ్గరకో, తల్లిదండ్రుల దగ్గరకో వస్తారు. దీన్ని అవకాశంగా తీసుకొని తానో న్యాయమూర్తి అయినట్లు నిజం ఏమిటో తెలుసుకొని తప్పున్నవారిని శిక్షించడానికి పూనుకోకూడదు. ఓపిగ్గా విషయం వినడమే ఇక్కడ ప్రధానం. పిల్లలు, విషయం మొత్తం చెప్పడం పూర్తికాగానే కొన్ని తగువులకు పరిష్కారం వాళ్ళే చెప్పుకొంటారు. చాలా తగువులు అపార్థాల వల్ల, తర్కరహిత వాదనల వల్ల వస్తాయి. పిల్లలు మనం వేసే ప్రశ్నల ద్వారా సరైన దారిలోకి వస్తారు. లోపం ఎక్కడ ఉందో మన ప్రశ్నల్లోనే పిల్లలకు సమాధానాలు దొరుకుతాయి. పరిష్కారాలు లభిస్తాయి. కాబట్టి పెద్దవాళ్ళుగాని, టీచర్లుగాని పరిష్కారం వైపు పిల్లలను ఆలోచింపచేసే ప్రశ్నలు ఎలా వేయాలో నేర్చుకోవాలి. ఈ ప్రశ్నించే జ్ఞానం పిల్లలతో సన్నిహితంగా ఉండటం ద్వారాను, పిల్లల ప్రపంచం యొక్క చట్టాలు తెలిసి ఉండడం ద్వారా మాత్రమే తెలుస్తుంది.

**మొదటిది పిల్లలు ఎదుటివారిపై ఫిర్యాదు చేయడంలో ప్రధాన ఉద్దేశ్యం ఆవలవారిని శిక్షించాలని కాదు. తమ మీద సానుభూతి చూపాలని, తమను తమ మాటలను వినమని అర్థం. తగువును**

# ప్లాస్టిక్ వ్యర్థాలు – అనర్థాలు

**కనకమర్లపూడి సావిత్రి**
**ఉప్పుగుండూరు**

మనం ఈ రోజుల్లో ఏమి తేవాలన్నా, కావాలన్నా ప్లాస్టిక్ కవర్లలో తెస్తున్నాం. ఇది గత పది సంవత్సరాలు పైబడి మనం చేస్తున్న తప్పుగా ఎప్పుడూ గుర్తించలేదు. ఈనాటి తరానికి ఏదైనా వస్తువు తేవాలి అంటే ప్లాస్టిక్ కవర్లోనే తేవడం చేస్తున్నారు. గుడ్డ సంచిని గాని, జనపనార సంచిని గాని వాడటం లేదు. ఇటీవలి కాలంలో ఇంటిలోని చెత్తను పారవేయడానికి కూడా ప్లాస్టిక్ కవర్లనే ఉపయోగిస్తున్నారు. కూరగాయలు, పండ్లు వ్యర్థాలను ప్లాస్టిక్ కవర్లో పెట్టి పడవేస్తున్నారు. ఈ వ్యర్థాలను తింటున్న ఆవులు లేదా పశువులు, కోతులు వంటి అనేక జంతువులు, ఆ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ సంచులను కూడా నమిలి మింగడం జరుగుతుంది. దీని ద్వారా అనేక వ్యాధులయికు గురికాక తప్పడం లేదు.

ప్లాస్టిక్‌ను వినియోగించుట ద్వారా జంతువులే కాదు వ్యవసాయ సంబంధ భూములకు, అడవులకు, మనుషులకు మొత్తంగా చూసుకుంటే పర్యావరణానికే విఘాతం కల్గుతుంది. కారణం ఏమిటంటే ప్లాస్టిక్ రసాయన సంబంధమైన ప్రక్రియ ద్వారా తయారవుతుంది కాబట్టి ఇందులో ఉన్న సల్ఫర్, ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, మిథనాల్, వాల్టేర్, ఆర్గాన్య వంటివి పర్యావరణానికి దుష్ఫలితాలను అందిస్తాయి. వాడబడిన ప్లాస్టిక్ వ్యవర్థాలు దశాబ్దాలు తరబడే కాదు శతాబ్దాలు తరబడి పర్యావరణానికి హాని చేస్తాయి.

ప్లాస్టిక్ తేమను ఇంకనివ్వకుండా వుండి భూగర్భ జలాలను పెరగనివ్వకుండా చేస్తున్నాయి. ఒకపక్క బోర్ల వాడకం పెరిగింది. మరో పక్క ప్లాస్టిక్ జలాలను ఇంకనివ్వకుండా చేస్తుంది. ఈ విధానం వల్ల భవిష్యత్ తరాలు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని శాస్త్రవేత్తలు అభిప్రాయాలపడుతున్నారు. మనం తినే ఆహార పదార్థాలను 80% ప్లాస్టిక్ కవర్లలోనే తెచ్చుకోవడం, తినడం చేస్తుండటం వల్ల సంతానోత్పత్తి కూడా తగ్గిపోయే అవకాశం వుందని పర్యావరణవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్స్, చెంచాలు, గరిటెలు, కుర్చీలు, బల్లలు మొ॥ ఒకటేమిటి ఎన్నో విషయాలలో మనం ప్లాస్టిక్‌ను అనుసరిస్తున్నాం. ఈ ప్లాస్టిక్ విషం మనందరిపై ప్రభావం చూపి పక్షవాతం, బ్రాంకైటిస్, పిచ్చితనం మొ॥ అనేక జబ్బులకు కూడా కారణమౌతుంది. క్యాన్సర్ కారణం కూడా ఇది ముఖ్యపాత్ర వహిస్తుందని పరిశోధనలో కనుగొన్నారు.

ప్లాస్టిక్ వలన కలిగే కాస్మోజెనిక్ ఎఫెక్ట్ వలన మూత్రనాళాల పైన పుండ్లు, శ్వాసకోశాల మీద పుండ్లు, నాసికా రంధ్రాల మీద పుండ్లు, ఇరిటేషన్, చర్మ సంబంధ వ్యాధులు, నాడీ సంబంధ వ్యాధులు, మానసిక రుగ్మతలు జంతువులకు, మానవులకు కలిగే అవకాశం ఎక్కువగా ఉంది. మనిషి మరణానికి చివరకు దారి తీస్తుంది.

ఒకవైపు జనాభా పెరుగుతుంది. మరోవైపు పాలు, పాల సంబంధమైన పదార్థాలు, గుడ్లు, మాంసం ఇచ్చే జంతు శాతం పెరగాలి. కాని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం మూలంగా జంతువులు అనేక వ్యాధులతో చనిపోవడమేకాక సంతానోత్పత్తి కూడా క్షీణించి జంతు సంపద తగ్గిపోతుంది. జీవన చక్రంలో తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలలో వదలడం జరుగుతుంది. తద్వారా ఆ ప్లాస్లిక్ వ్యర్థాలను తిన్న చేపలు మృత్యువాత పడుట జరుగును. ఇదే సందర్భాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను మానవులు కూడా అనేక రుగ్మతలతో బాధపడుట జరుగును చనిపోయిన జంతు కళేబాలను తినే మరో జంతువు ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా తినడం జరుగుతుంది. తద్వారా ఈ జంతువులు కూడా తీవ్ర వ్యాధులను ఎదుర్కోవలసి ఉంది.

చివరగా ఒక మాట అనుకొందాం. మనమేం చేయాలి, ప్లాస్టిక్ కవర్‌లో వ్యర్థాలను పడివేయకుండా ఉండటం, అదే విధంగా ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ఉండటం చేయాలి. అంతేందుకు ప్రభుత్వమే ప్లాస్టిక్ పరిశ్రమలను ప్రోత్సహించకుండా వుంటే ఎంతో మేలు జరుగుతుంది. ప్రజలు చైతన్యవంతులై ఒక ఉద్యమంగా ప్లాస్టిక్‌పై యుద్ధం చేయాలి. అంటే ప్లాస్టిక్ వాడకుండా ఉండాలి. దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళవలసినది. మన బతుకు చాపకింద నీరులా గుగ్గిపాలు చేసే ఈ ప్లాస్టిక్‌కు మరణశాసనం మనమే రాయాలి. వేలకోట్ల జీవితాలలో మనమే కాంతిపూలు పూయించాలి.

## పిల్లల తగువులు – పెద్దల తీర్పులు


**మరింత పెద్దది చేసి ఎదుటివారిని శిక్షించడం వారికి ఏ మాత్రం ఇష్టం ఉండదు.**

ఎదుటివారిని శిక్షిస్తారని తెలిస్తే ప్లేటు ఫిరాయించేస్తారుకూడా! సాధారణంగా పిల్లలకు వ్యతిరేకంగా వారిలో వారు సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు.

పరిస్థితిని బట్టి విచారించాలి. కొన్నిసార్లు తప్పుచేసినవారిని బాధితుల పరోక్షంలో విచారించి హెచ్చరించాల్సి రావచ్చు. శిక్ష కఠినంగా ఉంటే ఫిర్యాదు చేసిన పక్షంపై మరింత శతృత్వం పెంచుకొనే అవకాశం ఉంది. కొన్నిసార్లు ద్వేషం, పగ, అసూయ, కులం, మతం, వర్గం వంటివి తగువుకు మూలకారణం కావచ్చు. ఇలాంటి సందర్భాలలో కౌన్సిలింగ్ చాలా అవసరం. కోపం, అసూయ, పగ వంటివి అవతలివారికంటే తమనే దహిస్తాయని, శాంతి కరువవుతుందని వివరించాలి. రాజీ చేయడం, సానుకూల దృక్పథంలో ఉండడం నేర్పాలి.

**వ్యక్తి జీవితానికిగాని, సామాజిక జీవితానికి గాని భంగం కల్గించే భావజాలం అన్ని ఆనందాలను తుడిచిపెట్టేస్తుంది. ఈ విషయంలో ముందుగా టీచర్లు విశాలదృక్పథంతో ఉండాలి.**

పిల్లల మధ్య తగువులు విచారించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.



# ఎన్నికల సంస్కరణలు ఆవశ్యకత

భారత రాజ్యాంగ భారత దేవంలో పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని పటిష్టపరచడానికి ఎన్నికల సంస్కరణలు అవసరమని రాజనీతి శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గత 68 యేళ్లలో 16 సాధారణ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు జరిగాయి. తొలి రెండు దశాబ్దాలలో జాతీయోద్యమ విలువలు, ఆదర్శాలతో కూడిన ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల తరపున పోటీ చేసి, ఎన్నికల్లో గెలిచిన, ఓడినా ప్రజాసేవే ధ్యేయంగా, పూర్తికాలపు పనిగా స్వీకరించారు. నెహ్రూ, సర్దార్ పటేల్, ఎ.కె. గోపాలన్, పుచ్చలపల్లి సుందరయ్య, బి.ఆర్.అంబేద్కర్, హిరేన్ ముఖర్జీ, జ్యోతిర్మయి బసు వంటి నాయకులు పార్లమెంటరీ ప్రమాణాలు నెలకొల్పారు. మన రాష్ట్రంలో పి.సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, గుంటూరు బాపనయ్య, వావిలాల గోపాల కృష్ణయ్య వంటి నాయకులు ప్రజాసమస్యలు వినిపించ దానికి శాసనసభను వేదికగా చేసుకున్నారు. వీరంతా కేవలం కొన్నివేల రూపాయలు మాత్రమే ఎన్నికల కోసం ఖర్చుచేశారు.



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

### ఆర్థిక సంస్కరణలు – కార్పొరేట్ రాజకీయాలు

1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు గత 25 యేళ్లలో కార్పొరేట్ వ్యాపార సంస్థల పెరుగుదలకు దోహదపడ్డాయి. సంస్కరణలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారాయి. క్రోనీ కాపిటలిజం (ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం) పెరిగింది. రాజకీయ వ్యవస్థ కూడా కార్పొరేటీకరణ చెందినది. రాజకీయ వ్యవస్థల్లో ప్రజా ప్రతినిధులుగా వాణిజ్యవేత్తలు పోటీ చేయడం ప్రారంభమైనది. తటస్థుల పేరుతో ప్రధాన రాజకీయపార్టీలు శతకోటీశ్వరులకు టిక్కెట్లు ఇవ్వడం ప్రారంభమైంది. 2009లో 300మంది కోటీశ్వరులు లోక్ సభకు ఎన్నికైతే, 2014లో 435మంది ఎన్నికయ్యారు. ఏపిలో 2014లో ఎన్నికైన లోక్‌సభ సభ్యులు 25మందిలో 20మంది పెద్ద వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు ఉన్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీలు లోక్‌సభకు రూ.70కోట్ల నుండి రూ.100కోట్లు, శాసనసభకు రూ. 10 కోట్లు నుంచి 15కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. సాధారణ పౌరులకు రాజ్యాంగం ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే హక్కు ఉన్నప్పటికీ గెలుపొందే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగవలసిన అవసరం ఉంది.

### దామాషా పద్ధతి – జాబితా విధానం

ప్రస్తుతం మన దేశంలో అనుసరిస్తున్న ఎన్నికల విధానాన్ని "ఫస్ట్ ది పోస్ట్ పాస్ట్ సిస్టం' అంటారు. ఈ విధానంలో పార్టీల తరపున పోటీచేసిన అభ్యర్థులకు ఓటర్లు ఓటు వేస్తారు. ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలుపొందుతాడు. ఈ విధానంలో ఒక పార్టీకి వచ్చిన ఓట్లు శాతానికి, సీట్ల సంఖ్యకు సంబంధం ఉండటం లేదు. అనేకసార్లు 40శాతం నుండి 45 శాతం ఓట్లు పొందిన పార్టీలు మెజార్టీ సీట్లు పొందుతున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 32 శాతం ఓట్లతో 280 సీట్లు వచ్చాయి. ఈ విధానం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధం.

ఐరోపా ఖండంలో, మరికొన్ని దేశాల్లో దామాషా పద్ధతి ఎన్నికల విధానం కొనసాగుతున్నది. ఈ విధానంలో ఓటర్లు పార్టీలకు ఓట్లు వేస్తారు. ఒక పార్టీకి వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి సభలో సీట్లు కేటాయిస్తారు. ఎన్నికల కమీషన్‌కు రాజకీయ పార్టీలు సమర్పించిన జాబితాల నుండి సభ్యులను ప్రకటిస్తారు. దామాషా పద్ధతి ప్రజాస్వామ్య సూత్రాలకనుగుణంగా ఉంటుంది. ఈ విధానం వలన ధన ప్రభావం, కుల ప్రభావం, మత ప్రభావం ఎన్నికల్లో గణనీయంగా తగ్గడానికి అవకాశం ఉంది. దామాషా పద్ధతిపై ఎన్నికల కమీషన్ దేశవ్యాప్త చర్చ జరపవలసిన అవసరం వున్నది.

### జమిలి ఎన్నికలు సమాఖ్యకు విరుద్ధం

భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, బహుపార్టీ విధానం కొనసాగుతుంది. గత నాలుగు దశాబ్దాలుగా ఒకే పార్టీ కేంద్రంలో, అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉండే పరిస్థితి లేకుండా పోయినది. ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం పెరిగినది. ఇప్పుడు నరేంద్రమోడీ ప్రభుత్వం 'లోక్‌సభకు, శాసన సభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నది. ఇది భారత రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. జమిలి ఎన్నికల ద్వారా రాజకీయ నియంతృత్వాన్ని రుద్దాలని మోడీ ప్రయత్నిస్తున్నాడు. దీనికి లా కమీషన్, ఎన్నికల కమీషన్లను సాధనంగా ఉపయోగిస్తున్నాడు. దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలి.

### జాతీయ ఎన్నికల కమీషన్ స్వయం ప్రతిపత్తి

రాజ్యాంగంలో 324వ నిబంధన ద్వారా జాతీయ ఎన్నికల కమీషన్ ఏర్పడినది. దీనిలో ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇద్దరు కమీషనర్లు రాష్ట్రపతి నియమిస్తారు. గత నాలుగేళ్లుగా ఎన్నికల కమీషన్‌లో బిజెపి అనుకూల వ్యక్తులను నియమించడంతో కమీషన్ నిర్ణయాలు అధికార పార్టీకి అనుకూలంగా జరుగుతున్నాయి. ఎన్నికల కమీషనర్లుగా స్వతంత్ర వ్యక్తులను నియమించే విధంగా తగిన యంత్రాంగాన్ని నెలకొల్పడానికి రాజ్యాంగ సవరణ చేయాలి. రాజ్యాంగ పరిషత్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈ యంత్రాంగం గూర్చి పేర్కొన్నారు.

### ఎన్నికల బాండ్లు – అధికార పార్టీకి అనుకూలత

2017 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రాజకీయ పార్టీలకు ప్రస్తుత విరాళాల విధానం లోపభూయిష్టంగా ఉన్నది కాబట్టి దీనిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని ప్రకటించాడు. 2018లో ఎన్నికల బాండ్ల విధి విధానాలను అరుణ్‌జైట్లీ ప్రకటించారు. రాజకీయ పార్టీలకు విరాళాలు నగదు రూపంలో కానీ, లేదా చెక్కులు, డ్రాఫ్టులు వంటి ఇతర బ్యాంకింగ్ మాధ్యమాల ద్వారా కానీ ఇవ్వవచ్చు. ఫైనాన్స్ చట్టం–2017 అమలులోకి రాకముందు నగదు రూపేణా స్వీకరించగల్గిన గరిష్ఠ మొత్తం ప్రతి విరాళానికి రూ. 20వేలుగా వుండేది. ఆ పరిమితిని ఇప్పుడు రూ. 2వేలకు కుదించారు. ఐతే ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే రూ. 2వేలకు మించి ఒక వ్యక్తి నుంచి గానీ, సంస్థ నుంచి గానీ విరాళం స్వీకరిస్తే ఆ దాత పేరు చిరునామాతో సహా రాజకీయ పార్టీలు బహిర్గత పర్చాలి. అన్ని రాజకీయ పార్టీలు నగదు రూపంలో స్వీకరిస్తున్న విరాళాలు తమ మొత్తం విరాళాల్లో 80శాతంగా ఉంటున్నాయి. అంటే 80 శాతం విరాళాలకు సంబంధించిన సమాచారం ఎవరికీ వెల్లడించ వలసిన అవసరం లేదు. మిగిలిన 20శాతం విరాళాలు ఎవరు ఇచ్చారనే సమాచారం మాత్రం ఆదాయపు పన్నుశాఖ ఎన్నికల కమీషన్‌కు అందించవలసి ఉంటుంది. అంటే ఒక రకంగా దేశ ప్రజలకు కనీసం ఈ 20 శాతం విరాళాల వివరాలు తెలుసుకునే హక్కు ఉండేది. ఇప్పుడు ఎన్నికల బాండ్ల రూపంలో ఆ హక్కును కూడా హరించడానికి కేంద్రం సిద్ధపడింది.

ఎన్నికల బాండ్లు నిర్దిష్ట సమయాలలో స్టేట్‌బ్యాంక్ శాఖలలో లభ్యమవుతాయి. వీటిని ఎవరైనా వ్యక్తులు, సంస్థలు స్టేట్ బ్యాంకులో కొనుగోలు చేయవచ్చు. రూ. 1000, రూ. 10వేలు, రూ. లక్ష, రూ. పదిలక్షలు, రూ.కోటి విలువలతో ఈ బాండ్లు లభ్యమవుతాయి. ఈ బాండ్లపైన దానిని ఎవరు కొన్నారన్న వివరాలు కానీ, ఏ పార్టీకి ఇవ్వబోతున్న వివరాలు కానీ ఉండవు. అంటే బాండు ఇంచుమించు గా నగదుతో సమానమన్న మాట. ఎవరు ఆ బాండును విరాళంగా ఇచ్చారన్న విషయం అది స్వీకరించిన రాజకీయ పార్టీకి తప్ప ఎవరికీ తెలియదు. అయితే స్టేట్‌బ్యాంకు నుండి దాతల వివరాలు సేకరించడం అధికార పార్టీకి కష్టమైన పనికాదు. ఈ వివరాలతో అధికార పార్టీ ఇతర పార్టీలకు విరాళాలు ఇచ్చిన వారిపై ఒత్తిడి తేవడానికి అవకాశం ఉన్నది. ఏమైనప్పటికీ బాండ్ల ద్వారా ప్రధాన రాజకీయపార్టీలకు దొడ్డిదారిన పెద్దఎత్తున విరాళాలు లభిస్తాయి.

### ఎన్నికల ఖర్చును ప్రభుత్వం భరించడం

అభ్యర్థుల నిర్ధారిత ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే భరించాలని గతంలో అనేక కమిటీలు చెప్పాయి. పదేళ్లలో ఈ దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల ఆదాయం మూడు నుంచి ఆరు రెట్లు పెరిగినదని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ అనే సంస్థ వివరించినది. కార్పొరేట్ల ఆస్తులు భారీగా పెరిగి ప్రధాన రాజకీయ పార్టీలకు కూడా విరాళాలు పెరిగాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు విరాళాలు బాగా పెరిగాయి. 2013 కంపెనీల చట్టం మూడు ఆర్థిక సంవత్సరాలలో కంపెనీ ఆర్జించిన సగటు నికర లాభాలలో 7,5 శాతం మించి రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వకూడదని నియమం ఉండేది. నరేంద్రమోడీ ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో ఈ నియమం ఎత్తివేసినది. దీనికి తోడు విదేశీ కంపెనీల భారతీయ శాఖలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే విధంగా సవరణ చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం రాజకీయ పార్టీలకు భారీగా విరాళాలు అందటానికి మార్గం సుగమం చేసింది. అందువలన రాజకీయ పార్టీలకు పారిశ్రామిక కంపెనీలు విరాళాలు ఇచ్చే విధానాన్ని పూర్తిగా నిషేధించి, ప్రభుత్వమే పార్టీల ఎన్నికల ఖర్చును భరించే విధంగా చట్టం రూపకల్పన జరగాలి. దీనిపై దేశవ్యాప్త చర్చ జరగాలి.

### పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేశారు. ఈ చట్టంలో సభ్యుల అనర్హతను నిర్ణయించే అధికారం స్పీకర్‌కు ఇచ్చారు. గత మూడు దశాబ్దాలలో ఈ చట్టం పూర్తిగా అపహాస్యం పాలైనది. ఈ చట్టాన్ని సవరణ చేసి సభ్యుల అనర్హతను నిర్ణయించే అధికారం స్పీకర్ నుండి తొలగించి ఎన్నికల కమీషన్‌కు గానీ, లేక ఒక స్వతంత్ర సంస్థకుగానీ అప్పగించాలి.

### ఇతర అంశాలు

పై వాటితో పాటు ఎన్నికలలో డబ్బు పంపిణీ, మీడియా వినియోగం, సోషల్ మీడియా పాత్ర, ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల వినియోగం మొదలైన అంశాలపై విస్తృతమైన చర్చ జరగాలి.

ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న విధానం పూర్తిగా రాజ్యాంగ విలువలకు, ఆదర్శాలకు విరుద్ధంగా ఉన్నది. దీనిని సాధారణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా మార్చాలంటే ఎన్నికల సంస్కరణలు తక్షణం అవసరం.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

''ఐక్యఉపాధ్యాయ'' మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

### 2008 హామీ పత్రాల ఉపాధ్యాయులకు అరియర్స్ చెల్లించాలి

డిఎస్‌సి 2008 హామీ పత్రాల ఉపాధ్యాయులకు 2015 పిఆర్‌సి స్కేల్సులో జరిగిన అన్యాయాన్ని సవరించి జిఓ ఆర్‌టి నం.140, తేది.27.06.2018న ఉత్తర్వులు ఇచ్చినప్పటికి కొన్ని జిల్లాల్లో ట్రెజరీ అధికారులు అరియర్స్ చెల్లించుటలో అభ్యంతరాలు తెలిపారు. దీనిపై జిఓ ఇచ్చిన తేదీ నుండి మాత్రమే వేతన సవరణ అమలు చేయాలని, అరియర్స్ చెల్లించరాదని విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వడంతో ఉపాధ్యాయులంతా తీసుకున్న అరియర్స్ తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ నేపథ్యంలో జిఓ 140 ద్వారా 2015 పిఆర్‌సి స్కేల్సులో ఫిక్సేషన్ సవరించినందున ఆనాటి నుండే ఆర్థిక లాభం అమలు చేయాలని, ఇప్పటికే అరియర్స్ తీసుకున్న వారి నుండి రికవరీలు నిలుపుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర మరియు విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌లకు ప్రాతినిధ్యం చేయడమైనది.

### మున్సిల్ ఉపాధ్యాయులకు బదిలీల్లో పూర్వపు పాఠశాలల నుండి సర్వీసు లెక్కించాలి

మున్సిపల్ ఉపాధ్యాయులకు రెండవ ఫేజ్ బదిలీలకు అనుమతి ఇచ్చారు. బదిలీలు చేయుటకు మినిమమ్ సర్వీసు 2 సం॥లు ఇచ్చారు. 2017 రేషనలైజేషన్ సందర్భంలో కొందరు బదిలీ కావడం, కొందరు కమీషనర్ పూల్‌లో ఉన్నారు. కావున రెండవ ఫేజ్ బదిలీల్లో రేషనలైజేషన్‌లో బదిలీ అయిన వారికి, కమీషనర్ పూల్‌లో వారికి పూర్వపు పాఠశాలలనుండి సర్వీసు లెక్కించాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికాలవలవన్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ ఉపాధ్యాయులకు 507 జిఓ బదిలీలపై చర్యలు తీసుకోవాలని, పదోన్నతులు ఇవ్వాలని, పిఎఫ్ ఖాతాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని, అన్‌ట్రైన్డ్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఉత్తర్వులు అమలు చేయాలని, సెలవు రోజుల్లో డ్యూటీ చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని, 80మంది విద్యార్థులు దాటిని పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టు మంజూరు చేయాలని మున్సిపల్ డైరెక్టర్ కన్నబాబుకు ప్రాతినిధ్యం చేయడమైనది.



పి.బాబురెడ్డి

### అంతర్‌జిల్లా బదిలీలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

పంచాయితీరాజ్, ప్రభుత్వ యాజమాన్యాలలోని ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా బదిలీలు ముఖ్యమంత్రి ఆమోదం పొందినప్పటికి విద్యా సంవత్సరం చివర్లో ఏప్రిల్ 23వ తేదీన రిలీవ్ చేయాలని సిఎంఓ నుండి ఉత్తర్వులు అందాయి. ఫిబ్రవరి తర్వాత రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వస్తున్నందున బదిలీలు ఈ విద్యా సంవత్సరంలో అమలుకు అవకాశం లేదు. కావున వెంటనే అంతర్‌జిల్లా బదిలీలు పొందిన వారందరినీ వెంటనే రిలీవ్ చేయాలని విద్యాశాఖమంత్రి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఐ.ఆర్. 35% ఇవ్వాలి

ఏపిజెఏసి పిలుపుమేరకు ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలపై డిసెంబర్ 28వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు విజయవంతం గా జరిగాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగారు జెఏసితో డిసెంబర్ 31వ తేదీన చర్చలు జరిపారు. జెఏసి ప్రతినిధులు ముఖ్యమంత్రి గారితో క్రింది డిమాండ్స్‌పై చర్చలు జరపగా త్వరలో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

1. మధ్యంతరభృతి 35% ఇవ్వాలి.
2. 01.01.2018 మరియు 01.07. 2018 చెల్లించాల్సిన రెండు విడతల డిఏ చెల్లించాలి.
3. సిపిఎస్ విధానం రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి.
4. 398/-రూపాయల స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
5. 10వ పిఆర్‌సి రిపోర్టు ప్రకారం పెన్షనర్‌లకు అదనపు పెన్షన్ చెల్లించాలి.
6. పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు, గురుకులాలు, మోడల్ స్కూల్సు ఉపాధ్యాయులకు అందరు ఉద్యోగులతోపాటు పిఆర్‌సి అమలు చేయాలి.
7. ఏపిపిఎస్‌సి నిర్వహించే డిపార్టుమెంట్ పరీక్షల్లో మైనస్ మార్కులు తొలగించాలి.
8. సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి.
9. నాల్గవ తరగతి ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు 62 సం॥లుగా పెంచాలి.

# జెఏసి ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

## సిపిఎస్ రద్దు చేయాలి, ఐ.ఆర్. ప్రకటించాలి



ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఏపిజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వేలాదిమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల ఆధ్వర్యంలో డిసెంబర్ 28న మహాధర్నా జరిగింది. ముందుగా పోలీసులు అత్యుత్సాహంతో ధర్నాకు ఆటంకం కలిగిస్తూ ధర్నా శిబిరం టెంట్‌ను తొలగించారు. జిల్లా జెఏసి నాయకత్వం పోలీసుల చర్యలకు నిరసన తెలియజేసి టెంట్ లేకుండానే కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించింది.

ధర్నా శిబిరానికి ఏపిజెఏసి జిల్లా చైర్మన్ హనుమంతు సాయిరాం అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక చర్యలు విడనాడాలని డిమాండ్ చేశారు.

ఏపి ఎన్‌జిఓ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఆదర్శంగా తీసుకొని సిఎం చంద్రబాబునాయుడు సిపిఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర పరిశీలకులు పంచాయితీ సెక్రటరీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.వి.డి.ప్రసాద్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐ.ఆర్. ప్రకటించాలని పిఆర్‌సి అమలుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ధర్నాలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు ఆదినారాయణ మూర్తి, పప్పుల రాజశేఖర్, భానుమూర్తి, బి.భాస్కర రావు, కె.రాజేశ్వరరావు, కె.పాపారావు, పేడాడ ప్రభాకర్, కొమ్ము అప్పలరాజు, శ్రీనివాసరావు, మిశ్రో, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, పి.అప్పారావు, బొడ్డేపల్లి మోహనరావు, బి.తాతారావు, రామ్మోహన్, యర్రంనాయుడు, సుధాకర్, రవీంద్ర, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డిమోహనరావు, యుటియఫ్ నాయకులు సిహెచ్.రవీంద్ర, ఎం. వాగ్దేవి, డి.సరస్వతి, అచ్యుతరావు, ఎస్.వి. రమణ, శ్రీనివాస్, పూర్ణ చంద్రరావు, కిశోర్‌కుమార్, బాబూరావు, జానకీరాం, లుకలాపు జగన్మోహనరావు, వేణుగోపాల్, రవితేజ, జి.సోమేశ్వరరావు, హరిశ్చంద్రుడు, రవికుమార్, వైకుంఠరావు తదితరులు ప్రసంగించారు.

**విశాఖపట్నం జిల్లా**

## మధ్యంతరభృతి ప్రకటించాలి



34% మధ్యంతర భృతి ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు డిసెంబర్ 28న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ పిఆర్‌సి నివేదిక ఆలస్యం అవుతున్నందున వెంటనే మధ్యంతరభృతి ప్రకటించాలని, రెండు విడతల డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మురళీ మోహనరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని అన్నారు. ఈ ధర్నాలో జెఏసిలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతోపాటు యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.రమేష్ చంద్ర పట్నాయక్, గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాస్, సహాధ్యక్షులు పార్వతి, కోశాధికారి జె.ఎ.వి.ఆర్.కె.ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## సిపిఎస్ మాకొద్దు



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)పై ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా జెఏసి ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చి డిసెంబర్ 28న కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దుకు ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్రంలో 1.80లక్షలమంది ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సిపిఎస్ రద్దు చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్నా, దానిని కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందని నాటకాలాడుతోందన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, కాంట్రాక్ట్, కంటింజెంట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, విఆర్‌ఓలకు పదోన్నతి విషయంలో తక్షణమే మార్గదర్శకాలు జారీ చేయాలని,

10 పిఆర్‌సి నివేదిక ప్రకారం 70 యేళ్ళు వయస్సు నిండిన విశ్రాంత ఉద్యోగులకు 15% అదనపు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులను, మోడల్ స్కూల్, ఆశ్రమ విద్యాసంస్థల ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు నినాదాలు చేశారు.

జిల్లా ఉద్యోగ సంఘాల జెఏసి అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, జెఏసి రాష్ట్ర పరిశీలకులు బైరి అప్పారావు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జెఏసీల నాయకులు డి.వెంకటరావు, డివి రాఘవులు, చింతా ప్రదీప్‌కుమార్, కె.రవికుమార్, వై.వెంకటరాజు, పెద్దిరాజు, నీలం వెంకటేశ్వరరావు, పి.సుబ్బరాజు, జియావుద్దీన్, నారాయణరావు, మీనాక్షి, పి.దొరబాబు, కె.నాగేశ్వరరావు, పిఎన్‌కె వీవీఎస్ మూర్తిబాబు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా

## జెఏసి మహాధర్నా

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు డిసెంబర్ 28న ఏలూరు కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావడంతో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌ప్రాంతం నినాదాలతో దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకుడిగా హాజరైన జంపా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యలపై ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నాయని దుయ్యబట్టారు. 15 యేళ్ళుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలంటూ పెన్షన్ రాష్ట్ర వ్యాప్తంగా జెఏసి ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు ఆందోళనలు చేసినా ఈ పాలకులకు చీమ కుట్టినట్లు కూడా ఉండటం లేదని ఎద్దేవా చేశారు. తక్షణం 35% మధ్యంతర భృతిని (ఐ.ఆర్.) ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జెఏసి మాజీ సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, కంటింజెంట్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని కోరారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సిపిఎస్ రద్దుపై కమిటీని వేసి చంద్రబాబు కాలయాపన చేస్తున్నారన్నారు. ఢిల్లీలో ఉద్యోగులు సిపిఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తే కేజ్రీవాల్ ప్రభుత్వం రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు వేజ్ బోర్డుకు బదులుగా 11వ పిఆర్‌సిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా జెఏసి చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్, కన్వీనర్ చోడగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ పిఆర్‌సి ప్రకారం అడిషనల్ క్యాంటమ్ పెన్షన్‌ను పింఛనుదారులకు మంజూరు చేయాలని, కాంట్రాక్టు, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, రాష్ట్ర నాయకురాలు వి.కనకదుర్గ, నాయకులు ఆర్‌వివి మురళి శ్రీనివాస్, ప్రసాదరావు, జి.కృష్ణ, కె.నరహరి, సాయిశ్రీనివాస్, నాంచారయ్య, నెరుసు రామారావు, ఎస్.వెంకటేశ్వరరావు, ఉషా సుందరం, శాంతకుమారి, అనురాధ, నాగకిషోర్, వెంకటేశ్వరరావు, పుల్లంరాజు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

## ఐ.ఆర్.ప్రకటించాలి



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐ.ఆర్.)ని ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి చైర్మన్ పి.అశోక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకై విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో జెఏసి పశ్చిమ కృష్ణా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 28న ధర్నా నిర్వహించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి నివేదిక ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఐ.ఆర్.ప్రకటించాలని కోరారు. సిపిఎస్‌పై అధ్యయనానికి ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక రావడానికి సమయం పడుతుందని, ఈలోగా సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

జనవరి 8,9 తేదీల్లో జరిగే సార్వత్రిక సమ్మెకు జెఏసి సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ధర్నాలో జెఏసి నాయకులు చంద్రశేఖరరెడ్డి, ఎస్.పి.మనోహర్(యుటియఫ్), డి.శ్రీను, ఎల్‌బీఎం సింగ్, సాంబ శివరావు, ఎం.నాగేశ్వరరావు, పశ్చిమకృష్ణా చైర్మన్ ఎ.విద్యాసాగర్, కోనేరు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఆర్.ప్రకటించాలి

**మచిలీపట్నం :** రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, పింఛనుదారుల సమస్యల సాధన కోసం పలు శాఖలకు చెందిన ఉద్యోగులు డిసెంబర్ 28న కలెక్టరేట్ వద్ద గళమెత్తారు. ఏపి జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.మణికుమార్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల విధి నిర్వహణలో ఉద్యోగులకు ఎటువంటి సదుపాయాలు ప్రభుత్వం నుంచి రావటం లేదన్నారు. తూర్పు కృష్ణా జెఏసి చైర్మన్ ఉల్లి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జెఏసి నాయకుడు శోభన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగులను రోడ్డు పాలుచేసిందన్నారు. నాలుగు సంవత్సరాలపాటు బిజెపి ప్రభుత్వ సహకారంతో పాలన చేసి ఇప్పుడు నిధులు ఇవ్వకపోవటంతో ఆ ప్రభుత్వం రాష్ట్రాన్ని మోసం చేస్తోందని ప్రకటిస్తున్న పాలకులు ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించకుండా మోసం చేస్తోందన్నారు. యుటియఫ్ జిల్లా నాయకుడు కెఏ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో కొమ్ము ప్రసాద్, పి.సత్యనారాయణ, తూర్పు జెఏసి కన్వీనర్ దారపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు లెనిన్‌బాబు, జివిఎస్ పెరుమాళ్ళు, తమ్ము నాగరాజు, మహంకాళరావు, జెఏసి మహిళా విభాగం కన్వీనర్ కె.గౌరి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు దుర్గాప్రసాద్, ఈవీ రామారావు, పివి సాయికుమార్, జిటివి రమణ, విజయ్‌కుమార్, బాబాప్రసాద్, బి.భానుమతి, మట్టా రాజేష్, టి.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా

## విజయవంతంగా జరిగిన జెఏసి ధర్నా

మధ్యంతరభృతిని తక్షణం 34% ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో జరిగిన జెఏసి ధర్నా గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 28న విజయవంతంగా జరిగింది. జిల్లా ఏపిఎన్జిఓ అధ్యక్షులు మరియు జెఏసి చైర్మన్ అయిన ఎస్కె బాజీత్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ప్రధానంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ పాల్గొన్నాయి. దాదాపు 700మంది వరకు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నాలుగు న్నర సం॥ల పాలనాకాలం పూర్తిచేసుకున్నా ఉద్యోగులు, ఉపాధ్యా యులు, విద్యారంగ సమస్యలు అనేకం అలానే పెండింగ్లో వున్నాయని వాటిని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2018 జులైలోనే పిఆర్సి గడువు ముగిసినప్పటికీ, ఇప్పటికీ మధ్యంతరభృతిని ప్రకటించకపోవడం, తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేసినా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోవడం, సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన సమానపనికి సమానవేతనం అమలు చేయకపోవడం, ఎన్నికల వాగ్దానాలుగా చెప్పిన పలు అంశాలను అమలు చేయక పోవడం సరైన చర్యకాదని తక్షణం ఉపాధ్యాయులు, ఉద్యోగుల డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్కుమార్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధానసంపాద కులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

## కలెక్టరేట్ వద్ద జెఏసి ధర్నా

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్బాబు డిమాండ్ చేశారు. జెఏసి పిలుపుమేరకు డిసెంబర్ 28న కలెక్టరేట్ వద్ద జరిగిన భారీ ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస రావు ధర్నానుద్దేశించి మాట్లాడుతూ ఎన్ని పర్యాయాలు వినతిపత్రాలు సమర్పించినా, ధర్నాలు చేసినా ప్రభుత్వం తమ విజ్ఞప్తులను పట్టించు కోవడం లేదంటూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చకపోతే పాలకులు తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు.

జిల్లా ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి. వీరారెడ్డి మాట్లాడుతూ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, 34% ఐఆర్ ను తక్షణమే ప్రకటించాలని, రెండు డిఏలను వెంటనే ఇవ్వాలనీ, రూ.398/- ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, హెల్త్కార్డులు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

ఒప్పంద ఉద్యోగుల, పొరుగు సేవల ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాలని, మోడల్ స్కూల్, ఆశ్రమ విద్యాసంస్థల ఉద్యో గులను 11వ పిఆర్సి పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో జెఏసి ప్రకాశం జిల్లా చైర్మన్ బండి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి శరత్బాబు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, యుటియఫ్ నుండి జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, నాయకులు డి.వీరాంజనేయులు, పి.రాజసులోచన, కేశవరాజు, జిల్లా కార్యదర్శులు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

నెల్లూరు జిల్లా

## విజయవంతమైన జెఏసి ధర్నా



రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద డిసెంబర్ 28న ధర్నా జరిగింది. రాష్ట్ర జెఏసి కో-చైర్మన్ మరియు యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ పిఆర్సి రిపోర్టుకు సంవత్సరం కాలవ్యవధి అవసరంలేదని, నేటి సాంకేతిక యుగంలో నెల సరిపోతుందని, రిపోర్టు కోరిన సమయానికి ఎన్నికలు జరిగిపోయి పాలకులు ఎవరొస్తారో తెలియదని కావున వెంటనే 34% మధ్యంతరభృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీ చైర్మన్ రాష్ట్రమంతా పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తామం టున్నారని ఎక్కడికిపోయినా రాష్ట్ర సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలే వుంటాయని తెలియజేశారు.

సిపిఎస్ రద్దుకోసం పి.ఎస్.ఎస్. పక్షాన మరియు ఫ్యాప్టో పక్షాన చాలా పెద్దపోరాటాలు చేశామని, కాంగ్రెస్ పార్టీ తాము చేసిన తప్పును సరిచేసుకుంటామని చెప్పిందని, వామపక్షాలు మొదటి నుండి సిపిఎస్ వ్యతిరేకిస్తున్నాయని, వై.ఎస్.ఆర్.సి.పి, జనసేన పార్టీలు రద్దుచేస్తామని ప్రకటించాయి. తెలుగుదేశం పార్టీ మాత్రం తెలంగాణ రాష్ట్రంలో రద్దుచేస్తామని చెప్పడం, అధికారాన్ని కట్టబెట్టిన ఆంధ్రాలో మాత్రం కమిటీ పేరుతో కాలయాపన తగదని, సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్పై మన రాష్ట్రంలో జిల్లా పోరాటాలు విస్తరించడానికి జనవరి 8,9 తేదీల్లో జరిగే 'అఖిలభారత సమ్మెను' జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ ధర్నాకు జెఏసి చైర్మన్ సిహెచ్.వి.ఆర్.సి. శేఖరరావు అధ్యక్షత వహించగా ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షులు జెఏసి సెక్రటరీ జనరల్ రమణారెడ్డి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, సహాధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, ఎ.విజయకుమారి, పెన్షనర్స్ సంఘ నాయకులు జె.కొండాచారి, యుటియఫ్ పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతి మంజూరు చేయాలి



# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** జన్మభూమి కార్యక్రమంలో ఆదివారం పాల్గొనుట జరిగింది. సి.సిఎల్ ఇస్తారా?

**– బి.శ్రీనివాస్‌మూర్తి, నల్లచర్ల**

**జవాబు :** ప్రభుత్వ సెలవు దినాలలో పనిచేసినప్పుడు తప్పని సరిగా సి.సి.ఎల్.ఇవ్వాలి (వేసవి సెలవులు అయితే ఇ.ఎల్.ఇస్తారు.)

**ప్రశ్న :** 2008 డిఎస్‌సి హామీ పత్రాల వారికి 140 జిఓ ప్రకారం అరియర్ ఇవ్వటం జరిగింది. ఇటీవల వచ్చిన హామీ ప్రకారం జిఓ వచ్చిన తేదీనుండే వర్తిస్తుంది కాబట్టి అదనంగా చెల్లించింది. రికవరీ చేయాలంటున్నారు. ఏమి చేయాలి?

**– పి.వి.మహాలక్ష్మి, నెల్లూరు**

**జవాబు :** ఇటీవల ఇచ్చిన మెమో నం.350684....తేది. 11.12.2018 ప్రకారం 2008 డిఎస్‌సి వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తు ఇచ్చిన జిఓ 140, తేది.27.06.2018 నుండే ఆర్థిక లాభం వర్తిస్తుందని వివరణ ఇవ్వటం జరిగింది. ఇది సరియైనది కాదని, వారు చేరిన తేదీనుండే ఆర్థిక లాభం వర్తింపజేయాలని యుటియఫ్ పక్షాన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. వేచి వుండండి.

**ప్రశ్న :** ఎఫ్‌ఏసి హెచ్‌ఎంగా 16 నెలలు పనిచేయడం జరిగింది. మొదటి మూడు నెలలకు మాత్రమే ఆర్‌జెడి అలవెన్స్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. సరియైనదేనా?

**– ఎ.కె.నరసింహం, చిత్తూరు**

**జవాబు :** సరియైనదే. 3 నెలల వరకు మాత్రమే ఎఫ్‌ఏసి అలవెన్స్ మంజూరు చేసే అధికారం ఆర్‌జెడిలకు దఖలు పంచబడింది. ఆపై కాలానికి కమీషనర్ ప్రభుత్వానికి పంపుకోవాలి.

**ప్రశ్న :** ఎస్‌ఏ కేడర్‌లో 18 సం॥లు తీసుకోవాలంటే అదనపు అర్హతలు ఏమిటి కావాలి?

**– కె.యామినీ కళ్యాణి, శ్రీకాకుళం**

**జవాబు :** ఏ కేడర్‌లోనైనా 12 సం॥లు పొందిన ప్రతి ఉద్యోగికి 18 సం॥ల సర్వీసు పూర్తి కాగానే అదనపు అర్హతలతో చేస్తారు. 18 సం॥లకు ప్రత్యేక స్కేలు లేదు. 12 సం॥లలో ఇంక్రిమెంట్ ఇస్తారు.

**ప్రశ్న :** మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం ఎప్పటి నుండి కల్పిస్తారు? 2 శాతం ఛార్జ్ వసూల్ చేసే అవకాశం వుందా?

**– బి.కె.రావు, రాజమండ్రి**

**జవాబు :** మున్సిపల్ ఉపాధ్యాయులకు వెంటనే పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఇటీవల డిఎంఏకు యుటియఫ్ పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. త్వరలో వచ్చే అవకాశం ఉంది.

2 శాతం ఛార్జీని అంగీకరించే ప్రసక్తి లేదని యుటియఫ్ పక్షాన ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

**ప్రశ్న :** ఏ.పి.జి.ఎల్.ఐ. పెంపుదలకు ఏ సర్టిఫికెట్లు జత చేయాలి. (గత సంచికలోని ఈ ప్రశ్నకు సవరణ జవాబు)

**– వీరేంద్ర, కడప**

**జవాబు :** మీ మెచ్యురిటీ సొమ్ము 10 లక్షలలోపు ఉంటే ఏ సర్టిఫికెట్ జత చేయనవసరం లేదు.

**ప్రశ్న :** నాకు సర్వీస్‌కు సంబంధించిన మరియు పెన్షనర్గత రెండు సి.ఎఫ్.ఎం.ఎస్. ఐడిలు కేటాయించబడినవి. ప్రస్తుతం పిఆర్‌సి అరియర్ బిల్లు చేసేటప్పుడు బిల్లు జనరేట్ కావటం లేదు. ఏం చేయాలి?

**– పి.గోపాలరావు, విశాఖపట్నం**

**జవాబు :** సి.ఎఫ్.ఎం.ఎస్. వెబ్‌సైట్‌లో హెల్ప్ డెస్క్ ద్వారా సర్వీస్ రిక్వెస్ట్‌లో మీ ఫిర్యాదు నమోదు చేయండి. సి.ఎఫ్.ఎం.ఎస్. వాళ్ళు మీ రెండు ఐడిలలో ఒక దానిని తొలగిస్తారు.

**ప్రశ్న :** మా పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా ఒక మహిళ పనిచేస్తున్నారు. ఆమెకు కూడా మహిళా ఉపాధ్యాయుల మాదిరిగానే 5 రోజులు ప్రత్యేక సెలవు వర్తిస్తుందా?

**– షేక్ బాజి, కడప**

**జవాబు :** జిఓ ఆర్‌టి నం.374 విద్య, తేది.16.03.1996 నందు 'వుమెన్ టీచర్స్' అని మాత్రమే అని వున్నది. కావున ఆమెకు అదనపు 5 సెలవులు వర్తించవు.

**ప్రశ్న :** పంచాయితీరాజ్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా ఇచ్చిన ఉత్తర్వులు తెలుపగలరు.

**– పి.ఎన్.బి.మూర్తి, మచిలీపట్నం**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.316 విద్య; తేది.19.09.1992 ద్వారా పంచాయితీరాజ్ ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా ఇవ్వడం జరిగింది.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

11వ పిఆర్‌సి కమిటీ నివేదిక ఇచ్చేందుకు ఆలస్యం అవుతుంది కనుక ఈలోపు ఎన్నికలకోడ్ వచ్చే నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి మధ్యంతర భృతి 34% ముఖ్యమంత్రి వెంటనే మంజూరు చేయాలని డిసెంబర్ 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జెఏసి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరల సూచి ఆధారంగా కనీసం ఐ.ఆర్.35% ఇవ్వటం న్యాయబద్ధమని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ విషయమై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రథమ ప్రాధాన్యతా అంశంగా తీసుకొని ప్రశ్నోత్తరాల సమయంలో చర్చిస్తామన్నారు. ఇప్పటికీ పలుమార్లు ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి కాంట్రాక్ట్ ఉద్యోగుల బాధల్ని వివరించామన్నారు.

చిత్తూరు జిల్లా జెఏసి చైర్మన్ రాఘవులు మరియు సెక్రటరీ జనరల్ ఎం.ముత్యాలరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం తాలూకా, మండల కేంద్రాలలోనే కాకుండా రాజధానిలో కూడా ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు చేపట్టిన నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరించి కంటితుడుపు చర్యగా కమిటీని వేయడం అన్యాయ మన్నారు. కేజ్రీవాల్ చేసినట్లు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేంద్రానికి పంపాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోపు ఒక నిర్ణయం తీసుకొని రద్దుకు సిఫార్సు చేయకపోతే భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు.

398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్స్‌ల నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని జెఏసి నాయకులు బాల సుబ్రహ్మణ్యం అన్నారు. విఆర్ఓ లకు పదోన్నతి కల్పించి క్రమ బద్ధీకరించాలని గుణశేఖర్‌రెడ్డి, పురుషోత్తం డిమాండ్ చేశారు. క్లాస్-4 ఎంప్లాయిస్ పదవీ విరమనని 62 సం॥లకి పెంచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయుడు, చెంగల్రాయ మందాడి, మునాఫ్, మావుళ్లయ్య, జి.వి.రమణ, రాధాకృష్ణ, సోమశేఖర్ నాయుడు, సమీర్, రమేష్, గుర్రప్ప, పి.వి.రత్నంనాయుడు, పచ్చార్ల సుధాకర్, దేవరాజులు, మూర్తి, రఘు, మురళి, మురళీకృష్ణ, భాను ప్రకాష్, శుభాలక్ష్మి, శేఖర్, సుధాకర్ రెడ్డి, ఎస్.పి.బాషా, గంటా మోహన్ పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## సిపిఎస్‌ను రద్దు చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం



సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే టిడిపి గద్దె దింపుతామని ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి డిప్యూటి సెక్రటరీ జనరల్ జి. హృదయరాజు హెచ్చరించారు. డిసెంబర్ 28న ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జెఏసి జిల్లా చైర్మన్ సిహెచ్.వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, ఏపిఎన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ నిరసనకు సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి డి.గౌస్‌దేశాయి మద్దతు తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన ఏకీకృత సర్వీసు రూల్స్‌తోపాటు నోషనల్ ఇంక్రిమెంట్లను కూడా మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని ఆయా ప్రభుత్వ శాఖలు, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచాలని, విఆర్ఓలకు పదోన్నతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జెఏసి జిల్లా కార్యదర్శి జవహర్‌లాల్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, మద్దిలేటి, కరుణానిధి, మూర్తి, లక్ష్మన్న, రమణ, శివన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## జెఏసి ధర్నా విజయవంతం



డిసెంబర్ 28న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెఏసి ఆధ్వర్యంలో 10 డిమాండ్ల సాధనకై ధర్నా నిర్వహించబడినది. జిల్లా జెఏసి అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు అనేక వాగ్దానాలు చేశాయి. కాని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదన్నారు. 10 సం॥లనుంచి ఉన్న సమస్యలు అలాగే వున్నాయి. కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ సిపిఎస్ విధానాన్ని తెచ్చారు. సిపిఎస్ పై కమిటీ వేయడానికి కాలయాపన కోసమేన న్నారు. తమిళనాడులో కమిటీ అతీగతీ లేదన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రద్దు చేసిన విధంగా చేయాలని, మన ముఖ్యమంత్రి సిపిఎస్‌ని రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నా నన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ రెండు డిఏలు వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ సమస్యలను తీర్చకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని, సమ్మెకు వెళతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్ర బాబు, అసోసియేట్ అధ్యక్షులు గోవిందరాజులు, సరళ, కోశాధికారి సాయినాథ్‌బాబు, కార్యదర్శులు నాగేంద్ర, వెంకట్రామిరెడ్డి, రామప్ప చౌదరి, రఘురామయ్య, మాలింగప్ప, ప్రమీల, అశ్వతప్ప, మోహన్ బాబు, రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటీశ్వరప్ప, ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# జిఓ 132 రద్దు చేయాలి

## మాజీ శాసన సభ్యులు సున్నం రాజయ్య డిమాండ్

యుటియఫ్ జిల్లా కమిటీ పిలుపుమేరకు యుటియఫ్ విలీన మండలాల కమిటీల ఆధ్వర్యంలో డిసెంబర్ 12న సంఘం కార్యాలయం నుండి భారీ ర్యాలీ చింతూరు ఐటిడిఏ కార్యాలయం వరకు జరిగింది. ప్రధానగేటువద్ద భారీగా తరలివచ్చిన ఉపాధ్యాయులు 3 గం॥ల పాటు ధర్నాను కొనసాగించారు. అనంతరం జరిగిన సమావేశానికి యుటియఫ్ చింతూరు మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ దొర అధ్యక్షత వహించారు.

యుటియఫ్ సబ్ కమిటీ కన్వీనర్ యు.వెంకటనారాయణ ధర్నాను ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ తీసుకొచ్చిన ఉత్తర్వుల వల్ల ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన మండిపడ్డారు.

ధర్నానుద్దేశించి మాజీ శాసన సభ్యులు సున్నంరాజయ్య మాట్లాడుతూ జిఓ 132 వల్ల గిరిజన ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నారని, ప్రధానోపాధ్యాయులకున్న డ్రాయింగ్ అధికారాలను తగ్గించడమంటే జాతి వివక్షత చూపించడమేనని అందున ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జిఓ నం.132ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పోరాటానికి రాజామహేంద్రవరం జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావులు మాట్లాడుతూ గిరిజన విద్యారంగాన్ని విచ్ఛిన్నంచేసే విధంగా ఉన్న జిఓ 132ను రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ధర్నా కార్యక్రమానికి విలీన మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ప్రభాకర్, బి.వి.ప్రసాద్, కె.భాస్కర్, కె.శ్రీనివాస్, యం.భీమయ్య, ఎన్.జగవన్, యుటియఫ్ నాయకులు పి.నాగేశ్వర రావు, కె. బ్రహ్మయ్య, బి.ముత్తయ్య, కె.భీమయ్య, పి.రాజారావు, టి.వెంకటయ్య, యం.మాలయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎస్.అభయ్, పి. లలిత, ఎం.విజయ, శారద, ఎస్.బాబూరావు, సుహాశిని, వరలక్ష్మి, శ్రీలత తదితరులు నాయకత్వం వహించారు.

**వి.ఆర్.పురం :** డిసెంబర్ 12వ తేదీన జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. వి.ఆర్.పురం మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.భీమయ్య, ఎన్.జగదీష్, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై 132 జిఓ రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఎంఇఓకి వినతి పత్రం సమర్పించారు.

**రంపచోడవరం :** డిసెంబర్ 14వ తేదీన ఐటిడిఏ, రంపచోడవరం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ప్రారంభించిన సీనియర్ నాయకులు జయరాజ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయగౌరి మాట్లాడుతూ 132 జిఓ రద్దయ్యేవరకు పోరాట స్ఫూర్తితో ఉద్యమిం చాలన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఇ.శ్రీమణి, కె.ఆదిరెడ్డి, కె.కృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.ప్రసాద్ బాబు, జిల్లా ఆడిట్ కన్వీనర్ టి.జె. వాషింగ్టన్ ప్రసంగించారు.

అనంతరం ఐటిడిఏ కార్యాలయం నుండి రంపచోడవరం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఏ, ప్రాజెక్ట్ అధికారి వారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.విల్సన్‌బాబు, కుటుంబసంక్షేమ పథకం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విశ్వరాజ్, ఏజెన్సీ బాధ్యులు కృష్ణారెడ్డి, కె.సూరిబాబు, పి.రాంబాబు, మనోహర్, ఎస్.రాజబాబు, నాగన్నదొర, బి.వెంకటలక్ష్మి, ఎ.గాంధీ రెడ్డి, ఎం.సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**మారెడు మల్లి :** మండల వనరుల కేంద్రం వద్ద జిల్లా కార్యదర్శి కె.ఆదిరెడ్డి, మండలశాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతిపత్రాన్ని సమర్పించారు.

**గంగవరం (ఏ) :** జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, మండలశాఖ బాధ్యులు కె.రాంబాబు, పి.రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో ఎంఆర్‌సి వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతిపత్రాన్ని సమర్పించారు.

**అడ్డతీగల :** రాష్ట్ర కౌన్సిలర్ వై.గవర్రాజు, మండలశాఖ అధ్యక్షులు తేజోరావుల ఆధ్వర్యంలో ఎంఆర్‌సి వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతిపత్రాన్ని సమర్పించారు.

**రాజవొమ్మంగి :** మండలశాఖ ప్రధాన బాధ్యులు మనోహర్, రాజబాబుల ఆధ్వర్యంలో ఎంఆర్‌సి వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతపత్రాన్ని సమర్పించారు.

**కూనవరం :** మండలశాఖ ప్రధాన బాధ్యులు పి.కన్నారావు, కె.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎంఆర్‌సిల వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతి పత్రాన్ని సమర్పించారు.

**ఎటపాక :** మండలశాఖ ప్రధాన బాధ్యులు కె.ప్రభాకర్, బి.వి. ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఎంఆర్‌సి వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతిపత్రాన్ని సమర్పించారు.

**ప్రతిపాడు :** సబ్‌ప్లాన్‌లో ఉన్న ఐటిడిఏ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపునకు అవరోధంగా ఉన్న జిఓ 132ను రద్దు చేయాలని మండల శాఖ ప్రధాన బాధ్యులు సుంకర శ్రీనివాస్, సిహెచ్‌ఎల్ గణేష్‌ల ఆధ్వర్యంలో ఎంఆర్‌సి వద్ద నిరసన తెలియజేసి ఎంఇఓకు వినతి పత్రాన్ని సమర్పించారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

**జనవరి 8,9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి**



శ్రీకాకుళం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన డిసెంబర్ 20న జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉద్యోగులకు ఇంటీరియం రిలీఫ్ (ఐ.ఆర్) ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగు లను రెగ్యులర్ చెయ్యాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యాలని, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల ఐక్యవేదిక (జెఏసి) పిలుపుమేరకు జరుగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దును డిమాండ్ చేస్తూ జనవరి 8,9 తేదీలలో దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెడుతూ తిత్లీ తుఫాను కారణంగా పాడైన పాఠశాలల పునర్మించాలని, ఉపాధ్యాయులకు సిసిఎల్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, ఎం.వాగ్దేవి, పి.ధర్మారావు, దండు ప్రకాశరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, జిల్లా సహాధ్యక్షులు లండ బాబురావు, బి.ధనలక్ష్మి, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా నాయకులు కుప్పిలి కామేశ్వరరావు, బి.చిట్టిబాబు, వై.ఉమాశంకర్, కె.వి.శ్రీరామమూర్తి, ఎల్.వి.చలం, జి.శ్రీరంగనాయకులు, టి.వైకుంఠరావు, జి.శారద, జి.సత్యవతి, పి.వాసు, ఎం.పైడిరాజు, జె.చిన్నబాబు, ఎస్.చంద్రశేఖర్, బి.రవి కుమార్, జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.మాధవరావులు చర్చలలో పాల్గొన్నారు.

**మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరుబాట**

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా కమిటీ సమావేశం డిసెంబర్ 30న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మరియు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్.కిషోర్‌కుమార్ పాల్గొని మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు యుటియఫ్ పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో వున్న రణస్థలం, భామిని, పోలాకి ఉపాధ్యాయుల పెండింగ్ సర్వీసు క్రమబద్ధీకరించాలని, సిఎఫ్ఎంఎస్ విధానంలో సకాలంలో బిల్లులు ట్రెజరీకి చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని, మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రెగ్యులర్, గెస్ట్, పొరుగుసేవల, బాలికా వసతి గృహాల సిబ్బంది జీతాలు సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు.



మోడల్ స్కూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని ఎమ్మెల్సీ కమిటీ సిఫార్సులు అమలు చేసి 010 పద్దు జీతాలు, సర్వీసు నిబంధనలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో జనవరి నెలలో జరిగే పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుంట లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి బడగల సురేష్, ట్రెజరర్ పట్టురాజు, వైస్ ప్రెసిడెంట్ పి.లక్ష్మునాయుడు, రత్నకుమారి, ఆర్.మోహన్‌రావు, భవాని, వసుదారాణి, ఉషారాణి, నీలయ్య పాల్గొన్నారు.

**అఖిలభారత సమ్మెను జయప్రదం చేయండి**



డిసెంబర్ 30న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్లతో జనవరి 8,9 తేదీలలో జరుగు అఖిలభారత సమ్మెను విజయవంతం చేయాలని, జనవరి 8న తాలూకా కేంద్రాలలో ర్యాలీ ఎంఆర్ఓ కార్యాలయాల వద్ద ధర్నాలు, జనవరి 9న జిల్లా కేంద్రంలో ర్యాలీ సభలను పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు, ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామ మూర్తి, మహిళా నివేదికను జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, ఐక్య ఉపాధ్యాయ నివేదికను కన్వీనర్ నడిమింటి అప్పలనాయుడు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సంపతిరావు కిషోర్ కుమార్ ప్రవేశ పెట్టారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అప్పారావు, రెడ్డి మోహనరావులు ప్రసంగిస్తూ జనవరి 6న డిఎస్‌సి మోడల్ పరీక్షను పది కేంద్రాలలో నిర్వహిస్తున్నామని డిఎస్‌సి అభ్యర్థులు యుటియఫ్ స్థానిక నాయకులను సంప్రదించి వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వాగ్దేవి, పి.ధర్మారావు, దండు ప్రకాశరావు, జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావులు సందేశాలిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు వై.ఉమాశంకర్, కె.చంద్ర రావు, ఎం.పైడిరాజు, బి.రవికుమార్, జి.శ్రీరంగనాయకులు, జి. మాధవరావు, ఎస్.చంద్రశేఖర్, ఆర్.దమయంతి, పి.పద్మశ్రీ, ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.మహేష్, కె.వి.డి.ప్రసాద్ అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## విజయవంతమైన డిఎస్‌సి క్లాసులు



**కాకినాడ :** డిసెంబర్ 8,9,10వ తేదీలలో కాకినాడ యుటియఫ్ హోమ్‌లో నిర్వహించబడినాయి. యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు క్లాసులను ప్రారంభిస్తూ పట్టుదల, ఏకాగ్రతతో అభ్యర్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, అసోసియేషట్ అధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు కె.వి.వి. నాగేశ్వరరావు, పి.వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో క్లాసులు నిర్వహించారు. ఈ క్లాసులు ఉపయుక్తంగా ఉన్నాయని హాజరైన అభ్యర్థులు అభిప్రాయపడ్డారు.

**రాజమండ్రి :** డిసెంబర్ 8,9,10 తేదీలలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.సరోజినిదేవి, బి.ఆంజనేయుల ఆధ్వర్యంలో నిర్వహించబడినాయి. క్లాసులను ప్రారంభించిన ఉద్యమ సీనియర్ నాయకులు పి.పుల్లయ్య మాట్లాడుతూ యుటియఫ్ నిర్వహించిన క్లాసుల ద్వారా అనేకమంది ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారన్నారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ నిపుణులైన టీచర్లచే ఈ క్లాసులు నిర్వహించబడుతున్నాయన్నారు.

**అమలాపురం :** డిసెంబర్ 8,9,10 తేదీలలో అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు జరిగాయి. సీనియర్ నాయకులు డి.శ్రీరామమూర్తి క్లాసులను ప్రారంభించారు. యుటియఫ్ జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్‌లు నిర్వహించారు. ముగింపు సమావేశానికి యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు హాజరైనారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

**వి.ఆర్.పురం :** యు.టి.యఫ్ వి.ఆర్.పురం మండల కమిటీ సమావేశం ఆశ్రమ ఉన్నత పాఠశాల సున్నంవారిగూడెంలో మండల అధ్యక్షులు మచ్చా భీమయ్య అధ్యక్షతన డిసెంబర్ 21న జరిగింది.

మండల కమిటీ సమావేశానికి యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి సోడే నాగేశ్వరరావు హాజరై,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకొచ్చిన దుర్మార్గమైన జీ.ఓ.నెం.132వలన గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం స్పందించి వెంటనే జి.ఓ.ను రద్దు చేసి, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. యు.టి.యఫ్ మండల ప్రధాన కార్యదర్శి నూనె జగదీశ్ మాట్లాడుతూ జి.ఓ.నెం.40 ప్రకారమే గిరిజన సం క్షేమ శాఖలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులకు జీతాలు చేయుటకు డ్రాయింగ్ అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో బి.విజయ్ కుమార్, యన్.రామకృష్ణ, యస్.అజయ్ కుమార్, కె.వెంకటేశ్వరావు, యన్.ప్రసాద్, యస్. వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ సామాజిక స్పృహకు నిలువెత్తు నిదర్శనం కుటుంబ సంక్షేమ పథకం



**రాజవొమ్మంగి :** రాజవొమ్మంగి ఎంఆర్‌సి నందు దివంగత కచ్చా డేవిడ్ నిర్మల జయపాల్ కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథకం సంఘీభావ విరాళం రూ.2,50,000/- లు చెక్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, ఉపాధ్యక్షులు కె.వి.ప్రసాద్‌లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఎ.షరీఫ్, ఎస్.రాజబాబు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, రాజవొమ్మంగి మండలశాఖ అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**రాయవరం :** డిసెంబర్ 12వ తేదీన రాయవరం మండలం సోమేశ్వరంనందు దివంగత కర్రి సూర్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథకం సంఘీభావ విరాళం రూ. 2,50,000/-లు చెక్ ఇవ్వడం జరిగింది. యుటియఫ్ పూర్వ రాష్ట్ర

అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా గౌరవాధ్యక్షులు గారా చిట్టిబాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఆర్.సి. మోహన్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కె.గోపాలకృష్ణారెడ్డి, రాయవరం మండలశాఖ బాధ్యులు విజయ్‌కుమార్, జి.మునిరెడ్డి, కె.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డతీగల :** డిసెంబర్ 29న అడ్డతీగల ఎంఆర్‌సి కార్యాలయంలో దివంగత చిలుకువీర వెంకట సత్యనారాయణ, కుంట్రు మాణిక్యం కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథకం సంఘీభావ విరాళం చెక్కును ఇవ్వడం జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు కుటుంబ సంక్షేమ పథకం జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ ఎస్.రాజబాబు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ వై.గవర్రాజు, అడ్డతీగల ఎంఇఓ వై.మల్లేశ్వర రావు, అడ్డతీగల మండల శాఖ బాధ్యులు బి.తేజోరావు, నూకరాజు, చిన్నారావు, నాగప్రసాద్, కమలరత్నం, పి.బాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఉభయ జిల్లాల ఆఫీస్ బేరర్స్ సమావేశం




డిసెంబర్ 30న కృష్ణా-గుంటూరు జిల్లాల ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని కలిపి నిర్వహించడం జరిగింది. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఈ ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు కుమారుని వివాహ రిసెప్షన్‌కు వేదికగా ఉన్న సిద్ధార్ధ కాలేజీ ఆడిటోరియంలోనే ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్, సావిత్రీబాయిపూలే ఎజెండాగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు నెలల కాలం పూర్తిగా ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి పెట్టాలని, బూత్ లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని, ఓటర్లందరిని కలిసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఓటర్ల జాబితా విడుదలకాగానే ప్రాంతాల వారీగా దానిని విడగొట్టుకొని, సులభంగా అందరినీ కలసేలా ప్లానింగ్ చేసుకోవాలని అన్నారు.

పిడిఎఫ్ అభ్యర్ధి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఓటర్లను గుర్తించడం రెగ్యులర్‌గా వారితో సంబంధాలను కలిగి ఉండడం, ఇంకా అర్హులైఉండి ఓటులేని వారిని గుర్తించి వారిచేత జనవరి 10నుండి 31వరకు ఇచ్చిన గడువులోపు దరఖాస్తు చేయించడం లాంటివి చేయాలని సూచించారు.

రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించి మాట్లాడుతూ ఐక్యఉపాధ్యా పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎల్.మల్లేశ్వరరావు ప్రతికా క్యాంపెయిన్ గురించి సూచనలు చేశారు. రాబోయే కాలంలో ప్రతి మండలంలో సభ్యత్వంలో 50శాతానికి తగ్గకుండా పత్రికలను చేర్పించాలని సూచించారు. ఈ ఆఫీస్ బేర్లర్స్ సమావేశంలో కృష్ణా జిల్లా ఆఫీస్ బేరర్స్‌తోపాటు గుంటూరు నుంచి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగేమల్లేశ్వరరావు, గౌకవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు జి.విజయసారధి, బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి. జగీష్ కుంఆర్, జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

### డిఎస్‌సి అవగాహన తరగతి

**మాచర్ల :** యుటియఫ్ మాచర్ల మండలశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 23న వికాస్ డిగ్రీ కళాశాలల్లో డిఎస్‌సి అభ్యర్థులకు అవగాహన తరగతి నిర్వహించారు. ఈ సమావేశానికి యుటియఫ్ మండల అధ్యక్షుడు పి.రామారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు రామకోటయ్య అభ్యర్థులకు కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చినారు. ఎస్.కె.బి.ఆర్.డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ కె.శ్రీనివాసరావు కరెంట్ ఎఫైర్స్ మరియు జి.కె.విషయము లపైన పరీక్ష ప్రిపేర్ పైన అవగాహన కల్పించారు.

జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు మాట్లాడుతూ యుటియఫ్ 1994 నుండి డిఎస్‌సి వ్రాయు వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ వి.జె.ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ పరీక్షలు వ్రాయువారు ప్రణాళిక ప్రకారం చదివితే ఫలితం వుంటుందని అన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావుచే తయారు చేయబడిన జి.కె. మరియు కరెంట్ ఎఫైర్స్ మెటీరియల్ డిఎస్‌సి అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కె.గాలబ్‌సాహూ, ఎ.నాసర్‌రెడ్డి, జె.వి.కె.ఎస్. ప్రసాద్, వెల్దుర్తి యుటియఫ్ సహాధ్యక్షురాలు ఎస్.కె. అయోషా సుల్తానా, కె.కోటేశ్వరరావు, రామకృష్ణ, మారుతీరావు, నాగేశ్వర నాయక్, ఎస్.కె.నసీర్, డి.ఏడుకొండలు, శ్యామనాయక్ తదితరులు హాజరైనారు.

**ప్రకాశం జిల్లా**

### ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, 34% ఐ.ఆర్.వెంటనే ప్రకటించాలని, బకాయి ఉన్న రెండు విడతల డిఏ లను ప్రకటించాలని యుటియఫ్ కోశాధికారి కె.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటియఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం డిసెంబర్ 30న జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి కె.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని కమిటీతో సంబంధం లేకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి సిపిఎస్ రద్దు చేయాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హెల్త్‌కార్డుల అమలులో చాలా లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాలని కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, మోడల్ ఉపాధ్యాయుల సమస్యలను చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, బి.లక్ష్మీనారాయణ, జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు, పి.రాజ సులోచన, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ, టి.నారాయణరావులు ఉపన్యసించారు.

**నెల్లూరు జిల్లా**

### జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం



జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్లు మరియు రాష్ట్ర కౌన్సిలర్ల సమావేశం డిసెంబర్ 16న జరిగింది. రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి సూచనల మేరకు రాష్ట్ర సంఘం ఇచ్చిన కర్తవ్యాలను జయప్రదం చేయడానికి ప్రణాళిక రూపొందించుకోవడంపాటు ప్రతి సమావేశం లో పని సమీక్ష చేసుకోవాలని తీర్మానించడమైనది. పని విభజనతో పాటు భవిష్యత్ కర్తవ్యాలను ఆమోదించడమైనది. ఈ సమావేశంలో భవిష్యత్ కర్తవ్యాలను ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు ప్రతిపాదించగా జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు చర్చల్లో పాల్గొని అభిప్రాయాలు తెలియజేసిరి.

### అవగాహన శిక్షణ - తయారీ కార్యక్రమం



**చేజర్ల :** పెంచలకోనలో యుటియఫ్ చేజర్ల మండలశాఖ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ లెర్నింగ్ మెటీరియల్ మరియు సాంకేతికతలపై అవగాహన శిక్షణ మరియు తయారీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల ఉపాధ్యాయులతోపాటు కలువాయి, పొదలకూరు, చిట్టమూరు, వింజమూరు, రాపూరు మండల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు కృత్యాధార బోధన చేయుట, బోధనాభ్యసన పరికరాలు తయారీ గురించిన అవగాహన వంటి విషయాలపై వివరించడం జరిగింది. టి.వి.ద్వారా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం ఎలా వినియోగించి బోధన ఎలా చేయాలో ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చేజర్ల మండల యుటియఫ్ శాఖ ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షణీయ మనీ, రాష్ట్రస్థాయిలో కూడా ఇలాగే ఉపాధ్యాయులకు ఉత్సాహం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే విధంగా యుటియఫ్ మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోని పిల్లలకు చదవడం, రాయడం వంటివాటిపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు.

రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రవిబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో చేజర్ల మండల యుటియఫ్ భవనంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, చేజర్ల మండల యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఆర్.వి.క్రిష్ణారెడ్డి, బుజ్జయ్య, నరహరి, రమణయ్య, వెంకటేశ్వర్లు, కలువాయి మండల ప్రధానకార్యదర్శి వి.శ్రీనివాసులు, సుధాకర్, ఓబులేసు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### మధ్యంతర భృతి 34% ప్రకటించాలి



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పే రివిజన్ కమీషన్ రిపోర్టు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో 01.07.2018 నుండి వర్తించే విధంగా ఇంటీరియమ్ రిలీఫ్ (ఐ.ఆర్.) ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 24న చిత్తూరు యుటియఫ్ కార్యాలయంలో జరిగిన ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికలకోడ్ వచ్చే సందర్భంలో మధ్యంతర భృతి, అడ్‌హాక్ పద్ధతిలో అన్ని కేటగిరీలలో ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని కోరారు. రూ. 398/- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లకు 122 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలుకట్టి, ఇప్పుడు తాత్సారం చేయటం, న్యాయ సమ్మతం కాదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దగ్గర మెడికల్ రీయింబర్స్‌మెంట్ కోసం సంబంధించిన బిల్లులను కొర్రీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరిగే జెఏసి ధర్నా ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘ గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రవిప్రకాష్, డి.నిర్మల, ట్రెజరర్ రమేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమశేఖర్‌నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్.సోమచంద్రారెడ్డి, కార్యదర్శులు పి.సుధాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, సి.పి.ప్రకాష్, సుధాకర్ నాయుడు, పద్మజ, శ్రీదేవి, హేమలత, యువరాణి, జ్ఞానప్రసూన, మధు, ఎస్‌పి బాషా, జగన్ మోహన్‌రెడ్డి, దామోదర్‌శెట్టి, వెంకట్రమణ, రామచంద్రయ్య, మణిగండన్, జి.సి.కె.ప్రసాద్, ఎన్.చంద్రారెడ్డి, మునిరత్నం పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## కలెక్టరేట్‌ల వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి



రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు డిసెంబర్ 28న అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌ల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ కోరారు. డిసెంబర్ 16న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండు విడతల డిఏని, మధ్యంతర భృతిని (ఐ.ఆర్.)ను ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, అలాగే సిపిఎస్ రద్దు కొరకు తీవ్రస్థాయిలో అనేక ఉద్యమాలు జరిగినా రద్దు చేయకుండా, కాలయాపన కమిటీలు వేయడాన్ని నిరసిస్తూ జెఏసి ఆధ్వర్యంలో డిసెంబర్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కల్గించాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, ఎస్.జాబీర్ మరియు జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్యమేరి, గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు జయ రామయ్య, మాధవి, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, చెరుకూరి శ్రీనివాసులు, రవికుమార్, మస్తానయ్య, అశోక్‌కుమార్, చెంగల్ రాజు, సి.వి.రమణ, షకీలా తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే కుట్ర




**ఆదోని :** ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రపన్నిందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ఆరోపించారు. డిసెంబర్ 16న నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో విద్య – ప్రస్తుత పరిణామాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రభుత్వం వివిధ రకాల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ విద్య నాణ్యత లేకుండా చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎస్‌జిటి పోస్టులను రద్దు చేసిందన్నారు. ఒక నియోజకవర్గానికి ఒక డిప్యూటి ఈవో పోస్టును ఇచ్చే క్రమంలో 3 ఎస్‌జిటి పోస్టులను రద్దు చేశారన్నారు. పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసినా పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందన్నారు. జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప, ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, యెహోషువా, హనుమంతు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## మోడల్ డిఎస్‌సి టెస్ట్ నిర్వహణ



**అనంతపురం :** యుటియఫ్ మరియు డి.వై.ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 16న అనంతపురం నగరంలోని 4 కేంద్రాలలో దాదాపుగా 3000మంది విద్యార్థులకు మోడల్ డిఎస్‌సి టెస్ట్ ఉచిత గ్రాండ్ టెస్ట్ నిర్వహించబడినది. ప్రశ్నాపత్రాలను అనంత పురం జిల్లా డిఇఓ జనార్ధనా చార్యులు మరియు డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బాలకాశిలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, డిఎస్‌పి వెంకట్రావ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామిలు హాజరైనారు.

ప్రారంభ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ మోడల్ టెస్ట్ వ్రాస్తున్న వారందరికి అభినందనలు తెల్పుతూ, ఉపాధ్యాయులు అయిన తర్వాత విద్యార్థులకు చక్కగా భోదిస్తూ, సామాజిక స్పృహతో సమాజంపట్ల కూడా అవగాహన కలిగి వుండి ఉత్తమ ఉపాధ్యాయులు కావాలని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ 23వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు వున్నప్పటికి 7,729 ఖాళీలను మాత్రమే డిఎస్‌సి కి చూపడం దుర్మార్గమైన చర్య అని అన్ని ఖాళీలు డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిరుద్యోగ డిఇడి, బిఇడి చేసి అభ్యర్థుల సంఖ్య ఎక్కువ వున్నందున ఖాళీలను తక్షణమే పెంచితే మరింతమందికి ఉపాధ్యాయ పోస్టులు దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్ కుమార్, ఓబులేసు, సుబ్బరాయుడు, మహబూబ్‌ఖాన్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ ఆవిష్కరణలు

**తూర్పుగోదావరి జిల్లా**

### స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన నగర మేయర్




**రాజమహేంద్రవరం :** ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నగర మేయర్ పంతం రజనీశేష సాయి ఆశాభావం వ్యక్తం చేశారు. యుటియఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకోసం తయారుచేయబడిన మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాన్ని మేయర్ డిసెంబర్ 27న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిష్ఠాతులైన ఉపాధ్యాయులతో, ప్రతీ సంవత్సరం ఇలాంటి మెటీరియల్‌ను తయారుచేయం ముదా వహం అని, యుటియఫ్ నాయకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ షరీఫ్, జిల్లా కార్యదర్శులు బి.ఆంజనేయులు, గోవింద్, ప్రకాష్, రాజమహేంద్ర వరం నగర శాఖ అధ్యక్షులు సిహెచ్ ఆశీర్వాదం, సహాధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఈ.బాలసుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### పదవ తరగతి మోడల్ పేపర్లు ఆవిష్కరణ



**తణుకు :** పదవ తరగతి విద్యార్థుల సౌలభ్యం కోసం యుటియఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను రూపొందించి అందజేయడం అభినందనీయమని తణుకు జెడ్పీ బాలుర హైస్కూలు హెచ్ఎం బందెల శ్రీకాళహస్తీశ్వరుడు పేర్కొన్నారు. డిసెంబర్ 30న పాఠశాలలో ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్, యుటియఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి టిజె జయకుమార్ మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలంతా విద్యార్థుల నిరంతర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వరలక్ష్మి, చీలిరాజు, సహాధ్యక్షురాలు కె.మాధవి, ఎ.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం.దేవ దత్తం, వి.నిర్మల, జె.రవి, కె.జాన్ గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు బహూకరణ

**రెడ్డిగూడెం** మండల యుటియఫ్ శాఖ మరియు ఎం.ఎన్.ఆర్. ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో రెడ్డిగూడెం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యుటియఫ్ ప్రచురించిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ 450 అందజయేటం జరిగింది. డిసెంబర్ 31న రెడ్డిగూడెం హైస్కూల్ నందు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయుట జరిగింది. ఎం.ఎన్.ఆర్. ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యనభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. మండల పరిధిలోని నాగులూరు, కూనపరాజు పర్వ, రెడ్డిగూడెం, కుదప హైస్కూళ్ళు మద్దులపర్వ, రంగాపురం రెసిడెన్షియల్ పాఠశాలలు రంగాపురం కె.జి.బి.వి. పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది.




ఈ కార్యక్రమంలో యుటియఫ్ కృష్ణా జిల్లా శాఖ గౌరవాధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.సిహెచ్.వి.సూర్య నారాయణ, రెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు టి.బాల భాస్కరరావు, ఎం.తిరుపతిరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెడ్డిగూడెం ఎంపిపి టి.నారాయణరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కె.విజయబాబు, రెడ్డిగూడెం జెడ్‌పిటిసి పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### పదవ తరగతి మాదిరి ప్రశ్నాపత్రాలు ఆవిష్కరణ




మార్చిలో జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో వుంచుకొని విద్యార్థులకు ఎంతో ఉపయోగార్థమైన మాదిరి ప్రశ్నా పత్రాల పుస్తకాలను యుటియఫ్ ప్రచురించిందని రాష్ట్ర కార్యదర్శి బత్తల లక్ష్మీరాజ అన్నారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా ప్రభుత్వ విద్యా రంగం, విద్యార్థినీ విద్యార్థుల చదువుల పట్ల కూడా ప్రత్యేక చొరవ తీసుకొని వారి అభివృద్ధి కొరకు అహర్నిసలు కృషి చేస్తోందని తెలిపారు. ఆంగ్లం, తెలుగు బోధనా మాధ్యమాల్లో ఐక్యఉపాధ్యాయ ప్రచురణల ద్వారా ముద్రించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, ఎస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు పాళెం మహేష్‌బాబు, మస్తానయ్య, మురళి, రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### మోడల్ టెస్ట్ పేపర్లు విడుదల



కర్నూలు జిల్లా శాఖ అధ్వర్యంలో కర్నూలు జిల్లా విద్యాధికారి తాహేరా సుల్తానాచే ఎస్ఎస్ సి-2019 మోడల్ పేపర్లను డిసెంబర్ 21న ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.సురేష్ కుమార్, యన్.నాగమణి మరియు జిల్లా నాయకులు జె.యల్లప్ప, జె.సుధాకర్, ఎ.యం.డి.రఫిక్, జి.హేమంత్ కుమార్, ఎ.టి.తిమ్మన్న, యస్.యం.జయరాజు తదితరులు పాల్గొన్నారు.

### విద్యాభివృద్ధికి యుటియఫ్ కృషి అభినందనీయం



**ప్యాపిలి :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా విద్యాభివృద్ధికి కూడా యుటియఫ్ కృషి అభినందనీయం అని ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైమున్నిసా బేగం తెలిపారు. ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, శాంతిప్రియలు పదవ తరగతి తెలుగు మీడియం మోడల్ ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. విద్యార్థులు సంవత్సర కాలంలో తాము చదివిన పాఠాలను పునర్విమర్శ చేసుకోవడంతో పాటు ప్రశ్నా పత్రంపై ఒక చక్కటి అవగాహన కలిగి ఉత్తీర్ణత శాతం పెరగడానికి ఇవి ఎంతగానో దోహద పడతాయని, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా యుటియఫ్ ప్యాపిలి మండలశాఖ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఇందుమతి, శిరీష, లోకేశ్వరి, సుధాపరిమళ, శ్రీధర్ రాజు, ఆర్థిక కార్యదర్శి మోహన్, నెల్లూరప్ప, శాంతికుమార్, సర్వజ్ఞ మూర్తి పాల్గొన్నారు.

### పదో తరగతి మోడల్ పేపర్లు ఆవిష్కరణ

**ఎమ్మిగనూరు :** యుటియఫ్ రాష్ట్ర అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, సీనియర్ పాఠశాల సహాయకులు బి.జి. మాదన్నలు ఆవిష్కరించారు. డిసెంబర్ 30న స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యల్లప్ప

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



**కాశీబుగ్గ :** తిత్లీ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యుటియఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూ.70వేలు విలువైన మోడల్ టెస్ట్ పేపర్లను డిసెంబర్ 20న ఉచితంగా పంపిణీ చేశారు.

పలాస మండలం రంగోయి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా కష్టాకాలంలో ఉన్నప్పుడు ప్రజలకు సాయపడాలని పిలుపునిచ్చారు. విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలన్నారు. మండల విద్యాశాఖాధికారి జె. కృష్ణంరాజు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో యుటియఫ్ అధ్యక్ష కార్యదర్శులు పి.అప్పారావు, రెడ్డి మోహన్ రావు, చౌదరి రవీంద్ర, ప్రధానకార్యదర్శి లఖినాన వెంకటాచలం, కోదండ రావు, జి.సత్యవతి, బల్ల చిట్టిబాబు, ఎస్.కిశోర్‌కుమార్, పలాస యుటియఫ్ ప్రధాన కార్యదర్శి కె.రమేష్, బత్తిని ఓంకార్, ఢిల్లేశ్వర రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యలో పదో తరగతి పబ్లిక్ పరీక్ష కనీస విద్యార్హతగా విద్యార్థుల జీవితాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు.



ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్నత సాధించేందుకు అటు విద్యా ర్థులకు ఇటు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా గత 20సం॥లుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ మోడల్ పేపర్లు ప్రభుత్వ పాఠశాలల్లోని మెరుగైన ఫలితాలు సాధించడంలో ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో మల్లిఖార్జున, విరుపాక్షి, సంపత్, ప్రసాద్, గోపాల్, రమేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలు

## కృష్ణా జిల్లా

### డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**కలిదిండి :** యుటియఫ్-2019 డైరీ, క్యాలెండర్, ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ డిసెంబర్ 28న కలిదిండి యుటియఫ్ కార్యాలయం లో యూనియన్ నాయకులు ఆవిష్కరించి హర్షం వ్యక్తం చేశారు. 2019లో మరింత మెరుగైన సేవలు, లక్ష్యసాధనపై పోరాటం చేయాలని తీర్మానించారు. మండల అధ్యక్షుడు కె.సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధానకార్యదర్శి ఎ.మధుబాబు, జిల్లా కార్యదర్శి పివి సాగర్‌బాబు, భోగేశ్వరరావు, రాజ్‌మోహన్, రామాంజ నేయులు, కపర్ది శ్రీనివాస్, సరిత, రంగ నాయకులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కైకలూరు :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ ద్వారా ప్రచురించిన పదవ తరగతి మోడల్ పేపర్స్, నూతన సంవత్సర క్యాలెండర్ ను డిసెంబర్ 21న కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్, అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు లోయ రంగారావు,జిల్లా కార్యదర్శి సిహెచ్ వరలక్ష్మి, సీనియర్ కార్యకర్తలు ఏసురత్నం, బిజె ప్రభాకరరావు, కార్యదర్శి అనసూయ, ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ, విఠల్ కుమారి, సోదర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు రవిశంకర్ మాట్లాడుతూ దాతల సహకారంతో పిల్లలందరికీ 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ ఇప్పించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

## గుంటూరు జిల్లా

### జిల్లా విద్యాశాఖాధికారిచే 2019 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

యుటియఫ్ సంఘంచే ప్రచురించబడిన 2019 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్, జిఓ పుస్తకాలను గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.ఎస్.గంగాభవానిచే డిసెంబర్ 24న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ యుటియఫ్ ప్రచురణలు ప్రత్యేకించి, డైరీ, జిఓ పుస్తకాలు ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, సంవత్సరం మొత్తం వచ్చిన జిఓలన్నీ కలిపి ఒక పుస్తకంగా ముద్రించడం చాలా శ్రమతో కూడుకున్న పని అని, ఇది అన్ని వర్గాల ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కరదీపిక యుటియఫ్ డైరీ అని, అన్ని వర్గాల ఉద్యోగులు యుటియఫ్ డైరీని ఆదరించడమే దీనికి నిదర్శనమని, కాలానుగుణంగా అవసరమైన అనేక మార్పులు డైరీ రూపకల్పన సమయంలో ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు.



రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు చేయడం జరుగుతుందని, డైరీ, ఎస్ఎస్సి మోడల్ పేపర్లు విద్యార్థుల, ఉపా ధ్యాయుల ఆదరణ పొందుతున్నాయని, వీటిని చాలా తక్కువ ధరకు అందించడం జరుగుతుందని చెప్పారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలా బేగం, జి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, సిహెచ్.ఆదినారాయణ, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభూజీ, ఎ.ఎల్.శివపార్వతి పాల్గొన్నారు.

### యుటియఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**మాచర్ల :** 2019 యుటియఫ్ డైరీ మరియు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పిన్నెల్ల రామకృష్ణారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుటియఫ్ డైరీ ఉపాధ్యా యులకు వృత్తిపరంగా కావలసిన సమాచారం పొందుపరచారని,

ఉపాధ్యాయులందరికి ఇవి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను ముందుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. నాగరాజు మాట్లాడుతూ ఐ.ఆర్. మరియు రెండు డిఏలు వెంటనే ప్రకటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కె.గాలిబ్‌సాహెబ్, వి.జె. ప్రాంక్లిన్, ఏ.వాసన్‌రెడ్డి, పి.రామారావు, జె.వి.కె.ఎస్.ప్రసాద్, నాగేష్ నాయక్, ఎస్.కె.నసీర్, అలీముస్తాఫా, ఆయోషా సుల్తానా, కోటేశ్వర రావు, రామకృష్ణ, ప్రసాద్, శ్రీనివాసరావు, రమేష్, డి.ఏడుకొండలు, చౌక్లానాయక్, ఎస్.కె.ఖాదర్‌అలి, మారుతీరావు, కె.వి.నాగార్జున రాజు, పి.మల్లిఖార్జున రావు, టి.గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాకెట్ డైరీ ఆవిష్కరణ



యుటియఫ్ మాచర్లశాఖ రూపొందించిన పాకెట్ డైరీని మాచర్ల మండల విద్యాశాఖాధికారి వేముల నాగయ్య ఆవిష్కరించారు. దీనిలో ఉపాధ్యాయుల ఫోన్ నెంబర్లు, సర్వీసు నిబంధనలు తదితర ఉపాధ్యాయులకు బాగా ఉపయోగపడతాయని అభినందించారు. ఈ కార్యక్రంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు, స్టేట్ కౌన్సిలర్ షేక్ గాలిబ్ సాహెబ్, అధ్యక్ష కార్యదర్శులు పల్లా రామారావు, నాసరరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జెవికెఎస్ ప్రసాద్, ఎస్‌కె నసీర్, అలీ ముస్తాఫా, పోలా మల్లిఖార్జునరావు, ఏటి డబ్ల్యుఓ అమర సుబ్బారావు, కె.వి.నాగార్జునరావు, పెన్షనర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### ఆర్.జె.డి.చే యుటియఫ్ డైరీ ఆవిష్కరణ



2019 యుటియఫ్ డైరీ మరియు జిఓ పుస్తకములోని విషయాలు ఉపాధ్యాయులకు చాలా ఉపయుక్తంగా ఉందని ఆర్‌జెడి బి.ప్రతాప్ రెడ్డి కొనియాడారు. డిసెంబర్ 29న యుటియఫ్ డైరిని ఆయన విష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ యుటియఫ్ డైరీ ఉపాధ్యాయులకు వర్తించే సౌకర్యాలకు, రాయితీలకు సంబంధించిన జిఓలతో పాటు బాధ్యతలను కూడా తెలియజేసే విధంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు యస్.వి.సుబ్బ రాజు, ప్రధానకార్యదర్శి యస్.జాబీర్, రాష్ట్ర కౌన్సిలర్ మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.మస్తానయ్య, చెరుకూరి శ్రీనివాసులు, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళీ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ, జిల్లా నాయకులు యస్. దావుద్దీన్ కడప మండల నాయకులు నాగరాజు, తాజుద్దీన్, ఒంటిమిట్ట మండల యుటియఫ్ అధ్యక్షులు ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### యుటియఫ్ డైరీ, క్యాలెండర్లు, పదవ తరగతి మోడల్ ప్రశ్న పత్రాల విడుదల




**డోన్ :** యుటియఫ్ డోను మండల శాఖ ఆధ్వర్యంలో డోను లోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో డోను మండల విద్యా శాఖాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా యుటియఫ్ డైరీ, గోడ క్యాలెండర్లు,మోడల్ ప్రశ్న పత్రాలు ఆవిష్కరణ చేశారు.యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్ నరసింహుడు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో విద్యాధికారి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి యుటియఫ్ చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. యుటియఫ్ డైరీ మరియు అధ్యాపకదర్శినిలో పొందుపరచబడిన జి.ఓ.లు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తం అని అన్నారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబు,యుటియఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి,జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి,యుటియఫ్ డోను మండల గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య,మండల అధ్యక్షులు ప్రసాద రెడ్డి,యుటియఫ్ సీనియర్ నాయకులు రామ కృష్ణా రెడ్డి,సుబ్బ రాయుడు, వెంకటేశ్వర్లు, కనకరాజు,మురళీ కృష్ణారెడ్డి, ఇంథియాజ్, పద్మ నాభ రెడ్డి,సంజీవ రెడ్డి, సాలయ్య, ప్రసాద్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా యుటియఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**ఎమ్మిగనూర్ :** నూతన సంవత్సర కాలమాన డైరీని, క్యాలెండర్‌ను మండల విద్యాధికారి పి.ఎస్.యోగానంద్ ఆవిష్కరించారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యోగానంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ

పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు పెద్దారెడ్డి లక్ష్మన్న, రామాంజనేయులు మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ ముందుతరం నాయకుల పోరాటాల ఫలితాలని, డైరీని చదివితేనే ఉద్యమ చరిత్రలు తెలుస్తాయని ఇవి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా వుంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు హనీఫ్ బుగ్గనాగరాజు, వెంకటేష్, రవికుమార్, హనుమంతు, లవకుమార్, ఖయ్యూం, శాంతన్న, వీరేష్, మాధవస్వామి, రామాంజనేయులు, బాలముని, ఫకృద్దీన్, నాసర్ బాష, బసవరాజు, ఖాజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### డైరీ, క్యాలెండర్లు విడుదల



**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీలు మరియు గోడ క్యాలెండర్లు స్టిక్కర్ క్యాలెండర్లు ప్యాపిలి మండల తహశీల్దార్ గోవింద్ సింగ్ గారు విడుదల చేశారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో గోవింద్ సింగ్ మాట్లాడుతూ యుటియఫ్ డైరీలో విలువైన సమాచారంతో పాటు అధ్యాపక దర్శిని అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని అవి ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు నాయక్,నరసింహా రెడ్డి,మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్ నెల్లూరప్ప మరియు మహిళా కార్యకర్తలు ప్రశాంతి, సుజాత, ఇందుమతి, సుధా పరిమళ పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### డైరీని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ గేయానంద్



యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు యుటియఫ్ డైరీ, క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ డిసెంబర్ 28న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు సంఘాలు కృషి చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమంటే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు సహాయం చేయడమేనన్నారు.

## కార్యాలయ భవన నిధికి విరాళం



**ప్యాపిలి :** కర్నూలు జిల్లా ప్యాపిలి మండలము నేరేడు చెర్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జిటిగా పని చేయుచున్న యుటియఫ్ మండల కార్యదర్శి అరవిందకుమార్, లక్ష్మి కళ్యాణిల వివాహ మహోత్సవం సందర్భంగా డిసెంబర్ 15న నూతన దంపతులు కర్నూలు జిల్లా యుటియఫ్ కార్యాలయ భవన నిధికి రూ.10,000/-లు మరియు యుటియఫ్ రాష్ట్ర సంఘానికి రూ.2,000/-లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు చేతులమీదుగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్‌కు అందించారు. వివాహానికి హాజరైన యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు నూతన వధూవరులను అభినందించి, విరాళం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.అబ్దుల్‌లతీఫ్, జిల్లా సీనియర్ నాయకులు బి.మాణిక్యంశెట్టి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘునాయక్, నరసింహారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు శేషయ్య, లక్ష్మినాయక్, సురేంద్రనాథ్, మండల సీనియర్ నాయకులు షుకూర్, చాంద్‌భాషా, మండల కోశాధికారి మోహన్, మహిళా కార్యదర్శి సృజన, మండల నాయకులు రాజన్న, కీర్తి చందర్, వినోద్, శ్రీనివాస్, గోపాలకృష్ణనాయక్, కైజర్, సురేష్ మరియు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో 1974నుంచి ప్రతి సంవత్సరం దైనందినను విడుదల చేస్తున్నామని ఇందులో ఉపాధ్యాయులకు కావలసిన సమాచారం యుటియఫ్ ఉద్యమ చరిత్ర వుండునని అలాగే దీనికి అనుబంధంగా జిఓల పుస్తకం ఇవ్వబడునని ఇందులో 2018 సం॥న విడుదల అయిన జిఓలను ముద్రించడము జరుగుతోందని తెలిపారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ 1974వ సం॥ నుంచి యుటియఫ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను దృష్టిలో వుంచుకొని ఎస్ఎస్‌సి మోడల్ పుస్తకాలను కూడా తక్కువ ధరకే ఇస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు, సరళ, కోశాధికారి సాయినాధం బాబు, జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీళ, వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, రామప్పచౌదరి, రఘురామయ్య, మాలింగప్ప, అశ్వతప్ప, మోహన్‌బాబు, రమేష్, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, ఓబులేసు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

విశాఖపట్నం జిల్లా

## షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలి




**నక్కపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో సమయ పాలన కోసం ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ పరికరాల్లో లోపాలను సరిజేయాలని యుటియఫ్ నక్కపల్లి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.సతీష్, టి.ఆర్. అంబేద్కర్‌లు డిమాండ్ చేశారు. నక్కపల్లి ఎంఇఓ కార్యాలయం ఎదుట పలువురు ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. బయోమెట్రిక్‌లో ఉన్న లోపాలతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఇచ్చిన పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడమే ఇందుకు కారణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సక్రమంగా విద్యుత్తు, నెట్‌వర్క్‌లు పనిచేయకపోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు చాలామంది సకాలంలో పాఠశాలలకు వచ్చినా వందలమందికి ఆలస్యం పేరిట షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. గడిచిన రెండు రోజుల్లో ఉ॥ 10.30 దాటిన తర్వాత మాత్రమే పనిచేశా యన్నారు. దీంతో చేయని తప్పుకు సమాధానం చెప్పాల్సి వస్తోంద న్నారు. ఇచ్చినవి నాణ్యత లోపంగా ఉన్నాయని, ఇప్పటికైనా వీటి స్థానంలో నాణ్యత కలిగిన యంత్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాల న్నారు. అనంతరం వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. మాజీ అధ్యక్షులు పి.వెంకటరావు, మాడెం సత్య నారాయణ, నాయకులు శాస్త్రి, నాగమణి, బాలరాజు తదితరులున్నారు.

గుంటూరు జిల్లా

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



గత వేసవి సెలవులలో మున్సిపల్ మంత్రి హామీ ఇచ్చిన మున్సిపల్ ఉపాధ్యాయుల రిక్వెస్ట్ బదిలీలకు సంబంధించిన జిఓ 507ను తక్షణం అమలు చేసి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని మున్సిపల్ డైరెక్టర్ కన్నబాబుని యుటియఫ్ నాయకత్వం కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఉపా ధ్యాయుల పలు సమస్యలను ప్రస్తావించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రమోషన్స్‌కి సంబంధించి కొద్దిమంది ఉపాధ్యాయులు కోర్టుకి వెళ్ళడం, అలాగే అప్‌డేషన్ పోస్టుల విషయం కొంత వివరణ కావాల్సి వున్న దృష్ట్యా పెండింగ్‌లో వున్నాయని డిఎంఎ తెలిపారు. పిఎఫ్‌కి సంబంధించి ఫైనాన్స్ నుంచి వివరణ వచ్చిన వెంటనే అందరి ఉపాధ్యాయులకు ఖాతా ప్రారంభిస్తామని తెలిపారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంకి సంబంధించి 80 విద్యార్థుల సంఖ్య వున్న ప్రాథమిక పాఠశాలలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టు మంజూరు చెయ్యాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టి అన్‌ట్రైన్డ్ ఉపా ధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్స్‌పై మున్సిపల్ డైరెక్టర్ నుండి ఉత్తర్వులు ఇవ్వాలని కోరాము. అలాగే 10వ తరగతి విద్యార్థులకు సెలవు రోజుల్లో స్పెషల్ క్లాసులు తీసుకొన్న ఉపాధ్యాయులకు సిసియల్స్ మంజూరు చేయాలని కోరగా డిఎంఎ సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి వారంలోపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. డిఎంఏను కలిసినవారిలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్ కుమార్, కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని సిఇఓకి మెమోరాండం



భవిష్యనిధి ఖాతాల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.సూర్యప్రకాష్‌కు యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ పిఎఫ్ ఋణం కోసం దరఖాస్తుచేసి దాదాపు మూడు నెలలు గడుస్తున్నా అతిగతీలేదని, పిల్లల పెళ్ళిళ్ళు, చదువులు, ఇళ్ళ కొనుగోలు తదితర కార్యక్రమాల కోసం ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని, వెంటనే లోన్లు క్లియర్ చేయాలని, అలాగే క్లోజర్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ క్రెడిట్స్‌ను క్లియర్ చేయాలని కోరారు.

ఈ సమస్యలపై స్పందించిన సిఇఓ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలాబేగం, జి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభూజీ, ఎ.ఎల్. శివపార్వతి పాల్గొన్నారు.

### ఎస్‌టిఓకు ప్రాతినిధ్యం



**మాచర్ల :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయుడుగా పనిచేయుచున్న ఎస్ఏ సమర్పించు పాఠశాల ఉపాధ్యాయులకు జీతాల బిల్లు సమర్పించు సందర్భంలో ఉప విద్యాశాఖాధికారి కౌంటర్ సంతకము లేకుండా ఉండుటకు అనుమతించవలసినదిగా యుటియఫ్ మాచర్ల శాఖ వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కె.గాలిబ్‌సాహెబ్, ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయులు పి.మల్లిఖార్జునరావు, వి.వీరయ్య, అధ్యక్ష కార్యదర్శులు పి.రామారావు, ఎ.నాసర్‌రెడ్డి, కె.వి.నాగార్జునరాజు, ఆలీముస్తాఫా, ఎస్.కె.నసీర్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### హెచ్ఆర్ఏ పెంపుదల గెజిట్ విడుదల చేయాలి



**పుత్తూరు :** పుత్తూరు, నగిరి, పలమనేరు, పుంగనూరు మున్సిపాలిటీల పరిధిలో హెచ్ ఆర్ ఏ 12% నుండి14.5%నకు పెంపుదల అనుబంధ గెజిట్ ను విడుదల చేయాలని జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 18న జిల్లా కలెక్టరేట్‌లో ఏ.ఓ.ని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. ఈ సందర్భంగా ఏవో గారు స్పందిస్తూ ఇప్పటికే మొదటి గెజిట్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారని, అనుబంధ గెజిట్ విడుదలకు ముందు అభ్యంతరాలను స్వీకరించామని తద్వారా తుది మరియు రెండో గెజిట్ విడుదల చేయడానికి డిసెంబర్ 20న కలెక్టరేట్ లో అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోతే తుది గెజిట్ విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో 20 శాతం హెచ్.ఆర్.ఏ పెంపుదల గెజెట్ విడుదల చేయడానికి సిద్ధమైందని, అయితే ఇంకనూ కొన్ని గ్రామాలను చేర్చాల్సిన అవసరం ఉందని తెలుపగా వాటిని కూడా అదే రోజు వివరాలతో సహా ఇవ్వాలని వారు తెలిపారు. ఈ యొక్క ప్రాతినిధ్యం లో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వి రమణ నాయకులు ఎన్. సోమ చంద్రారెడ్డి, పి సుధాకర్ రెడ్డి,కె. శేఖర్, ఎస్పీ భాష ,రెడ్డప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు

**అనంతపురం జిల్లా**

### మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించాలి




మోడల్ స్కూళ్లలో పనిచేయు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత 5 నెలలుగా జీతాలు చెల్లించడము లేదని వెంటనే చెల్లించాలని లేని పక్షాన యుటియఫ్ మరియు ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం (జిల్లా ట్రెజరీ కార్యాలయం) ఎదుట నిరసన కార్యక్రమాలు చేస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య మరియు ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ ఏటిఓని హెచ్చరించడమైనది.

ఈ సందర్భంగా జిలాన్ మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ విధానంలో డిఇఓగారి వద్ద నుండి వేతన బిల్లులు దాదాపుగా 200మందివి ట్రెజరీకి చేరాయని అయితే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించకుండా నిలిపారని, 5 నెలలుగా ఔట్‌సోర్సింగ్ వారికి జీతాలు చెల్లించకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మోడల్ పాఠశాలలో పనిచేయు 5మందికి జీతాలు 3 నెలల నుంచి ఇవ్వడం లేదని, వారికి సిఎఫ్ఎంఎస్ నెంబర్ కూడా కేటాయించలేదని సరి చేయాలని కోరారు.

ఏటిఓ స్పందిస్తూ 4 రోజుల లోపల సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికై హాజరైన వారు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, అధ్యక్షులు యం.సుధాకర్, నాయకులు ఈశ్వరయ్య, రఘురామయ్య, కోటీశ్వరప్ప, ఓబులేసు, అశ్వరప్ప మరియు ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్, ప్రతాప్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలు

**శ్రీకాకుళం జిల్లా**

### జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**కొత్తూరు :** యూ.టీ.ఎఫ్ కొత్తూరు మండలశాఖ అద్వర్యంలో కె.జి.బీ.వి.వసపలో సావిత్రి బాయిపూలే 188వ జయంతిని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళావతి, ఉమాదేవి, రేణుక, నిర్మల కొత్తూరు మండల యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బర్రి పురుషోత్తం, యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ జి. మాధవరావు, మరియు క్రాంతి కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు భారతి, ఉమాదేవి, పద్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### సావిత్రిబాయిపూలే జయంతి వేడుక



**తణుకు :** యుటియఫ్ తణుకు మండల శాఖ సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమరవరం నందు జనవరి 3న ఘనంగా నిర్వహించారు. మండల యుటియఫ్ శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శులు వి.నిర్మల, పి.విజయ భారతి, స్థానిక పాఠశాల విద్యాకమిటీ చైర్‌పర్సన్ ఘంటా నాగమణి పి.ఆశ్వనికుమారి, ఎం.సూర్యకుమారి, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ఆనాడు సమాజంలో వున్న దురాచారాల వ్యతిరేకంగా పనిచేసినారు. సమాజం నుండి అనేక చిత్కారములు ఎదుర్కొన్నారని భర్త సహాయంతో మొదటి మహిళ ఉపాధ్యాయిని అని, ఆమె కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ముందుకు నడిచారు. దురాచారములను అరికట్టుటలో కీలక పాత్ర వహించిందని కొనియాడారు.

ఈ సందర్భంగా తణుకు మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపిక అయిన కె.వరలక్ష్మి, దుర్గాభవాని, బి.వి.ఎన్.కె. దుర్గాంబని మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, యుటియఫ్ కమిటీ అభినందనలు తెలియజేసిరి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి.జె.జయకుమార్, మండల ప్రధానకార్యదర్శి సిహెచ్.రాజు, ప్రధానోపాధ్యాయులు రామచంద్రశర్మ, ఎం.దేవదత్తం పాల్గొన్నారు.

**చింతపర్రు :**



సావిత్రి భాయి ఫూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపర్రు లో సావిత్రి భాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. బ్రహ్మాజీ రావు మొదటిగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె. రాజశేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలేభారతీయ సామాజిక సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### తొలి మహిళా ఉపాధ్యాయురాలు



తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయిపూలే జయంతి విజయవాడ యుటియఫ్ కార్యాలయంలో జనవరి 3న జిల్లా సహాధ్యక్షురాలు భగీరధి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు సమానత్వం కోసం సావిత్రాబాయిపూలే కృషి చేశారన్నారు. ఆనాటి మనువాద సిద్ధాంతాలను, దురాబారాలను సావిత్రిబాయిపూలే వ్యతిరేకించినప్పటికీ మహిళల పట్ల సమానత్వం, సాంఘీక దురాచారాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల మాట్లాడుతూ యుటియఫ్ నిర్మాణంలో మహిళలకు సంఘం ఇచ్చిన ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే మహిళలు మరింత ముందుకు ఉద్యమాలలోకి రావాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ సాయిరున్నీసా బేగం, జిల్లా కార్యదర్శి జి.శాంతికుమారి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందర రావు, సంజీవరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మనోహర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయుల్ని సన్మానించడం జరిగింది.

## గుంటూరు జిల్లా

### సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా జనవరి 6న మహిళా సదస్సు




మహిళలకు విద్యనందించడంద్వారా సమాజంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావచ్చని చెప్పిన ధీరవనిత సావిత్రీబాయిపూలే అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి చెప్పారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 6న వైన్ డీలర్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో గుంటూరు జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా సావిత్రిబాయిపూలే గోడపత్రికను యుటియఫ్ హాల్ గుంటూరు నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ మహిళా విద్యను ప్రోత్సహించడం నేటి పాలక వర్గాలు చెయ్యడం లేదని, అలాగే మహిళా సాధికారిత సాధించడానికి కృషి చేయాలని కోరారు.

యుటియఫ్ గుంటూరు జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర వ్యక్తిత్వంతో, అత్యంత ధైర్యశాలిగా నాటి అసమానతులకు వ్యతిరేకంగా పోరాడిన మొదటి మహిళా ఉపాధ్యాయిని అని చెప్పారు. జనవరి 6న జరిగే జిల్లా సదస్సు జయప్రదంలో గుంటూరు జిల్లా మహిళా ఉపాధ్యాయులు, అన్ని మండలాల సహాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్స్ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి సిహెచ్.పద్మావతి పూలదండవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి. గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, రాష్ట్ర ప్రచురణల కన్వీనర్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలాబేగం, జి.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.కళాధర్, ఏ.ఎల్. శివ పార్వతి, యు.రాజకుమారి, నిర్మల, పి.సీత తదితరులు పాల్గొన్నారు.

### మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు



**మాచర్ల :** యుటియఫ్ మాచర్ల, వెల్దుర్తి శాఖల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకను జనవరి 3న స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎస్.కె.ఆయేషా సుల్తానా అధ్యక్షతన జరిగింది. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని ప్రధానోపాధ్యాయిని ఐ.వి.నాగమణి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు, బాలిక విద్యకు బీజాలు వేసింది సావిత్రిబాయి పూలే అని ఎంఇఓ వి.నాగయ్య కొనియాడారు.

సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయిరాలిగా రాణించడానికి ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సహించారని, వెల్దుర్తి ఎంఇఓ అల్లి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. నాగరాజు మాట్లాడుతూ యుటియఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు బాధ్యతలు గుర్తుచేస్తూ హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. మహిళా ఉపాధ్యాయినీలకు అభినందనలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో వి.ఉదయలక్ష్మి, పి.సమీమూన్, ఎం.సునీత, ఐ.నాగలక్ష్మి, సిస్టర్ అన్నమ్మ, దివ్యజ్యోతి, రాజ్యలక్ష్మి, ఎస్.కె. అల్లెంచి, టి.విచ్చమ్మ, వై.ఝాన్సీ, కె.భారతి, రాణి, లావణ్య, వాణి, నాగరాజకుమారి, అరుణకుమారి, జ్యోతి, ఎస్.కె.గాలిబ్ సాహెబ్, వి.జె.ఫ్రాంక్లిన్, మాచర్ల, వెల్దుర్తి అధ్యక్ష కార్యదర్శులు పి.రామారావు, శ్రీనివాసరావు, ఎ.నాసర్‌రెడ్డి, కె.కోటేశ్వరరావు, హరినాయక్, అంజి నాయక్, జె.వి.కె.ఎస్.ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**తెనాలి :**



యుటియఫ్ తెనాలి పట్టణశాఖ ఆధ్వర్యంలో జనవరి 4న సావిత్రి బాయిపూలే జయంతిని ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి పట్టణశాఖ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి సాంబశివరావు అధ్యక్షత వహించారు. టి.అరుంధతి, పి.సౌజన్య, రత్నకుమారి, పి.జాన్‌బిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా, అహ్మద్‌హుస్సేన్, ప్రసన్నకుమార్, ఎం.ఎస్.చక్రవర్తి, బసవేశ్వరరావు, కోటి సుందరరావు, పి.ఎల్.జి.సూర్యప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు.

**కొల్లిపర :**



సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను యుటియఫ్ కొల్లిపర మండలశాఖ ఆధ్వర్యంలో జనవరి 5న కొల్లిపరలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలశాఖ సహాధ్యక్షురాలు వి.హరిలక్ష్మీకుమారి

అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ నేటికి బాలికా విద్యలో వివక్ష కొనసాగుతోందని అన్నారు. జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా మాట్లాడుతూ యుటియఫ్ నిర్మాణంలో మహిళలది కీలకపాత్ర అన్నారు. అనంతరం సూర్యకుమారి, సుగుణకుమారి, మనోరమ కుమారి, విక్టోరియారాణి, కవిత, లక్ష్మీ ప్రసునాంబ, శ్రీలత, ఝాన్సీ లక్ష్మీ, వహీదా బేగంలను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.దేవదాసు, పి.నేతాజి, జి.రజనీకాంతరెడ్డి, కె.సాయిబాబు, ప్రభుదాసు, రెడ్డెమ్మ, కె.వి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

## మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన ధీరవనిత



**మార్కాపురం :** సావిత్రీబాయిపూలే తన జీవితాన్ని భారతీయ మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అంకితం చేశారని యుటియఫ్ రాష్ట్ర నాయకురాలు ఎం.ప్రేమమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యుటియఫ్ పట్టణశాఖ ఆధ్వర్యంలో భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయిపూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎం.కనకదుర్గ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.ఎస్.శైలజాంబ మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే తన భర్తతో కలిసి మహిళాభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. అనేక అవమానాలకు గురైనప్పటికీ మహిళలకు విద్య చెప్పడానికి వెనుకాడకుండా ముందుకు నడిచి భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచారన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్.ఎం.ఝాన్సీపాల్ మాట్లాడుతూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత సావిత్రీబాయిపూలే అని కొనియాడారు. యుటియఫ్ పట్టణ ఉపాధ్యక్షురాలు ఐ.బేబీరాణి మాట్లాడుతూ సమాజ సేవే తన జీవిత పరమార్థమని భావించి, సామాజిక సేవలోనే తన జీవితాన్ని ముగించిన సంఘ సేవిక, ఆదర్శ మహిళా అని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయురాలు యేర్వ నాగరాణిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.అలివేణి, బి.వి.శైలజ, టి.సునీత, ఎస్.మెహర్‌జ్యోతి, ఎల్.హరిపద్మజ, డి.శ్యామలా దేవి, పి.ఎస్.ఎల్.కామేశ్వరి, పి.కన్యాకుమారి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓవీ వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు దండా వెంకటరెడ్డి, పట్టణ నాయకులు ఎం.శ్రీనివాసనాయక్ తదితరులు ఉపన్యసించారు.

**చిత్తూరు జిల్లా**

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**పలమనేరు :** యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం – సావిత్రిబాయిపూలే జయంతి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన జనవరి 3న జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఎన్.సోమచంద్రారెడ్డి, జి.వి. రమణలు మాట్లాడుతూ బాలికల, మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన కృషిని గుర్తించి, వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మంచి పరిణామం అన్నారు. భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని అయిన సావిత్రిబాయిపూలే మహిళా విద్యకు కృషి చేసినప్పుడు, ఆవిడ ఎదుర్కొన్న అవమానాలు, అడ్డంకులు విద్యార్థులకు వివరించారు. ప్రతీ విద్యార్థిని సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో నవభారత నిర్మాతలుగా మారాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుప్పమ్మ, సరళ, ఉమ, దేవరాజులు, ఉమాపతి, పలమనేరు డివిజన్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులు పుష్ప, హరిప్రియ, చంద్రలేఖ, తేజస్విని, శాంతమ్మ, జయలక్ష్మి, సోఫియా, స్థానిక డివిజన్ యుటియఫ్ నాయకులు హరిగోవిందయ్య, కృష్ణమూర్తి, వేమచంద్రారెడ్డి, పాపయ్య, ప్రసన్నకుమార్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## మహిళల ఆదర్శమూర్తి సావిత్రిబాయి



నవభారత దేశంలో ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని చెమ్ముమ్మిమా పేట బాలికోన్నత పాఠశాలలో కడప జిల్లా యుటియఫ్ శాఖ పక్షాన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు

మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆధునిక మహిళా లోకానికి ఆదర్శ మూర్తి అని, ఎందరో మహిళామణులకు విద్యాబుద్ధులు నేర్పిన మహా వనితగా పేరుగడించారని కొనియాడారు. అవమానాన్ని, అడ్డంకుల్ని, దుర్మార్గాల్ని దాటి శక్తివంచన లేకుండా అక్షరాలు నేర్పింది. అటువంటి మాతృమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని అందరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి మహేష్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీలమ్మ, ఉపాధ్యాయినీలు రాణి, పద్మావతి, ఈశ్వరమ్మ, విజయలక్ష్మి, శ్రీదేవి, కృష్ణవేణి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు**



**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ జయంతి వేడుకలకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు శ్రీ కె సురేష్ కుమార్ గారు,శ్రీమతి నాగమణి మేడమ్ గారు హాజరయ్యారు.

ప్రధాన వక్త గా విచ్చేసిన నాగమణి గారు మాట్లాడుతూ సావిత్రి బాయి గారి జీవితం అందరికి ఆదర్శ ప్రాయం అని తెలిపారు.ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు మన దేశంలో మహిళల పైన జరుగుతున్న దాడులు మరియు బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్య అందించి చైతన్యవంతులను చేసినది అని తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి కె.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గారి ఆశయాలను ముందుకు తీస్కోని వెళ్లాలి అని అన్నారు.ఆమె ఆశయాలు సాధించి నప్పుడే ఆమెకి మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్,శాంతి ప్రియ,ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,సహాధ్యక్షులు లక్ష్మి,జిల్లా కౌన్సిలర్ అనురాధ,లక్ష్మి నారాయణమ్మ, శర్మిలా సుహాసిని,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైమున్నిసా, సునీత, వాసవి, యుటియఫ్ మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్, శ్రీధర్ రాజు, శాంతి కుమార్, ఆర్థిక కార్యదర్శి మోహన్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులు యమునా వతీ, మల్లేశ్వరమ్మ, వెంకట లక్ష్మి,సుధా పరిమళ మేడమ్‌ను వారు తెలుగులో రాసిన కవితలకు గాను అవార్డు వచ్చినందుకు గాను మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది మరియు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మేడమ్ గారు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక అయినందుకు సన్మానించడం జరిగింది.

**ఉపాధ్యాయులకు సన్మానం**

**గోనెగండ్ల :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 188వ జయంతి వేడుకలను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని ఆమె విద్యకు చేసిన సేవలను గురించి వివరించారు. యుటియఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు పద్మ, సుశీల, పుష్పలత, షెహనాజ్, గీత, నాగలక్ష్మి లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరాచారి, నాగేశ్వరరావు, నారాయణరావు, రహీం, భారతి, నిరీక్షణ, శాంతిరాజు, రామ్మోహన్, జిక్రియా పాల్గొన్నారు.

**స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే**



**నందవరం :** ఆదునిక భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ నందవరం మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీమతి రుక్సానా పర్వీన్ గారి అధ్యక్షతన ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. ఎల్లప్ప మాట్లాడుతూ " సమాజంలో 180 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి సాంఘిక దురాచారాలు బాల్య వివాహాలు రూపుమాపడానికి తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడలలో ఉద్యమాలు నడిపినటువంటి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పనిచేసి బాలికల కృషి చేశారు దాదాపు 50కిపైగా పాఠశాలను స్థాపించి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారు. " అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నందవరం ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీదేవి దేవమ్మ విజయలక్ష్మి మరియు మండల నాయకులు సుధాకర్ వీరభద్రయ్య, తులశమ్మ, మమత, శ్రీనివాసులు, రామదాసు భీమాచార్యులు మరియు కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

నందవరం మండలం లోని నందవరం, నాగలదిన్నె, ముగతి, కొత్త కైరవాడి పొనకలదిన్నె, కనకవీడు తదితర పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చివరగా 10వ తరగతి విద్యార్థినులకు ఎస్ఎస్‌సి-2019 మోడల్ పేపర్లను ఉచితంగా పంపిణి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**భీమవరం :** 2019 మార్చినెలలో జరగబోయే ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లందరు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా విజ్ఞతతో వ్యవహరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ మరియు ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.) విజయానికి కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. అభ్యర్థి ఇళ్ళ వెంకటేశ్వర రావు (ఐ.వి.)తో కలిసి పట్టణంలోని డి.యన్.ఆర్. కాలేజీ, పెన్షనర్స్, ట్రెజరీ, ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఎంఇఓ, వ్యవసాయశాఖ, ఎల్ఐసి, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, ఇరిగేషన్, కమర్షియల్ టాక్స్, ఆర్టిసి, బార్ అసోసియేషన్ కార్యాలయాలను సందర్శించి నీతి నిజాయితీకి మారుపేరైన ఐ.వి.ని గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయడంతో పాటు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందర్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహా రావు, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు, ఎం.ఐ.విజయ కుమార్, పెన్షనర్స్ నాయకులు పాండురంగారావు, ఎల్ఐసి నాయకులు గురుప్రసాద్, హరి కృష్ణంరాజు, యుటియఫ్ మండల నాయకులు జి.అబ్రహాం, రామకృష్ణప్రసాద్, సిహెచ్.వి.వి. సత్య నారాయణ, ప్రసాదరాజు, మల్లేశ్వరరావు, రవిచంద్రకుమార్, సురేష్ కుమార్, అలెగ్జాండర్, శంకరరావు, హనుమంతరావు, సీతారాం పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

## ప్రభుత్వ ఉత్తర్వులు

1. అంధ ఉద్యోగులకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు
   **మెమో నం.14/103/2017–ప్రొ–2/ఏ1 మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ, తేది.01.01.2019**
2. రాష్ట్ర మరియు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయోపరిమితి 1 సం॥ పెంపుదల
   **జిఓ ఎంఎస్ నం.101 విద్య, తేది.31.12.2018**
3. ఎమ్.ఏ.(ఎడ్యుయేషన్) అర్హతతో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు జూనియర్లలో నోషనల్ సీనియార్టీ
   **మెమో నం.14021/69/2018 విద్య; తేది.20.12.2018**
4. పెన్షనర్లు ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకై మార్గదర్శకాలు
   **సర్క్యులర్ మెమో నం.ఫైకాం/34021/125/2018 ఆర్థిక; తేది.20.12.2018**
5. సమగ్ర శిక్షా అభియాన్ బడ్జెట్ విడుదల
   **జిఓ ఆర్‌టి నం.2128 ఆర్థిక; తేది.19.12.2018**
6. మున్సిపల్ ఉపాధ్యాయ బదిలీల జిఓ 507కు సవరణ ఉత్తర్వులు
   **జిఓ ఆర్‌టి నం.1137 మున్సిపల్; తేది.18.12.2018**
7. పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్
   **జిఓ ఎంఎస్ నం.91 విద్య; తేది.17.12.2018**
8. 01.10.2018 నుండి పిఎఫ్ వడ్డీరేటు 8%
   **జిఓ ఆర్‌టి నం.2119 ఆర్థిక; తేది.17.12.2018**

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ–మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27–31–11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ–520002.

**ఇ–మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం